# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 285 | శనివారం 11-10-2025 | పేజీలు : 12 | వెల-3


## జనసేన ఎమ్మెల్యే కుమారుడి పెళ్లికి హాజరైన సీఎం చంద్రబాబు, లోకేశ్, బాలకృష్ణ



కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ కుమారుడి వివాహం

మంగళగిరిలో ఘనంగా జరిగిన వేడుక

వధూవరులను ఆశీర్వదించిన సీఎం చంద్రబాబు

మామ బాలకృష్ణతో కలిసి వచ్చిన మంత్రి లోకేశ్

కార్యక్రమంలో పాల్గొన్న పలువురు కూటమి నేతలు

2లో

## నేనేంటో చూపిస్తా



మచిలీపట్నం పోలీస్ స్టేషన్‌లో మాజీ మంత్రి పేర్ని నాని రచ్చ

చట్టపరంగా చర్యలు తప్పవు: ఎస్పీ

2లో

## నారా భువనేశ్వరికి అంతర్జాతీయ గౌరవం...



నారా భువనేశ్వరికి ప్రతిష్టాత్మక డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్

ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ (ఐఓడీ) 2025కు ఎంపిక

ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవలకు గొప్ప గుర్తింపు

నవంబర్ 4న లండన్‌లో అవార్డు ప్రదానం

గతంలో ఏపీజే అబ్దుల్ కలాం వంటి దిగ్గజాలకు ఈ పురస్కారం

భువనేశ్వరిని సన్మానించిన ఎన్టీఆర్ ట్రస్ట్ సిబ్బంది

2లో

## రేషన్ స్మార్ట్ కార్డులు రెడీ!



2లో



# 2047కల్లా ఏపీ నంబర్ 1

### గేమ్ చేంజర్ పాత్రలో రాష్ట్రం: చంద్రబాబు

చింతా ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం

పేద విద్యార్థులను దత్తత తీసుకుని అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య

బయో ఇథనాల్ ప్లాంటుతో వాతావరణ సమతుల్యత.. రైతులకూ మేలు

'నందిని సేవ్ ది బుల్' సరికొత్త ఆవిష్కరణ

నెల్లూరు జిల్లాలో విశ్వసముద్ర ప్రాజెక్టులను ప్రారంభించిన సీఎం

భారత్ 2047కల్లా ప్రబల ఆర్థికశక్తిగా ఆవిర్భవిస్తుందని.. ప్రపంచంలో నంబర్‌వన్ స్థానంలో ఉంటుందని సీఎం చంద్రబాబు అన్నారు. అప్పటికి ఆంధ్రప్రదేశ్ కూడా దేశంలో నంబర్‌వన్ స్థానంలో ఉంటుందని చెప్పారు. పారిశ్రామిక, సాంకేతిక రంగాల్లో రాష్ట్రం గేమ్ చేంజర్ పాత్ర పోషిస్తుందన్నారు. ప్రపంచంలో తెలుగుజాతి నంబర్‌వన్ స్థానంలో ఉంటుందని తెలిపారు. విశాఖలో రూ.88 వేల కోట్లతో ఏఐ సెంటర్ రాబోతోందని.. ఇది రాష్ట్ర భవిష్యత్‌కు గేమ్ చేంజర్ కానుందని వెల్లడించారు. శుక్రవారం నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం ఈదగాలి గ్రామంలో విశ్వసముద్ర బయో ఇథనాల్ ప్లాంట్‌ను, ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శశిధర్ పేరుతో నెలకొల్పిన చింతా శశిధర్ ఫౌండేషన్ నిర్మించిన 'నందగోకులం లైఫ్ స్కూల్', 'నంది పవర్ ట్రెడ్‌మిల్ మిషన్', 'నందగోకులం సేవ్ ది బుల్' ప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు. జిల్లాకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఎస్పీ, జేసీ పాల్గొన్న ఈ కార్యక్రమంలో సీఎం ప్రసంగించారు. మన ముందు ఉజ్వల భవిష్యత్ ఉందన్నారు. మనతోపాటు పేద వర్గాలకూ గొప్ప భవిష్యత్ అందించే ఉద్దేశంతోనే పీ-4 కార్యక్రమం ప్రవేశపెట్టానని చెప్పారు. దాని స్ఫూర్తిని కొనసాగించే విషయంలో విశ్వసముద్ర సంస్థ, చింతా శశిధర్ ఫౌండేషన్ సేవలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. ఇంకా ఏమన్నారంటే..

**మూడో తరగతి విద్యార్థులకు ఏఐలో తర్ఫీదు..**

'ఈ రోజు ఇక్కడ చింతా శశిధర్ ఫౌండేషన్ స్థాపించిన స్కూలును చూశాను. మూడో తరగతి విద్యార్థులు మిషన్ మెకనైజేషన్, ఏఐలో తర్ఫీదు పొందుతున్నారు. భవిష్యత్‌పై నిర్దిష్ట లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారు. వారి ఆత్మవిశ్వాసం చూసి నాకు ధైర్యం వచ్చింది. రాబోయే తెలుగు తరాల పిల్లలు ప్రపంచ సాంకేతిక రంగాన్ని శాసిస్తారు. ఇందులో ఎలాంటి అనుమానమూ లేదు.

-మిగతా 2లో

## వరల్డ్ క్లాస్ క్రికెట్ కు విశాఖ సంసిద్ధం...



ఐసీసీ మహిళల ప్రపంచ కప్ 2025కు విశాఖ ఆతిథ్యం

ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో మ్యాచ్‌ల నిర్వహణ

ఇది రాష్ట్రానికి గర్వకారణమన్న మంత్రి నారా లోకేశ్

వైజాగ్ స్టేడియం పిచ్‌పై దిగ్గజాల ప్రశంసలు ఉన్నాయని వెల్లడి

అభిమానులు పెద్ద సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని పిలుపు

ఆంధ్రా క్రికెట్ సత్తాను ప్రపంచానికి చూపిద్దామన్న మంత్రి

వివరాలు 2లో

## నేడు లండన్ వెళుతున్న జగన్ దంపతులు





# నేటి నుంచి ధనధాన్య కృషి యోజన

కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న 'ధన-ధాన్య కృషి యోజన' పథకాన్ని ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ప్రారంభించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని కృషి విజ్ఞాన కేంద్రా లు, మార్కెట్ కమిటీల్లో ఈ పథకంపై అవగాహన సదస్సులు నిర్వహించి, వర్చువల్‌గా ప్రధాని సందేశాన్ని ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు. ఆరేళ్ల పాటు కొనసాగే ఈ పథకంలో దేశంలో పంటల ఉత్పాదన,

ప్రారంభించనున్న ప్రధాని మోదీ

రాష్ట్రంలో ఎంపికయిన నాలుగు జిల్లాలు

2లో




కాంగ్రెస్ జిల్లా కార్యవర్గాల భర్తీకి అధిష్టానం కసరత్తు

నేటి నుంచి డీసీసీ అధ్యక్ష పదవులకు దరఖాస్తుల స్వీకరణ

హనుమకొండకు ఎమ్మెల్యే నాయిని వైపే అధిష్ఠానం మొగ్గు..?

వరంగల్ డీసీసీకి స్వర్ణతో పాటు మరో నలుగురైదుగురు ఆశావహులు

జనగామ జిల్లా అధ్యక్ష రేసులో ఝాన్సీరెడ్డి, ప్రశాంత్‌రెడ్డి

2లో

కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవులను భర్తీ చేసేందుకు అధిష్ఠానం కసరత్తు ప్రారంభించింది. శనివారం నుంచి వారంపాటు జిల్లా అధ్యక్ష పదవిని ఆశించే వారి నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు ఏఐసీసీ నుంచి ప్రతీ జిల్లాకు డీసీసీ ఎన్నికల పర్యవేక్షులను నియమించారు. శనివారం హనుమకొండ, వరంగల్ జిల్లా పార్టీ సమావేశాలను డీసీసీ భవన్‌లో నిర్వహిస్తున్నారు. సోమవారం భూపాలపల్లి పార్టీ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అధ్యక్ష పదవిని ఆశించేవారు తమ దరఖాస్తుతో పాటు పార్టీ వారు చేసిన సేవలు, అనుభవం, గతంలో నిర్వహించిన బాధ్యతలు, తదితర వివరాలతో స్పష్టంగా పేర్కొంటూ ఏసీసీఐ పర్యవేక్షకులకు ఇవ్వాలని అధిష్ఠానం సూచించింది. దీంతో డీసీసీ అధ్యక్ష పదవిని ఆశించే నేతలు దరఖాస్తులు సిద్ధం చేసుకుంటున్నారు.

**హనుమకొండ నాయినికేనా..**

ఉమ్మడి జిల్లాకు కేంద్రంగా ఉన్న హనుమకొండ డీసీసీ అధ్యక్ష పదవి కాంగ్రెసకు కీలకంగా మారింది. ప్రతిపక్షాలకు కౌంటర్ ఇచ్చేందుకు హనుమకొండలో కీలకమైన నేత చేతిలో డీసీసీ పగ్గాలు ఉంచాలని అధిష్ఠానం భావిస్తోంది. ప్రస్తుత అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డికి ఇటీవలే టీపీసీసీ ఉపాధ్యక్షుడిగా పార్టీ

పల్లె వెలుగు

శనివారం 11-10 -2025

## వరల్డ్ క్లాస్ క్రికెట్ కు విశాఖ సంసిద్ధం...

ప్రతిష్టాత్మక ఐసీసీ మహిళల క్రికెట్ ప్రపంచ కప్ 2025కు ఆతిథ్యం ఇచ్చే నగరాల్లో ఆంధ్రప్రదేశ్‌లోని సుందర నగరం విశాఖపట్నం కూడా ఉందన్న సంగతి తెలిసిందే. నిన్ననే విశాఖలో భారత్, దక్షిణాఫ్రికా మ్యాచ్ జరిగింది. దీనిపై రాష్ట్ర ఐటీ, మానవ వనరులు, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్రానికే గర్వకారణమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ స్పందిస్తూ, "ఐసీసీ మహిళల ప్రపంచకప్ మన అందమైన నగరానికి రావడం చాలా సంతోషంగా ఉంది. విశాఖలోని ఏసీఏ-వీడీసీఏ స్టేడియం వేదికగా ఈ మెగా టోర్నీ మ్యాచ్‌లు జరగనున్నాయి. మన నగరం యొక్క ఉత్సాహభరితమైన క్రికెట్ సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేయడానికి ఇది ఒక గొప్ప అవకాశం" అని తెలిపారు. వైజాగ్ నగర అందాలతో పాటు, ఇక్కడి స్టేడియంలోని పిచ్ పరిస్థితులు అద్భుతంగా ఉంటాయని గతంలో పలువురు క్రికెట్ దిగ్గజాలు ప్రశంసించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ టోర్నమెంట్‌ను విజయవంతం చేసేందుకు ప్రజలందరూ సహకరించాలని లోకేశ్ పిలుపునిచ్చారు. "మనం అందరం కలిసి స్టేడియాలను నింపేద్దాం. ప్రతి బౌండరీకి మద్దతు తెలుపుతూ, ఆంధ్రా క్రికెట్ గర్జనను ప్రపంచానికి వినిపిద్దాం. ప్రపంచ స్థాయి క్రికెట్ అనుభూతిని అందించి, ఈ టోర్నీ ద్వారా ఆటగాళ్లకు, ప్రేక్షకులకు మరపురాని జ్ఞాపకాలు మిగిల్చేందుకు కృషి చేద్దాం" అని పేర్కొన్నారు. అంతర్జాతీయ క్రీడా ఈవెంట్‌కు విశాఖ ఆతిథ్యం ఇవ్వడం ద్వారా నగరం యొక్క కీర్తి ప్రతిష్టలు మరింత పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు తన ట్వీట్ తో పాటు ఓ ఆసక్తికర వీడియో కూడా పంచుకున్నారు.

## పేదింటి విద్యార్థిని చదువుకు అండగా నిలిచిన కవిత




పేదింటి విద్యార్థిని చదువు కోసం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అండగా నిలిచారు. ముషీరాబాద్‌కు చెందిన ఆశ్రితకు మల్లారెడ్డి టెక్నికల్ క్యాంపస్‌లో కంప్యూటర్ సైన్స్‌లో సీటు లభించింది. అయితే, ఇటీవల ఆశ్రిత తండ్రి హఠాన్మరణం చెందడంతో ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంది. ఆశ్రిత కాలేజీ ఫీజు చెల్లించడం ఆ కుటుంబానికి భారంగా మారింది. ఈ విషయాన్ని స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు కవిత దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన కవిత, విద్యార్థిని కాలేజీ ఫీజు మొత్తాన్ని తానే భరిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాదు, తన వాగ్దానాన్ని నిలబెట్టుకుంటూ ఆశ్రిత మొదటి సంవత్సరం ఫీజు మొత్తాన్ని ఆమె తల్లికి అందజేశారు.

## 2047కల్లా ఏపీ నంబర్ 1

**ఆర్థిక ఫలాలు పేదలు అందుకోవాలి** ఆర్థిక ఫలాలు పేదలు అందుకోవాలనేదే నా తపన. అందుకే పీ-4 ప్రవేశపెట్టాను. పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, ప్రజాప్రతినిధులు... ఇంతకాలం సమాజం నుంచి తీసుకున్నారు. ఇప్పుడు సమాజానికి ఎంతోకొంత తిరిగిచ్చే సమయం వచ్చింది. మీరు సంపాదించినదానిలో కొంత పేదలకు ఇవ్వండి. పేద కుటుంబాలను దత్తత తీసుకుని వారి జీవన ప్రమాణాలు, ఆర్థిక స్థితిగతులు మారడానికి చేయూతనివ్వండి. శశిధర్ ఫౌండేషన్ చేసిన సేవలను మనసూర్తిగా అభినందిస్తున్నా. నందిని లైఫ్ స్కూల్ ఒక అద్భుత పాఠశాల. పేద విద్యార్థులను దత్తత తీసుకుని వారికి అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందిస్తున్నారు. ఇలాంటి స్ఫూర్తి కావాలి. ఫౌండేషన్ సేవలు మరింత మందికి ఆదర్శం కావాలి. అప్పుడే పేదరికం లేని సమాజం సాకారం అవుతుంది. విశ్వసముద్ర సంస్థ, శశిధర్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం. బయో ఇథనాల్ ప్లాంట్ ద్వారా వాతావరణ సమతుల్యతతోపాటు రైతులకు మేలు జరుగుతుంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా బయో ఇథనాల్‌ను వినియోగించాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనను అందిపుచ్చుకుని ప్లాంట్ ఏర్పాటు అభినందనీయం. ఇక 'నందిని సేవ్ ది బుల్' ప్రాజెక్టు ఇప్పటి వరకు ఎప్పుడూ, ఎక్కడా చేయని సరికొత్త ఆవిష్కరణ. వారసత్వ సంపదగా మానవ నాగరికతతో బలమైన అనుబంధం కలిగిన ఎడ్ల జాతి అంతరించిపోయే ప్రమాదంలో ఉన్నప్పుడు వాటి ద్వారా సరికొత్త ఆదాయ మార్గాలను ఈ ప్రాజెక్టు చూపింది. ఎద్దులను ట్రెడ్‌మిల్‌పై నడిపించడం ద్వారా విద్యుదుత్పత్తి చేసే విధానం అద్భుతం. బహుశా ఇలాంటి ప్రయోగం ఇప్పటి వరకు ఎక్కడా జరిగి ఉండదు. ఒకవైపు పర్యావరణ పరిరక్షణ.. మరోవైపు పశుజాతి సంరక్షణ.. ఇంకోవైపు పేద విద్యార్థులకు ఉత్తమ విద్యాబోధన అందిస్తున్న చింతా శశిధర్ ఫౌండేషన్‌ను ప్రభుత్వం తరపున అభినందిస్తున్నా.

## జనసేన ఎమ్మెల్యే కుమారుడి పెళ్లికి హాజరైన సీఎం చంద్రబాబు, లోకేశ్, బాలకృష్ణ

జనసేన పార్టీకి చెందిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ కుమారుడి వివాహ వేడుక అత్యంత వైభవంగా జరిగింది. మంగళగిరిలోని సి.కె. కన్వెన్షన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు రాజకీయ ప్రముఖులు హాజరై సందడి చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, హిందూపురం ఎమ్మెల్యే, నటుడు నందమూరి బాలకృష? ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎమ్మెల్యే పంతం నానాజీ కుమారుడు సందీప్, బిందు శ్రీలేఖల వివాహం నేడు జరిగింది. ఈ వేడుకకు ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరై, నూతన వధూవరులను మనసారా ఆశీర్వదించారు. వారికి శుభాకాంక్షలు తెలిపి, ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు. మరోవైపు, మంత్రి నారా లోకేశ్ తన మామ నందమూరి బాలకృష?తో కలిసి ఈ వివాహ వేడుకలో పాల్గొన్నారు. వేదికపైకి వెళ్లి నూతన దంపతులకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ కుటుంబ సభ్యులు ప్రముఖులకు సాదరంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నేతలు, ఇతర ప్రముఖులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# సారథులెవరో!?

నియమించింది. అయితే తనకు కార్యనిర్వాహక అధ్యక్ష పదవి కావాలని నాయిని అధిష్టానంపై ఒత్తిడి తెచ్చారు. కులాల సమీకరణలో నాయిని ఉపాధ్యక్ష పదవితో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అయితే డీసీసీ అధ్యక్ష పదవిని వేరే వాళ్లకు అప్పగించాలని నాయిని పీసీసీ అధ్యక్షుడికి లేఖ కూడా రాశారు. దీంతో హనుమకొండ డీసీసీ అధ్యక్ష పదవిపై కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, జంగా రాఘవరెడ్డి, దొమ్మాటి సాంబయ్యతో పాటు మరో నలుగురైదుగురు నజర్ వేసినట్లుగా ప్రచారం జరిగింది. అయితే అధిష్టానం మరోసారి డీసీసీ అధ్యక్ష పదవిని నాయిని రాజేందర్‌రెడ్డికి అప్పగించేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రతిపక్షాలకు బలంగా కౌంటర్ ఇస్తుండటంతో పాటు రాజకీయంగా సుదీర్ఘ అనుభవం ఉండటంతో నాయిని వైపే అధిష్టానం మొగ్గు చూపుతోందనే ప్రచారం జరుగుతోంది. జడ్పీ చైర్మన్ పదవి ఎస్సీకి రిజర్వుడు కావటంతో దొమ్మాటి సాంబయ్య కూతురు మౌనికకు దాదాపు ఖరారైందనే చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో నాయిని అధ్యక్ష పదవి చేపట్టేందుకు అయిష్టత చూపిస్తే రెడ్డి సామాజిక వర్గం నుంచి మరొకరికి అవకాశం ఇస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇక వరంగల్ డీసీసీ అధ్యక్ష పదవిని మరోసారి చేపట్టేందుకు ఎర్రబెల్లి స్వర? సుముఖంగా ఉన్నారనే ప్రచారం ఉంది. అయితే వరంగల్ జిల్లాకు చెందిన మంత్రి కొండా సురేఖతో పాటు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.. తమ అనుచరులను బరిలోకి దించేందుకు ప్రణాళిక రూపొందించారని తెలుస్తోంది. మంత్రి కొండా దంపతులు తమ అనుచరులు గోపాల నవీన్‌రాజు, మీసాల ప్రకాష్‌తో పాటు మరో ఇద్దరు ముగ్గురు పేర్లను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినట్లుగా ప్రచారం జరుగుతోంది. హనుమకొండ డీసీసీ అధ్యక్ష పదవి ఓసీలకు ఇస్తే, వరంగల్ డీసీసీ అధ్యక్ష పదవిని బీసీలకు ఇవ్వాలని కొండా దంపతులు పట్టుబడుతున్నారని సమాచారం. అలాగే దొంతి మాధవరెడ్డి ఈ సారి తన అనుచరులకే డీసీసీ పదవి ఇవ్వాలని పట్టుబడుతున్నారని తెలుస్తోంది. దీంతో వరంగల్ డీసీసీ అధ్యక్ష ఎన్నికలు రసవత్తరంగా జరుగనుందనే చర్చ సాగుతోంది.

**ములుగుపై సూర్య.. జనగామపై ఝాన్సీ నజర్..** కాంగ్రెస్ అధ్యక్ష పదవులపై కీలక నేతలు దృష్టి పెట్టారు. 2028లో నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుండటంతో కొత్త నియోజకవర్గాలు, పాత నియోజకవర్గాల రిజర్వేషన్లు, సరిహద్దులు మారనుండటంతో డీసీసీ అధ్యక్ష పదవిలో ఉంటే ఎమ్మెల్యే సీటుకు కర్చీఫ్ వేసుకున్నట్లే అనే భావనలో కొందరు సీనియర్ నేతలు ఉన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లా పినపాక అసెంబ్లీ స్థానం నుంచి తన వారసుడిని బరిలోకి దించాలని మంత్రి సీతక్క తీవ్ర ప్రయత్నాలు చేశారు. అప్పట్లో రాజకీయ సమీకరణలతో అవకాశం చేజారింది. అయితే వచ్చే అసెంబ్లీ నాటికి తన వారసుడిని క్రియాశీలక రాజకీయాల్లో ఉంచాలనే లక్ష్యంతో సీతక్క వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది. ప్రస్తుత డీసీసీ అధ్యక్షుడు పైడాకుల అశోక్‌ను కొనసాగించకుంటే సూర్యను డీసీసీ పీఠంపై కూర్చోపెట్టవచ్చుననే చర్చ జరుగుతోంది. ఇక జనగామ డీసీసీ పదవిపై టీపీసీసీ రాష్ట్ర ఉపా?ధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి నజర్ వేశారనే ప్రచారం ఉంది. మొదటి నుంచి జిల్లా రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉండాలని ఝాన్సీరెడ్డి భావిస్తున్నారు. అయితే టీపీసీసీ నుంచి వైస్‌ప్రెసిడెంట్ పదవి వచ్చినప్పటికీ తనకు జడ్పీ చైర్మన్ లేదా డీసీసీ అధ్యక్ష పదవుల్లో ఏదో ఒకటి ఇవ్వాలని అధిష్టానాన్ని కోరినట్లుగా సమాచారం. అయితే ప్రస్తుత అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డిని కొనసాగించకపోతే ఝాన్సీరెడ్డికి డీసీసీ అవకాశం దక్కవచ్చుననే ప్రచారం జరుగుతోంది. మరోవైపు కొమ్మూరి ప్రతాపరెడ్డి వారసుడిగా కొమ్మూరి ప్రతాపరెడ్డి సైతం డీసీసీ అధ్యక్ష పదవిపై కన్నేశారనే చర్చ నెలకొంది.

**మానుకోట, భూపాలపల్లి జిల్లా పగ్గాలెవ్వరికో..?** సీఎం సలహాదారుడు, వేం నరేందర్‌రెడ్డి సొంత జిల్లా మహబూబాబాద్‌లో డీసీసీ అధ్యక్ష పదవిపై పలువురు నేతలు కన్నేశారు. ప్రస్తుత అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చంద్రారెడ్డి మరోసారి తనకు అవకాశం ఇవ్వాలని అధిష్టానాన్ని కోరుతున్నట్లుగా సమాచారం. సుదీర్ఘకాలం కాంగ్రెసకు సేవలు అందిస్తున్న భరత్‌చంద్రారెడ్డికి ఏదైనా నామినేటెడ్ పదవిని ఇస్తే.. మరొకరికి డీసీసీ అధ్యక్ష పదవికి లైన్‌క్లియర్ అవుతుందని చర్చ జరుగుతోంది. అలాగే కాంగ్రెస్ యువనేత, వేం నరేందర్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా ఉన్న వెన్నం శ్రీకాంత్‌రెడ్డి పేరు కూడా డీసీసీ అధ్యక్ష పదవికి ప్రముఖంగా వినిపిస్తోంది. అయితే జడ్పీ చైర్మన్‌గా శ్రీకాంత్‌రెడ్డికి అవకాశం ఇస్తే.. డీసీసీ రేసు నుంచి తప్పుకుంటారని సమాచారం. అలాగే బీసీలకు అవకాశం ఇవ్వాలని మహబూబాబాద్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు ఘణపురపు అంజయ్య కోరుతున్నారు. వీరితో పాటు మరో ఇద్దరు ముగ్గురు కూడా మానుకోట హస్తం పగ్గాల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సొంత జిల్లా భూపాలపల్లి డీసీసీ అధ్యక్ష పదవి ఉత్కంఠగా మారింది. ప్రస్తుత అధ్యక్షుడు ప్రకాషరెడ్డి మంత్రి శ్రీధర్‌బాబు అనుచరుడే. ప్రకాషరెడ్డికి కార్పొరేషన్ పదవి రావటంతో డీసీసీ అధ్యక్ష పదవికి శ్రీధర్‌బాబు సోదరుడు శ్రీనుబాబు పేరు తెరపైకి వస్తోంది.

అయితే ప్రస్తుత అధ్యక్షుడు ప్రకాషరెడ్డితోపాటు గ్రంథాలయ చైర్మన్ పదవికి కూడా మంథని నియోజకవర్గానికే దక్కింది. మరోసారి డీసీసీ అధ్యక్ష పదవి కూడా శ్రీధర్‌బాబు నియోజకవర్గానికే దక్కితే, తమ పరిస్థితి ఏమిటని భూపాలపల్లి నియోజకవర్గ నేతలు ప్రశ్నిస్తున్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు ప్రధాన అనుచరుడిగా ఉన్న కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి, మాజీ మావోయిస్టు నేత గాజర్ల అశోక్ అలియాస్ ఐతూ పేరు కూడా డీసీసీ అధ్యక్ష పదవికి ప్రముఖంగా వినిపిస్తోంది. అశోక్‌తో పాటు చల్లూరి మధు కూడా డీసీసీ పదవికి దరఖాస్తు చేయమని

అధిష్టానం నుంచి ఆదేశాలు వచ్చినట్లుగా సమాచారం. అలాగే ప్రముఖ వ్యాపారి ఎన్.సంపత్‌రావు (ఎన్ఎసఆర్) పేరును కూడా అధిష్టానం పరిశీలిస్తోందనే చర్చ జరుగుతోంది.

## నేనేంటో చూపిస్తా

వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని మచిలీపట్నం పోలీస్ స్టేషన్‌లో రెచ్చిపోయారు. "నేనేంటో చూపిస్తా. మీ ఇష్టం వచ్చినట్లు వైసీపీ నేతలను, కార్యకర్తలను అరెస్టు చేస్తారా?." అంటూ సీఐ ఏసుబాబుతో వాగ్వాదానికి దిగారు. ఈ వ్యవహారంపై స్పందించిన జిల్లా ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు.. పేర్ని నాని పై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయడాన్ని వ్యతిరేకిస్తున్న వైసీ పీ నేతలు.. మచిలీపట్నం మెడికల్ కళాశాల వద్ద గత నెల 19న ఆందోళనకు దిగారు. దీంతో పోలీసులు 400 మందిపై కేసు నమోదు చేశారు. వీరికి 41-ఏ ప్రకారం నోటీసులు ఇచ్చేందుకు ఒక్కొక్కరినీ స్టేషన్‌కు పిలుస్తున్నారు. అయితే, మచిలీపట్నం నగర వైసీపీ అధ్యక్షుడు మేకల సుధాకర్‌బాబు(సుబ్బన్న) నోటీసులు తీసుకోకుండా ఎస్ఐ, సీఐ లేని సమయంలో వచ్చి, వారు లేరుకాబట్టి తర్వాత వస్తానని చెప్పి వెళ్లిపోతున్నారు. అదేవిధంగా 41-ఏ నోటీసులు ఎవరూ తీసుకోవద్దని, పోలీసులకు ఆధార్, ఇతర త్రా పత్రాలు ఇవ్వవద్దని వైసీపీ వాట్సాప్ గ్రూపులో పోస్టులు పెట్టారు. ఈ విషయాన్ని తెలుసుకున్న పోలీసులు సుబ్బన్నను శుక్రవారం స్టేషన్‌కు పిలిచి ప్రశ్నిం చారు. అనంతరం అరెస్టు చేశారు. విషయం తెలుసుకున్న పేర్ని నాని.. వైసీపీ కార్యకర్తలు, నేతలతో కలిసి స్టేషన్‌కు చేరుకున్నారు. ఈ సమయంలో పేర్ని నాని సీఐతో వాగ్వాదానికి దిగారు. "నేను ఎవరో తెలియదని, గుర్తులేదని సీఐ అంటున్నారు. గుర్తుకువచ్చే రోజు వస్తుంది. ఏం చేస్తారు. మీచేతనైంది చేయండి. మహా అయితే సుబ్బన్నను సబ్ జైలులో పెడతారు. ఉరేస్తారా, వేస్తే వేయండి." అని పేర్ని నాని బిగ్గరగా కేకలు వేశారు. ఈ సమయంలో సీఐ మాట్లాడుతూ.. "ఎవరో చెప్పిన మాటలు నమ్మొద్దు. వాస్తవాలు గ్రహించాలి. ఏం చేస్తారండీ బాబు. మహా అయితే మమ్మల్ని ఉరేస్తారా?." అని అనడంతో.. "సుబ్బన్నను మీరు ఉరేస్తారా?." అని పేర్ని నాని వాదించారు. కాగా, ఈ వ్యవహారంపై ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు మాట్లాడుతూ.. 41-ఏ నోటీసుపై సుబ్బన్న సరైన సమాధానం చెప్పలేదన్నారు. మాజీ మంత్రి పేర్ని నాని పోలీసులతో అమర్యాదగా, బెదిరింపు ధోరణితో మాట్లాడారని తెలిపారు. పోలీసులు విధి నిర్వహణలో ఉన్నప్పుడు బెదిరింపు ధోరణితో మాట్లాడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## రేషన్ స్మార్ట్ కార్డులు రెడీ!

### పంపిణీకి సిద్ధంగా ఉన్న స్మార్ట్ కార్డులు
### నేడు ఒంగోలులో పంపిణీ
### పాల్గొననున్న మంత్రి స్వామి, ఎమ్మెల్యే జనార్దన్, కలెక్టర్
### ఏర్పాట్లు చేసిన పౌరసరఫరాల శాఖ

జిల్లాలో తెల్లరే షన్ కార్డుదారులకు స్మార్ట్ కార్డుల పంపిణీకి పౌరసరఫరాల శాఖ ఏర్పాట్లు చేసింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రేషన్ పంపిణీలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టిన విషయం విదితమే. అందులో భాగంగా స్మార్ట్ కార్డులను తీసుకొచ్చింది. రేషన్ కార్డు అన్ని ప్రభుత్వ పథకాలకు కీలకమైంది. కొంతమంది లబ్ధిదారుల వేలిముద్రలు పడకపోవడంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఈనేపథ్యంలో కార్డుదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్మార్ట్‌కార్డుల జారీకి ఆదేశించారు. ఇప్పటికే రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో వీటిని పంపిణీ చేశారు. మన జిల్లాలో శనివారం నుంచి ప్రారంభిస్తున్నారు.

**జిల్లాకు వచ్చిన 6.51 లక్షల స్మార్ట్ కార్డులు** జిల్లాలో 6.61లక్షల తెల్లరేషన్ కార్డుదారులు ఉన్నాయి. ప్రస్తుతం చెన్నై నుంచి జిల్లాకు 6.51 లక్షల స్మార్ట్ కార్డులు వచ్చాయి. వాటిని మండలాల వారీగా తహసీల్దార్ కార్యాలయాలకు చేర్చారు. ఈ స్మార్ట్‌కార్డు క్యూఆర్ కోడ్ లేదా స్వైపింగ్ ద్వారానైనా రేషన్ తీసుకునే వెసులుబాటును ప్రభు త్వం కల్పించింది. వీటిని జిల్లా కేంద్రమైన ఒంగోలులో శనివారం సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ స్వామి, ఒంగోలు శాసన సభ్యుడు దామచర్ల జనార్దన్, కలె క్టర్ రాజాబాబు పంపిణీ చేయనున్నారు. అందుకు సంబం ధించిన ఏర్పాట్లను అధికారులు చేశారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో శాసనసభ్యుల సమక్షంలో పంపిణీకి అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు.

## ఇప్పటికైనా కాంగ్రెస్ తప్పు తెలుసుకోవాలి... వెంటనే ఎన్నికలు జరిపించాలి: ఈటల రాజేందర్

తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు రిజర్వేషన్లు రావడం బీజేపీ ఆకాంక్ష అని, పార్టీ ఎల్లప్పుడూ బీసీల వెంటే ఉంటుందని ఆ పార్టీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం ఎక్కడకి రమ్మన్నా సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. తమిళనాడులో ఈ రిజర్వేషన్లు విజయవంతమయ్యాయని, అక్కడ అధ్యయనం చేయాలని గతంలో తాను చాలాసార్లు సూచించానని గుర్తు చేశారు. దేశంలో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కలిగినవి షెడ్యూల్డ్ ట్రైబల్, షెడ్యూల్ క్యాస్ట్ అని, వారి జనాభా ఎంత ఉంటే అంత శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని అన్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో 90 శాతం మంది ఉంటే 90 శాతం రిజర్వేషన్లు ఉన్నాయని, అది రాజ్యాంగం కల్పించిన హక్కు అని పేర్కొన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ తప్పు తెలుసుకొని క్షమాపణ చెప్పి వెంటనే ఎన్నికలు జరిపించాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ చెప్పినట్లు గ్రామ స్వరాజ్యం జరగాలంటే గ్రామ సచివాలయాలు, మండల కార్యాలయాలు, జిల్లా పరిషత్తులు సమర్థంగా నడవాలని అన్నారు. 73, 74 రాజ్యాంగ సవరణలు రాజీవ్ గాంధీ తీసుకువచ్చారని గుర్తు చేశారు.

## నేడు లండన్ వెళుతున్న జగన్ దంపతులు

### ఇవాళ రాత్రి బెంగళూరు నుంచి ప్రయాణం
### లండన్‌లో ఉన్న పెద్ద కుమార్తె వద్దకు పయనం
### పూర్తిగా వ్యక్తిగత పర్యటనగా వెల్లడి
### ఈ నెల 23న తిరిగి భారత్‌కు రాక

వైసీపీ అధినేత జగన్ లండన్ పర్యటనకు సిద్ధమయ్యారు. ఆయన తన అర్ధాంగి వైఎస్ భారతితో కలిసి శుక్రవారం రాత్రి లండన్‌కు బయల్దేరి వెళ్లనున్నారు. లండన్‌లో విద్యాభ్యాసం చేస్తున్న తమ పెద్ద కుమార్తె వద్దకు జగన్ దంపతులు వెళుతున్నారు. కుటుంబ సభ్యులతో కొంతకాలం గడిపేందుకే ఈ పర్యటనను ఏర్పాటు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇవాళ రాత్రి బెంగళూరులోని అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో వారు లండన్‌కు పయనం కానున్నారు. దాదాపు రెండు వారాల పాటు ఈ పర్యటన సాగనుంది. తిరిగి ఈ నెల 23వ తేదీన జగన్ దంపతులు భారత్‌కు చేరుకుంటారని సమాచారం.

## ఒకవైపు సొంత పార్టీ.. మరోవైపు కాంగ్రెస్ తరపున బంధువు... క్లారిటీ ఇచ్చిన తలసాని

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై నెలకొన్న ఉత్కంఠకు తెరదించిన తలసాని
### కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌తో బంధుత్వంపై కీలక వ్యాఖ్యలు
### తాను బీఆర్ఎస్ పార్టీని వీడలేదని, పార్టీలోనే కొనసాగుతున్నానని స్పష్టం

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో తనపై వస్తున్న ఊహాగానాలకు బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఫుల్‌స్టాప్ పెట్టారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌తో బంధుత్వం ఉన్నప్పటికీ, తన పూర్తి మద్దతు బీఆర్ఎస్ పార్టీకే ఉంటుందని ఆయన తేల్చిచెప్పారు. బంధుత్వం వేరు, రాజకీయ అనుబంధం వేరని స్పష్టం చేస్తూ, ఈ విషయంలో ఎవరికీ ఎలాంటి అనుమానాలు అవసరం లేదన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అన్ని ప్రధాన పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారిన విషయం తెలిసిందే. బీఆర్ఎస్ నుంచి దివంగత మాగంటి గోపీనాథ్ అర్ధాంగి మాగంటి సునీత, కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్ బరిలో ఉన్నారు. అయితే, నవీన్ యాదవ్, తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు బంధువు కావడంతో, ఆయన మద్దతు ఎవరికి ఉంటుందనే దానిపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది. ఈ ప్రచారంపై సికింద్రాబాద్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తలసాని స్పష్టత ఇచ్చారు. "నవీన్ యాదవ్‌తో నాకు బంధుత్వం ఉన్న మాట నిజమే. గతంలో అతనికి రాజకీయంగా కొన్ని సూచనలు కూడా ఇచ్చాను. కానీ, ఇప్పుడు పరిస్థితులు వేరు. నేను బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా ఉన్నాను. అలాంటప్పుడు మా పార్టీ అభ్యర్థిని కాదని వేరే వారికి ఎలా మద్దతిస్తాను?" అని తలసాని ప్రశ్నించారు. తాను పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని, బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నానని ఆయన పునరుద్ఘాటించారు. పార్టీ కార్యక్రమాల్లో తాను చురుగ్గా పాల్గొంటున్నానని తలసాని గుర్తుచేశారు. ఆర్టీసీ బస్సు ఛార్జీల పెంపునకు వ్యతిరేకంగా గురువారం కేటీఆర్‌తో కలిసి బస్ భవన్‌కు వెళ్లిన విషయాన్ని ప్రస్తావించారు.

## నారా భువనేశ్వరికి అంతర్జాతీయ గౌరవం...



ఎన్టీఆర్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరిని అత్యంత ప్రతిష్టాత్మక అవార్డు వరించింది. ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ (%×ూణ%) ఆమెను విశిష్ట వ్యక్తిగా పేర్కొంటూ డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డు 2025కు ఎంపిక చేసింది. ప్రజాసేవ, సామాజిక ప్రభావం అంశాల్లో కీలకంగా పని చేసినందుకు గానూ ఈ డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డును ఆమెకు అందించనున్నారు. లండన్ లోని గ్లోబల్ కన్వెన్షన్ లో నవంబరు 4 తేదీన జరిగే కార్యక్రమంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థ నుంచి భువనేశ్వరి ఈ అవార్డును అందుకోనున్నారు. సామాజిక సాధికారితకు పాటుపడుతున్న వ్యక్తిగా అమెను ఈ ప్రతిష్టాత్మక అవార్డు వరించింది. గతంలో ఈ అవార్డు దక్కించుకున్న వారిలో భారత మాజీ ఉపరాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం, హిందూజా గ్రూప్ కో చైర్మన్ గోపీచంద్, ఆదిత్య బిర్లా సెంటర్ ఫర్ కమ్యూనిటీ ఇనిషియేటివ్స్ చైర్ పర్సన్ రాజశ్రీ బిర్లా, సన్ ఫార్మా ఎండీ దిలీప్ సంఘ్వీ, దుబాయ్ ఎలక్ట్రిసిటీ-వాటర్ అథారిటీ ఎండీ సయీద్ మహ్మద్, హీరో ఎంటర్ ప్రైజెస్, గోయెంకా గ్రూప్ సంస్థల చైర్మన్ సంజీవ్ గోయెంకా వంటి దిగ్గజ వ్యక్తులు ఉన్నారు. ఈ నేపథ్యంలో, ఎన్టీఆర్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరికి అవార్డు రావటంపై ఎన్టీఆర్ ట్రస్ట్ ఉద్యోగులు, అభిమానులు ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో శుక్రవారం ఆమెను సన్మానించి, శుభాకాంక్షలు తెలియచేశారు.

## నేటి నుంచి ధనధాన్య కృషి యోజన

సాంద్రత, రుణపరపతి తక్కువగా ఉన్న జిల్లాలను ఎంపిక చే శారు. 2025-26లో దేశవ్యాప్తంగా 100 జిల్లాలు ఎంపికవ్వగా, రాష్ట్రంలోని అల్లూరి, అనంతపురం, శ్రీసత్యసాయి, అన్నమయ్య జిల్లాలను ఎంపిక చే శారు. ధన-ధాన్య కృషి పథకం ప్రణాళిక, అమలు, నిర్వహణ, పర్యవేక్షణ కోసం రాష్ట్రస్థాయి సమితి చైర్మన్‌గా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సభ్య కార్యదర్శిగా వ్యవసాయ-సహకారశాఖ కార్యదర్శి ఉండనున్నారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లాలనే దృష్టితో ఈ పథకాన్ని చేపట్టినట్లు వ్యవసాయ శాఖ డైరెక్టర్ డిల్లీరావు తెలిపారు.

# క్రీడా ప్రతిభకు పట్టం: యస్ జే అకాడమి నుంచి 12 మంది రాష్ట్ర స్థాయి పోటీలకు!

## పీలేరు గడ్డపై పతకాల వేట: స్కూల్ గేమ్స్‌లో జిల్లాకు ప్రాతినిధ్యం వహించనున్న యువ క్రీడాకారులు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** చదువుతో పాటు క్రీడలనూ సమానంగా ప్రోత్సహిస్తున్న యస్ జే అకాడమి మరోసారి తమ సత్తాను నిరూపించింది. ఈ నెల 11, 12 తేదీల్లో బాపట్ల జిల్లా పీలేరు వేదికగా జరగనున్న ప్రతిష్టాత్మక రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ అండర్-14 (బాయ్స్ %ఇ% గర్ల్స్) పోటీలకు ఈ అకాడమి నుంచి ఏకంగా 12 మంది క్రీడాకారులు ఎంపికయ్యారు. బంగారు, వెండి పతకాలతో సత్తా చాటిన యువ సైన్యంజిల్లా స్థాయిలో జరిగిన పోటీలలో యస్ జే అకాడమి విద్యార్థులు అదుతే ప్రదర్శన కనబరిచారు. ఉపేంద్ర, సందీప్, దేవా, శాహీద్, మికిలేష్ అనే ఐదుగురు యువ కెరటాలు బంగారు పతకాలు సాధించి రాష్ట్ర స్థాయికి అర్హత సాధించారు. అదే విధంగా, రిషిత, పావని, ఓంకార్, విశాల్, వికాష్, ఘననాథ్, మరియు దేవేంద్ర సహా ఏడుగురు క్రీడాకారులు వెండి పతకాలను కైవసం చేసుకుని రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు సిద్ధమయ్యారు. మొత్తం 12 మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో తమ జిల్లా కీర్తి పతాకాన్ని ఎగరేయడానికి ఉరకలేస్తున్నారు. అభినందనల వెల్లువ: ప్రోత్సాహంలో యస్ జే అకాడమి ముందురాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులను అకాడమి వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీమతి కమ్మరి పార్వతమ్మ , టీడీపీ యువ నాయకులు జనార్ధన్ ఆచారి, శివ తమ స్వగృహంలో ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా శ్రీమతి కమ్మరి పార్వతమ్మ మాట్లాడుతూ, "క్రీడల్లో రాణించడం అనేది వ్యక్తిత్వ వికాసానికి తొలి మెట్టు. మన క్రీడాకారులు కేవలం జిల్లాకే కాదు, రాష్ట్రానికి కూడా మంచి పేరు తీసుకురావాలి. వారిని ప్రోత్సహించడంలో యస్ జే అకాడమి ఎల్లప్పుడూ అగ్రస్థానంలో ఉంటుంది," అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారుల కోచ్ లు ఇబ్రహీం మరియు సురేంద్ర వారి తల్లిదండ్రులతో కలిసి పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరచాలని అకాడమి యాజమాన్యం క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేసింది.



# యమ గండమే

## ఆధునిలో ట్రాఫిక్ జామ్ ఇబ్బంది పడుతున్న విద్యార్థులు, ప్రజలు



**ఆదోని అర్బన్ పల్లి వెలుగు అక్టోబర్ 10** ఆదోనిలో రోజురోజుకు ట్రాఫిక్ పెరగడంతో పట్టణ వాసులకు ప్రయాణం యమగండం గా మారింది ఆదోని లో రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన వ్యవసాయ మార్కెట్, బంగారు షాప్ లు ఉన్నాయి ప్రతినిత్యం ఆధునికి వేల సంఖ్యలో ఆదోని చుట్టూ ఉండే గ్రామ ప్రజలు ఆధునిక అనేక రకాల పనులు కోసం వస్తుంటారు వచ్చిన వాళ్ళు ట్రాఫిక్ లోనే ఉండి పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది పట్టణంలో ఎక్కడ చూసినా ట్రాఫిక్ విద్యార్థులు కాలేజీకి వెళ్లాలంటే పిల్లలు గంటల తరబడి రోడ్లపైనే నిలబడవలసి వస్తుంది కొన్ని సందరాల్లో అయితే అంబులెన్సకు దారి దొరకడం లేదు మళ్లీఇలా ఉంటే అధికారులు ఏం చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఏం చేస్తున్నట్లు దీన్ని నియంత్రించేది ఎవరు అని పట్టణ గ్రామీణ ప్రజలు చర్చించుకుంటున్నారు ఎంతమంది అధికారులు మారిన ఎమ్మెల్యేలు మారిన మన ఆదోని పరిస్థితి ఇంతే అంటూ చర్చించుకుంటున్నారు



# మహిమాన్విత చరిత్ర: కల్లూరు



## ఎస్టేట్‌లో వెలసిన శ్రీ గోడల ఆంజనేయ స్వామి

కర్నూలు నగరానికి సమీపంలోని కల్లూరు ఎస్టేట్‌లో వెలసిన శ్రీ గోడల ఆంజనేయ స్వామి దేవాలయం అపూర్వ మహిమలు, అదుతేమైన చరిత్రకు నిలయంగా భాసిల్లుతోంది. ఈ స్వామిని కేవలం ఆ ప్రాంత ప్రజలే కాక, చుట్టుపక్కల జిల్లాల భక్తులు కూడా 'కోరిన కోర్కెలు తీర్చే దైవం'గా కొలుస్తారు. **ఆంజనేయ స్వామి ప్రతిష్టాపన వెనుక కథ** ఈ క్షేత్రం వెనుక తరతరాలుగా చెప్పుకునే ఒక ఆసక్తికరమైన కథ ఉంది. పురాణాల ప్రకారం, ఈ ప్రాంతం పూర్వకాలంలో ఒక అడవి ప్రాంతంగా, వేటకు అనుకూలంగా ఉండేదట. మూర్తి లభ్యం: స్థానికుల కథనం ప్రకారం, సుమారు మూడు వందల సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలో ఉన్న ఒక గోడ కింద, ఆంజనేయ స్వామి యొక్క అదుతేమైన శిలా మూర్తి లభ్యమైంది. అప్పటికి అది ఒక చిన్న గోడ మాత్రమే. ఈ గోడ కింద నుంచి స్వామి మూర్తిని బయటకు తీసినప్పటికీ, భక్తులు స్వామిని పక్కనే ప్రతిష్టించారు. అయితే, ప్రతిష్టించిన మరుసటి రోజుకే ఆ స్వామి విగ్రహం మళ్లీ ఆ గోడ లోపలే తిరిగి కనిపించడం మొదలుపెట్టింది. గోడనే గుడిగా: ఈ అదుతాన్ని గమనించిన ప్రజలు, స్వామివారు ఆ గోడలోనే ఉండి భక్తులకు దర్శనం ఇవ్వాలని కోరుకుంటున్నారని గ్రహించారు. ఆనాటి నుండి ఆ గోడనే ప్రధాన ఆలయంగా మార్చి, స్వామిని లి'గోడల ఆంజనేయ స్వామి'లిగా ఆరాధించడం మొదలుపెట్టారు. స్వామివారు గోడలో ఉండి భక్తులకు అభయం ఇస్తున్నట్లుగా ఇక్కడ కనిపిస్తారు. కోటేశ్వర స్వామి సేవలో: ఈ గోడల ఆంజనేయ స్వామి ఆలయం వెనుకనే పూర్వం కోటేశ్వర స్వామి (శివాలయం) ఉండేదట. ఆంజనేయ స్వామి శివుడికి గొప్ప భక్తుడు కాబట్టి, ఆయన ఇక్కడి శివుడికి రక్షకుడిగా, సేవకుడిగా ఈ గోడపై వెలిశారని భక్తుల నమ్మకం. ఈ ఆలయంలో స్వామివారి దర్శనంతో పాటు, శివుడిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తారు.

**భక్తుల విశ్వాసం మరియు ప్రత్యేక పూజలు** శ్రీ గోడల ఆంజనేయ స్వామిని దర్శించుకున్న భక్తులు తాము ఏ కోరిక కోరుకున్నా నెరవేరుతాయని గాఢంగా విశ్వసిస్తారు. సంతాన భాగ్యం: సంతానం లేని దంపతులు ఇక్కడ ప్రత్యేక పూజలు చేసి, స్వామి ఆశీస్సులు అందుకుంటే సంతానం కలుగుతుందని ప్రగాఢ విశ్వాసం. ప్రదక్షిణల మహిమ: ఈ ఆలయంలో స్వామి చుట్టూ ప్రదక్షిణలు చేయడం ద్వారా వ్యాధులు, దోషాలు తొలగిపోతాయని భక్తులు నమ్ముతారు. ప్రత్యేకం: మంగళ, శనివారాలలో ఇక్కడ విశేష పూజలు జరుగుతాయి. ఆ రోజుల్లో వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారికి తమలపాకులతో మరియు వడమాలలతో పూజలు నిర్వహిస్తారు. కల్లూరు ఎస్టేట్‌లో వెలసిన ఈ గోడల ఆంజనేయ స్వామి దేవాలయం... భక్తి, చరిత్ర మరియు అదుతాల మేళవింపుగా నిలిచి, నిత్యం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని పంచుతోంది.



నాగేంద్ర కర్నూలు బ్యూరో
పల్లె వెలుగు దిన పత్రిక
9490974408

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్ సీపీ "కోటి సంతకాల ప్రజా ఉద్యమం" పోస్టర్ ఆవిష్కరణ



**ఆదోని అర్బన్ పల్లె వెలుగు అక్టోబర్ 10** ఆదోని పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో "మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ౧ కోటి సంతకాల ప్రజా ఉద్యమం" పోస్టర్‌ను జిల్లా ఉపాధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి గారు ఆవిష్కరించారు.

**చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ** "ప్రైవేటీకరణ పేరుతో ప్రజల హక్కులను కబళించే విధానాలకు వ్యతిరేకంగా వైఎస్సార్ సీపీ బలమైన ప్రజా ఉద్యమాన్ని ప్రారంభిస్తోంది. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజా సంక్షేమం కోసం తీసుకున్న పథకాలను రక్షించడమే ఈ ఉద్యమ లక్ష్యం. ప్రతి విద్యార్థి, కార్మికుడు, పౌరుడు ఈ ఉద్యమంలో భాగస్వామి కావాలి అన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఫయాజ్ అహ్మద్,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ఉలిద్ర ఏసోబ్,జిల్లా కార్యదర్శి రామలింగేశ్వర యాదవ్, సునార్ ఖాదర్, మునిసిపల్ చైర్ పర్సన్ లోకేశ్వరి, మునిసిపల్ జిల్లా అధ్యక్షులు నాగరాజు,కౌన్సిలర్లు చలపతి, అశోక్, గోవిందు, గుర్నాథ్ రెడ్డి, నల్లారెడ్డి, దినేష్, సునాగ్,మహిళా నాయకులు జులేఖ బి, శ్రీలక్ష్మి, శ్రీదేవి, సుగుణమ్మ, శోభ లత, సౌమ్య రెడ్డి, వాలంటరీ అధ్యక్షులు ప్రణయ్, మరియు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదోని మెడికల్ కాలేజీలో ప్రభుత్వమే నిర్వహించాలి

## పీపీపీ విధానం పేరుతో ప్రభుత్వాలు అప్పగించరాదు ఆదోని విద్యార్థి సంఘం నాయకుల డిమాండ్ దద్దరిల్లిన సబ్ కలెక్టర్ ఆఫీస్ ముందు విద్యార్థి సంఘాల ధర్నా

**ఆదోని అర్బన్ పల్లె వెలుగు అక్టోబర్ 10** ఆదోని మెడికల్ కాలేజీలో ప్రభుత్వమే నిర్వహించాలని పీపీపీ విధానం పేరుతో ప్రైవేటు వారికి అప్పగించరాదని శుక్రవారం సబ్ కలెక్టర్ ఆఫీస్ ముందు అన్ని విద్యార్థి సంఘ నాయకులు, విద్యార్థులు తో కలిసి ధర్నా చేపట్టారు కర్నూలు జిల్లా ఆదోని మండలంలోని ఆరెకల్ దగ్గర 58.44 ఎకరాలలో 475 కోట వ్యయంతో 450 పడకల సామర్థ్యంతో 2021 మే 31 సీఎం వర్చువల్ గా శంకుస్థాపన చేశారు ప్రభుత్వం 2023 నాటికి పూర్తి చేస్తామని చెప్పారు కానీ పూర్తి కాలేదు దీంతో 2024 అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాల నిర్మాణ పనులను నిలపవేసింది దీంతో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రభుత్వమే మెడికల్ కళాశాల నిర్మాణములు పనులు ప్రారంభించాలని పూర్తి చేసి అడ్మిషన్ ప్రారంభించాలని ఉద్యమాలు చేయడంతో ఈ నెల సెప్టెంబర్ 4 క్యాబినెట్ సమావేశంలో పీపీపీ విధానం పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్ విధానంతో నిర్మాణం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర?యం తీసింది వల్ల విద్య వైద్య ప్రైవేట్ దిశగా వెళ్తుంది దీని ద్వారా సామాన్య ప్రజలకు పేద బడుగు బలహీన వర్గాలకు వర్గాల విద్యార్థులకు అందుబాటులో ఉండే కన్వీనర్ సీట్లు తగ్గిపోతాయన్నారు కావున ప్రభుత్వం పీపీపీ విధానాన్ని వెనక తీసుకోవాలని వారన్నారు ఈ కార్యక్రమంలో అన్ని విద్యార్థి సంఘం నాయకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు



# కర్నూలులో విషాదం

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు జిల్లా: జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది. కర్నూలు-హైదరాబాద్ జాతీయ రహదారిపై తుంగభద్ర పాత వంతెన సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో (హిట్ అండ్ రన్) ఒక వ్యక్తి అక్కడికక్కడే మరణించారు. గురువారం, అక్టోబర్ 9, 2025 తెల్లవారుజామున సుమారు 05:00 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. మృతుడి వయస్సు సుమారు 30 సంవత్సరాలు ఉంటుందని పోలీసులు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి చిరునామా తెలియరాలేదు. ప్రమాదం జరిగిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కర్నూలు తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గుర్తు తెలియని ఈ వ్యక్తిని ఎవరైనా గుర్తించినట్లయితే, వెంటనే కర్నూలు తాలూకా పోలీస్ స్టేషన్‌కు కింది ఫోన్ నంబర్లలో సంప్రదించాలని పోలీసులు ప్రజలను కోరారు.

**సంప్రదించాల్సిన నంబర్లు:** సీఐ 9121101063 ఎస్ఐ : 9121101064 (ప్రజలు ఈ సమాచారాన్ని వీలైనన్ని వాట్సాప్ గ్రూపులకు షేర్ చేసి మృతుడిని గుర్తించేందుకు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.)

# వైఎస్సార్ సీపీ 'కోటి సంతకాల' పోస్టర్ ఆవిష్కరణ: గ్రామాల్లో కమిటీల ఏర్పాటుకు పిలుపు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్‌సీపీ)ని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంతో పాటు, కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టే లక్ష్యంతో నంద్యాల జిల్లాలో విస్తృతస్థాయి సంస్థాగత సమావేశం నిర్వహించారు. నంద్యాలలోని ఆర్‌కే కన్వెన్షన్ హాల్లో జరిగిన ఈ సమావేశానికి వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రీజినల్ కో-ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ చేపట్టిన 'కోటి సంతకాల సేకరణ' పోస్టర్‌ను ముఖ్య నేతలు ఆవిష్కరించారు.

**'ఇంటింటికీ వెళ్లి కమిటీలను ఏర్పాటు చేయండి'** అధ్యక్ష ఉపన్యాసం చేసిన కాటసాని రాంభూపాల్ రెడ్డి (పాణ్యం మాజీ ఎమ్మెల్యే) మాట్లాడుతూ, పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సంస్థాగత బలోపేతంపై దృష్టి సారించినట్లు తెలిపారు. రీజినల్ కో-ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఆయన ముఖ్యంగా కమిటీల ఏర్పాటుపై దిశానిర్దేశం చేశారు.

"మండలాల స్థాయి నుండి ప్రతి గ్రామానికి నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, నాయకులు అందరూ కలిసి వెళ్లాలి. ఈ రోజు నుంచే గ్రామాలలో కమిటీలను పటిష్టంగా ఏర్పాటు చేయాలి," అని ఆయన పిలుపునిచ్చారు.

**కూటమి ప్రభుత్వంపై విమర్శల దాడి** కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై కాటసాని రాంభూపాల్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా: మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ: కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించాలని చూస్తోందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉంటేనే పేదలకు ఉచిత వైద్యంతో పాటు, పేద విద్యార్థులకు చదువుకునే అవకాశం దక్కుతుందని, ప్రైవేటీకరణ జరిగితే పేదలు ఆస్తులు అమ్ముకోవాల్సిన దుస్థితి వస్తుందని ఆయన హెచ్చరించారు. నకిలీ మద్యం అంశం: నకిలీ మద్యం సేవించి ప్రజలు అనారోగ్యం పాలై, ప్రాణాలు కోల్పోవడానికి కూటమి ప్రభుత్వంలోని తెలుగుదేశం నాయకులే ముద్దాయిలని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండి కూడా ఈ విషయాన్ని కప్పిపుచ్చడానికి ప్రయత్నిస్తోందని, దీనికి పచ్చ మీడియా సహకరిస్తోందని విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలు: కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను, ప్రజా వ్యతిరేక చర్యలను ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని శ్రేణులకు సూచించారు.

**హాజరైన ప్రముఖులు:** ఈ విస్తృత స్థాయి సమావేశంలో నంద్యాల పార్లమెంట్ పరిశీలకురాలు ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి, నంద్యాల మాజీ ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి, కర్నూల్ పార్లమెంట్ పరిశీలకులు గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ భాషా, మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి, బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామి రెడ్డి, నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్ప రవిరెడ్డి, ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల నాని, నందికొట్కూరు ఇన్‌ఛార్జి దార సుదీర్ గారు మరియు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పురుగుల మందులు పిచికారి చేయడానికి వెళ్లి

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 10:** పురుగుల మందులను పిచికారి చేయడానికి వెళ్లి న ముగ్గురు వ్యక్తులు ప్రాణం మీదికి తెచ్చుకొని ఆసుపత్రి పాలయ్యారు. బండి ఆత్మకూరు కు చెందిన ఆంజనేయులు, నారాయణ, శ్రీనివాసులు అను ముగ్గురు వ్యక్తులు శుక్రవారం పొలంలో పురుగుమందులను పిచికారి చేయడానికి వెళ్లారు. మందులను పిచికారి చేసే సమయంలో సరైన జాగ్రత్తలను పాటించకపోవడం వల్ల మందు ప్రభావం కారణంగా అపస్మార స్థితికి చేరిపోయారు. వెంటనే వీరి సన్నిహితులు బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేర్పించారు. అక్కడి వైద్య సిబ్బంది వీరిని పరీక్షించి ప్రాథమిక చికిత్సను అందించారు. అయినప్పటికీ వీరికి వాంతులు తగ్గకపోవడంతో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి సిఫారసు చేశారు. ప్రస్తుతం ముగ్గురు వ్యక్తులు నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

# సమయపాలన పాటించండి - ఎంపీడీవో



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 10 :** సచివాలయాలలో పనిచేసే ఉద్యోగులు విధి నిర్వహణలో సమయపాలన పాటించాలని బండి ఆత్మకూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం గాయత్రి సూచించారు. శుక్రవారం మండల పరిధిలో ఉన్న పార్లపల్లె సచివాలయాన్ని ఎంపీడీవో ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందితో ఎంపీడీవో మాట్లాడారు. సిబ్బంది విధులకు హాజరైన వెంటనే అటెండెన్స్ రిజిస్టర్లో సంతకాలు చేయాలని తర్వాత గ్రామంలో పనులను పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సర్వే పనులను త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో సచివాలయ సిబ్బందికి విజ్ఞప్తి చేశారు.

పల్లె వెలుగు

శనివారం 11-10 -2025

# ప్రధానమంత్రి సభకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం





## మూడు లక్షల మంది సభకు హాజరు పదివేల బస్సుల కు పార్కింగ్ సౌకర్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఈనెల 16న జరిగే ప్రధానమంత్రి బహిరంగ సభకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ ఏ.సిరి పేర్కొన్నారు. శుక్రవారం సాయంకాలం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి మీడియాతో మాట్లాడుతూ...ఈనెల 16న దేశ ప్రధాని నరేంద్ర మోడీ ముందుగా ఓర్వకల్ ఏర్పోర్ట్ చేరుకొని అక్కడి నుండి శ్రీశైలం వెళ్లి దర్శనానంతరం నన్నూరు టోల్ ప్లాజా దగ్గర రాగ మయూరి వెంచర్ లో ఏర్పాటుచేసిన" సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ " బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు.ఈ బహిరంగ సభ 40 ఎకరములలో మూడు లక్షల మంది సమావేశంలో పాల్గొనే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని , 347 ఎకరాలలో 10వేల బస్సులు నిలుపుకునే విధంగా 12 పార్కింగ్ పాయింట్స్ లు ఏర్పాటు చేయడం జరిగిందని , అన్ని పార్కింగ్ పాయింట్లు జాతీయ రహదారి కి అనుసంధానం చేసే విధంగా అంతర్గత రహదారులు కూడా నిర్మించడం రేపు సాయంకాలానికి పూర్తవుతుందని తెలిపారు. పబ్లిక్ మీటింగ్ కు వచ్చిన ప్రజలందరికీ 15 లక్షల లీటర్ల త్రాగునీరు , మజ్జిగ , భోజనం మరియు అవసరమైన వైద్య సదుపాయాలు, టాయిలెట్స్ ఏర్పాట్లు ఉంటాయని తెలియజేశారు.

## బద్వేలు లోని శ్రీ నాగభూషణం డిగ్రీ కాలేజీలో "పోలీస్ కళా-జాగ్రృతి బృందం" నాటక ప్రదర్శన



**బద్వేల్ అక్టోబర్10:( పల్లె వెలుగు)** ఎస్పీ శ్రీ నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ గారి ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం బద్వేలు-పిఎస్ పరిధిలోని శ్రీనాగభూషణం డిగ్రీ కాలేజ్ నందు "పోలీసు కళా-జాగృతి బృందం" ఇన్‌ఛార్జ్ జి.నరసరామ్ మరియు వారి బృందం ఆధ్వర్యంలో "ఓయువతా..మేలుకో" నాటక ప్రదర్శన నిర్వహించారు. మత్తు పదార్థాల వాడకం వల్ల ప్రజలకు వచ్చే ఆరోగ్య సమస్యలు, అనర్థాలు, సమాజంలోని రుగ్మతలు గురించి స్కిట్ మరియు పాటల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మైదుకూరు డీఎస్పీ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా వుంటూ మీ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను నేరవేర్చి ఉన్నత శిఖరాలకు ఎదగాలని హితువు పలికారు. బద్వేల్ పట్టణ సిఐ లింగప్ప మాట్లాడుతూ మత్తు పదార్థాల ఆచూకీ తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం తెలియజేయాలన్నారు. అలాగే విద్యార్థులతో "యువతా మేలుకో-మత్తు నుండి తేరుకో, డ్రగ్స్ వద్దు-జీవితం ముద్దు, మత్తు పదార్థాలకు దూరంగా ఉందాం-భవిష్యత్తును కాపాడుకుందాం అని నినాదాలు చేయించారు.

## నంద్యాల ఏబీఎన్ చర్చి ఆర్చి వద్ద రూ.32 లక్షల నిధులతో రోడ్, డ్రైనేజీ కల్వర్టుల నిర్మాణ పనులను పరిశీలించిన ఎన్ ఎం డి ఫిరోజ్."



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణం రైల్వే స్టేషన్ సమీపంలోని 27వ వార్డు నౌమన్ నగర్‌లో ఏబీఎన్ చర్చి ఆర్చి నుండి దేవనగర్ వరకు గల ప్రధాన రహదారి గత కొన్నేళ్లుగా తీవ్రంగా దెబ్బతింది. ప్రజల సమస్యలను పరిశీలించిన తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎండి ఫిరోజ్ , ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ దృష్టికి తీసుకువచ్చి రూ.32 లక్షల నిధులతో నూతన సీసీ రోడ్, డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా కృషి చేశారు.. ఈరోజు ఎన్ ఎం డి ఫిరోజ్ నిర్మాణ పనులను పరిశీలించి పనులు నాణ్యతతో వేగంగా సాగుతున్నాయని, మరికొద్ది రోజుల్లో రహదారి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మనియార్ ఖలీల్, కృపాకర్, దేవనగర్ ఖాజా,శరత్ తదితరులు పాల్గొన్నారు.



## చిరుత దాడి.. గొర్రెలు మృతి...

**కోసిగి, అక్టోబర్ - 10 (పల్లెవెలుగు):** చిరుత పులి దాడిలో మృతి చెందిన గొర్రెలకు నష్ట పరిహారం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా నాయకులు గొర్రెల సహకార సంఘం జిల్లా డైరెక్టర్ రాముడు శుక్రవారం ఒక ప్రకటన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చింతకుంట గ్రామంలో గురువారం రాత్రి చిరుత పులి గొర్రెల మంద పై దాడి చేసి భీమయ్య చిన్న తిక్కయ్యకు సంబంధించిన రెండు గొర్రెలను ఎత్తుకెళ్లిందని దీంతో గొర్రెల పెంపకం దారులకు ఆర్థికంగా నష్టం జరిగిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో తరచుగా చిరుత పులి గొర్రెల మంద పై దాడి చేస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం విచారకరమని ఆయన అన్నారు. చిరుత పులి సంచారించడం వల్ల పెంపకం దారులు ప్రతి రాత్రి నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత ఫారెస్ట్ అధికారులు స్పందించి చిరుత పులిని బంధించి చిరుత పులి దాడి వల్ల మృతి చెందిన గొర్రెలకు నష్ట పరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## నంద్యాల జిల్లాలో వైయస్సార్సీపీ విస్తృత స్థాయి సమావేశం.




**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాలలోని ఆర్కే ఫంక్షన్ హాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) విస్తృత స్థాయి సంస్థాగత సమావేశం ఘనంగా జరిగింది. ఈ కీలక సమావేశానికి పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి,మాజీ ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి,ఎమ్మెల్సీ ఇసాక్ బాషా,మాజీ ఎమ్మెల్యేలు కాటసాని రామిరెడ్డి, శిల్పా చక్రపాణి రెడ్డి, శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, గంగుల బిజేంద్ర రెడ్డి,జిల్లా జెడ్పీ చైర్మన్ పాపి రెడ్డి తో పాటు పలువురు వైసీపీ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి శ్రీశైల పర్యటనను విజయవంతం చేయండి.

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.





**పల్లె వెలుగు నంద్యాల.** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈనెల 16న శ్రీశైల పుణ్యక్షేత్రానికి విచ్చేయనున్న నేపథ్యంలో, ఆయన పర్యటనను ప్రతిష్ఠాత్మకంగా, ఎటువంటి లోపాలు లేకుండా విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కానారేన్స్ హాల్లో ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి, అప్పగించిన బాధ్యతలను సమయానికి పూర్తి చేయాలని సూచించారు. ప్రధానమంత్రి పర్యటనకు సంబంధించి సున్నిపెంటలో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ పనులను అత్యవసరంగా పూర్తి చేయాలన్నారు. హెలిప్యాడ్ నుండి ప్రధానమంత్రి పర్యటించే ప్రదేశాల దాకా రహదారుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, లైటింగ్, పార్కింగ్ వంటి అన్ని అంశాల్లో చిత్తశుద్ధితో పనిచేయాలని పేర్కొన్నారు. పర్యటన సమయంలో గ్రీన్ రూమ్‌లో ప్రధానమంత్రి కార్యాలయంలో లభించే సదుపాయాలు సమానంగా ఉండేలా పంచాయతీరాజ్ ఇంజినీర్లు ఏర్పాట్లు చేయాలని ఆమె ఆదేశించారు. అత్యవసర వైద్య సేవలకు నిపుణులైన వైద్యుల బృందాలను నియమించి, అంబులెన్స్‌లు, అవసరమైన వైద్య పరికరాలు సిద్ధంగా ఉంచాలని జీజీహెచ్ సూపరింటెండెంట్, డీసీహెచ్ఎస్ అధికారులను ఆమె ఆదేశించారు. భ్రమరాంబ గెస్ట్ హౌస్ మరియు దేవస్థాన పరిధిలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే పర్యటన ప్రాంతం అంతటా పారిశుద్ధ్య చర్యలు ముమ్మరంగా చేపట్టి, శుభ్రతతో సుందరంగా తీర్చిదిద్దాలని శానిటేషన్ అధికారులను సూచించారు. పార్కింగ్ స్థలాలు, బారికేడింగ్, తాగునీటి సరఫరా, భద్రతా ఏర్పాట్లు, రవాణా సౌకర్యాల సమన్వయం వంటి అంశాలు అత్యంత ప్రాధాన్యతతో తీసుకొని పూర్తి చేయాలన్నారు. ప్రతి శాఖ నోడల్ అధికారిని నియమించి, రోజువారీ పురోగతి నివేదిక సమర్పించాలన్నారు. పర్యటన సమయంలో ఏ చిన్న లోపం చోటు చేసుకోకుండా, అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి పర్యవేక్షణ చేయాలన్నారు. ఇది జిల్లాకు గౌరవకరమైన, ప్రతిష్ఠాత్మకమైన పర్యటన అని... శ్రీశైల దేవస్థాన పవిత్రతకు తగిన విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలి" అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్, ఆర్డీఓ విశ్వనాథ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లా ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**పల్లె వెలుగు నంద్యాల.** ఈ నెల 16 వ తేదీ నంద్యాల జిల్లా శ్రీశైలం పుణ్య క్షేత్రంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పర్యటనపై నంద్యాల జిల్లా ఎస్ పి సునీల్ షేరాన్ తో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి చర్చించారు. శుక్రవారం నంద్యాల జిల్లా ఎస్ పి కార్యాలయంలో నూతన బాధ్యతలు చేపట్టిన జిల్లా ఎస్ పి సునీల్ షేరాన్ ను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మర్యాదపూర్వకంగా కలిశారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శ్రీశైలం పర్యటన విజయవంతం చేసేందుకు చర్చించారు. నంద్యాల జిల్లాలోని కొన్ని సమస్యలు కూడా జిల్లా ఎస్ పి దృష్టికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తీసుకెళ్లారు.

## "నంద్యాల బొంతలా వీధి నందు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన ఎన్ ఎం డి ఫిరోజ్.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణంలోని 09వ వార్డు బొంతల వీధి నందు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎం డి ఫిరోజ్ హాజరై తన చేతులా మీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎన్ ఎం డి ఫిరోజ్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం లాగా ఎవరి ఫోటో వేయకుండా కేవలం ఆంధ్రప్రదేశ్ అధికారిక ముద్రణ మాత్రమే వేసి స్మార్ట్ కార్డును పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ స్మార్ట్ కార్డ్ వల్ల రేషన్ సమాచారం మన మొబైల్ లోనే చూసుకోవచ్చు నెలనెలా రేషన్ పంపిణీ ఏ విధంగా తీసుకున్నామో ఎప్పటికప్పుడు మనం తెలుసుకోవచ్చు అని ప్రజలకు తెలియజేయడం జరిగిందని ప్రజలు ఈ సదావకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీనాయకులు మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మనియార్ ఖలీల్, టీడీపీ నాయకులు బోయ రామకృష?, గోవిందా నాయుడు, సి మహబూబ్ బాషా, మాజీ కౌన్సిలర్ కరీముల్లా, రవి కుమార్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఓర్వకల్లులో శనగ విత్తనాల పంపిణీ: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం - ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరితారెడ్డి స్పష్టం చేశారు. ఓర్వకల్లు మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన "రాయితీపై శనగ విత్తనాల పంపిణీ" కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే చరితారెడ్డి మాట్లాడుతూ, రైతులు అధిక దిగుబడులు సాధించేలా ప్రోత్సహించడానికి, పెట్టుబడి భారాన్ని తగ్గించడానికి కూటమి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఇందులో భాగంగానే శనగ పంట సాగును పెంచేందుకు రాయితీపై విత్తనాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆమె ఆకాంక్షించారు.

**ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:** సుధాకరయ్య (ఎంపీడీఓ) - పాలకోలను సుధాకర్ రెడ్డి (సింగిల్ విండో ప్రెసిడెంట్) జి. నాగముని (స్టేట్ ఎడ్యుకేషన్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్) గోవింద్ రెడ్డి (మండల అధ్యక్షుడు) బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి (వాణిజ్య విభాగం అధ్యక్షుడు) మధుమతి (వ్యవసాయ అధికారిణి) వీరితో పాటు పలువురు నాయకులు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## భారతీయుల ఇళ్లల్లో బంగారం ధగధగలు...

భారతీయ కుటుంబాల ఆర్థిక శక్తికి బంగారం ఎంతటి కీలకమో ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ మోర్గాన్ స్టాన్లీ విడుదల చేసిన తాజా నివేదిక స్పష్టం చేసింది. దేశంలోని ఇళ్లలో ఉన్న పసిడి నిల్వల విలువ ఏకంగా 3.8 ట్రిలియన్ డాలర్లని, ఇది దేశ స్థూల జాతీయోత్పత్తిలో (జీడీపీ) 88.8 శాతానికి సమానమని ఈ నివేదిక అంచనా వేసింది. ప్రస్తుతం బంగారం ధరలు ఆల్-టైమ్ గరిష్ఠ స్థాయికి చేరడంతో, కుటుంబాల సంపదపై ఇది సానుకూల ప్రభావం చూపుతోందని శుక్రవారం విడుదల చేసిన ఈ నివేదికలో పేర్కొంది.

# తెలుగుగంగ కాలువకు గండి..!

### నిర్లక్ష్యం వీడని నీటిపారుదలశాఖ మండిపడ్డ సీపీఐ ఏరియా కార్య దర్శి పిడుగు మస్తాన్

**కలసపాడు అక్టోబర్ 10 (పల్లె వెలుగు )** తెలుగుగంగ ప్రాజెక్టు అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులకు ఆరు గాలం సాగునీరు అందించాల్సిన కాలువకు గండిపడి నీళ్లు వ ృధా పోతున్నాయని సీపీఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్.కలసపా డు మండల కార్యదర్శి గుడిమే సునీల్ కుమార్ లు మండిపడ్డారు. కడపజిల్లా కలసపాడు.మండలం తెల్లపాడు దగ్గరలోనితెలుగుగంగ ప్రాజెక్టు ఎడమ కాలువకు పడిన గండి ని సీపీఐ బ ృందం పరిశీలించా రు.ఈసందరరేగా వారు మాట్లాడు తూ రెండు నెలల క్రితంఎడమకాలు వకుగండిపడిప్రమాదకరంగామారిం దన్నారు..గత రెండు నెలల క్రితం ఎడమ కాలువకు నీళ్లు వదలడంతో కట్టకు పడిన గండి బయటపడింద న్నారు.అప్పుడే శాశ్వత పరిష్కారం నీటిపారుదలశాఖఅధికారులుచేయకుండా సిమెంట్ లైనింగ్ కుపూత పూసి,పైనగండి కనిపించకుండామట్టితో కప్పి మమా అనిపించారు. ఎప్పటికప్పుడుపర్యవేక్షణ ఇంజినీరింగ్ అధికారులుచేసి కట్టపై ఉన్న ముళ్ల పొదలు తొలగించిఉంటేనేడు ఈపరిస్థితి వచ్చేదికాదన్నారు. అధి కారులు నిర్లక్ష్యం వహించడం తోనే ఈగండ్లుపడటానికి కారణంఅయ్యిం దన్నారు.ఎడమకాలువ ద్వారా 30 చెరువుల కు సాగు నీరు అందించా ల్సి ఉంది.ఇలా గండి పడి ప్రమాదక రంగా మారడంతో రైతుల్లో భయాం దోళన మొదలైందన్నారు.ఎక్కడకట్ట తెగిపొలాలు ఎందుకు పనికి రాకుం డానాశనం చేస్తుందోనని భయపడి పోతున్నారన్నారు. కళ్లెదుటేనీళ్లుఉన్నా వినియోగించుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. సిమెంట్ వాల్ కు ఏర్పడిన నెర్రెలకు సిమెంట్ పూత లుపూసిమమాఅనిపించకుండాఅప్పుడే.శాశ్వత పరిష్కారం చేసిఉంటే ఈసమస్య వచ్చేదికాదన్నారు.ఇప్ప టికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి తాత్కాలిక పరిష్కారం కాకుండా శాశ్వత పరిష్కారం చేయాలని వారు కోరారు.



## అపుస్మా బెస్ట్ టీచర్స్ అవార్డు అందుకున్నా శ్రీ గురురాజా పాఠశాల ఉపాధ్యాయుడు, కోఆర్డినేటర్ వీరయ్య.



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** బెస్ట్ టీచర్స్ అవార్డు అందుకున్నా శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఉపాధ్యాయుడు, కోఆర్డినేటర్ వీరయ్య ఆంధ్రప్రదేశ్ ప్రవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (అపుస్మా) వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అపుస్మా బెస్ట్ టీచర్స్ అవార్డును నంద్యాల పట్టణంలోని ఎన్జీవో కాలనీ శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఉపాధ్యాయుడు, కోఆర్డినేటర్ వీరయ్య అందుకున్నారు. పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, అపుస్మా చైర్మన్ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి అపుస్మా నంద్యాల జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందరరేగా విద్యార్థులకు ఉత్తమ బోధన అందించిన ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారిని ఘనంగా సత్కరించారు. విద్యార్థుల కోసం అహర్నిశలు శ్రమించి వారి ఉన్నతికి క ృషి చేస్తున్న ఉపాధ్యాయుడు వీరయ్యను ఘనంగా సన్మానించారు. వీరయ్యకు అపుస్మా బెస్ట్ టీచర్స్ అవార్డు లోగోను, మేమేంటోతో సన్మానించారు. బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్న వీరయ్యను శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి ఉపాధ్యాయ బ ృందం ప్రత్యేకంగా అభినందించారు.

## ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నంద్యాల వారి ఆధ్వర్యంలో బాల అకాడమీలో అత్యంత సందేశాత్మకంగా సాగిన అంతర్జాతీయ బాలిక దినోత్సవం.





**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** బాలికలు– కేవలం కుటుంబ గౌరవమే కాదు సమాజ ప్రగతికి మూల స్తంభాలని, వారికి సమాన హక్కులు అవకాశాలు కల్పించడం మన అందరి బాధ్యత అంటూ సందేశాత్మకంగా అంతర్జాతీయ బాలిక దినోత్సవ కార్యక్రమం ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నంద్యాల వారి ఆధ్వర్యంలో బాల అకాడమీలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నంద్యాల ప్రెసిడెంట్ ఏం. నాగ మల్లేశ్వరి , మహిళా సభ్యులైన సుశీల ,నిర్మల , సుధా , సౌజన్య అతిధులుగా పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.మాధవి లత మాట్లాడుతూ బాలిక బలహీనురాలు కాదు.బాలిక విద్యావంతురాలు అయితే సమాజం విద్యావంతం అవుతుందని, మనందరికీ మొదటి గురువు అమ్మ.అమ్మను,ప్రతి అమ్మాయిని గౌరవించాలని వారి కలలను నెరవేర్చడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం వహించాలని సందేశం ఇచ్చారు. ప్రతి బాలికను ప్రోత్సహిస్తే ఆమె ఆకాశమే హద్దుగా ఎదగగలదని అందరికీ ఆదర్శంగా నిలవగలదని ఇన్నర్ వీల్ సభ్యులు విద్యార్థులకు చక్కని సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాల అకాడమీలో ఏడవ తరగతి చదువుతున్న జి. ప్రణీతకు ప్రోత్సాహక బహుమతి అందించారు. బాలికలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఉపన్యాసాలు ,న ృత్యాలు చేశారు. బాలికలందరూ డాక్టర్లు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు, సైనికురాలు, మిస్ ఇండియా వేషధారణలతో వచ్చి ర్యాంపు వాక్ ప్రదర్శనలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు.




## వాణిజ్య విభాగం రాష్ట్ర జనరల్ సెక్రటరీగా నియమితుడైన రామ్మోహన్ రెడ్డిని ఘనంగా సత్కరించిన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి



**పోరుమామిళ్ల అక్టోబర్ 10 ( పల్లె వెలుగు)** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మే రెడ్డి రామ్మోహన్ రెడ్డి రాష్ట్ర వాణిజ్య విభాగ జనరల్ సెక్రటరీగా నియమితుడయ్యాడు. ఈ సందరరేగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి స్వయంగా పూలమాల వేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు.

**తదనంతరం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ** "ఈ బాధ్యత నాకు లభించడం ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ప్రోత్సాహం వల్లే సాధ్యమైంది. ఆయనకు నా హ ృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు మరింత బలోపేతం చేయడానికి క ృషి చేస్తాను. పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సేవే నా లక్ష్యం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాశినాయన మండలం జడ్పిటిసి సత్యనారాయణ రెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్లు సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి, పార్టీ ముఖ్యనేతలు, కార్యకర్తలు పాల్గొని రామ్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రధాని పర్యటన ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి.. రాష్ట్ర మంత్రి టి.జి భరత్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రధాని నరేంద్రమోడీ కర్నూలు జిల్లా పర్యటనకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. నన్నూరు టోల్ ప్లాజా సమీపంలోని రాగమయూరి వద్ద జరుగుతున్న ఏర్పాట్లను ప్రధాని ప్రోగ్రాం స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ వీర పాండియన్తో కలిసి మంత్రి పరిశీలించారు. ముందుగా స్టేజీ వద్ద జరుగుతున్న పనుల వివరాలు తెలుసుకున్నారు. అనంతరం గ్యాలరీ నిర్మాణ పనులను పరిశీలించారు. ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ జరుగుతున్న పనుల వివరాలు వెల్లడించారు. హెలిప్యాడ్, వీవీఐపీ రోడ్లు, వీవీఐపీ పార్కింగ్ పనులు, పబ్లిక్ వచ్చేందుకు రోడ్లు, వాహనాల పార్కింగ్ పనుల పురోగతిని తెలుసుకున్నారు. నిర్దేశించిన గడువు కన్నా ముందే పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. అనంతరం ఈ కార్యక్రమం కోసం ప్రత్యేకంగా విధులు కేటాయించిన ఐఏఎస్ అధికారులతో మంత్రి మాట్లాడారు.



## వెదురు సేకరణ తిరిగి పునరుద్ధరించాలి.....కాంట్రాక్టర్ రమేష్.



**రుద్రవరం.పల్లె వెలుగు :** రుద్రవరం మండల కేంద్రంలోని అటవీ క్షేత్ర అధికారి కార్యాలయం వెదుర్ల డిపో ఎదురుగా మరియు అటవీ సమీపాన గల గిరిజనుల వాడ హరినగరంలో శుక్రవారం వెదురు సేకరణ కూలీలతో సమావేశం నిర్వహించినట్లు కాంట్రాక్టర్ పోలా రమేష్ తెలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గత 35 సంవత్సరాల నుండి ప్రభుత్వ నిబంధనలతో అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఏటా వెదురు సేకరణ చేయాలని వెదురు సేకరణ కాంట్రాక్టర్లకు పిలుపు ఇచ్చేవారన్నారు. కానీ గత మూడు సంవత్సరాల నుండి వెదురు సేకరణ నిలిపివేశారన్నారు. దీంతో మండలంలోని 20 గ్రామాల ప్రజలు దాదాపు 2000వేల మంది కూలీలు పనులు లేక కూలి పనికి వెళ్లాలంటే అన్ని పనులకు ఈ టెక్నాలజీ యుగంలో యంత్రాలు పనులు చేస్తున్నాయని చేయడానికి పనులు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా రుద్రవరం అటవీ రేంజ్ పరిధిలో చిల్లమానుపెంట, గొర్రె గుంత, మామిడి మాను చెలిమె, అహోబిలం అనుపేరు గల వెదురు కూపులు వందల హెక్టార్లలో వ్యాపించి ఉన్నాయన్నారు. ఈ వెదురు సేకరణకు ప్రతి ఏటా టెండర్లు పెట్టి టెండర్ పాడుకున్న వారికి అటవీశాఖ ఆధ్వర్యంలో సంబంధిత కాంట్రాక్టర్లకు అప్పచెప్పి సేకరించిన వెదురులను అటవీ శాఖ కార్యాలయం డిపోలో లాట్లుగా పేర్చి వేలం వేసేవారని వేలం ద్వారా వచ్చిన పైకమును చలానా రూపంలో సంవత్సరానికి ప్రభుత్వ ఖజానాకు దాదాపు 3కోట్ల రూపాయల ఆదాయం ప్రభుత్వ ఖజానాకు పంపేవారమని. ఇప్పుడు వన్యప్రాణి చట్టం ద్వారా కారిడార్ చేసి వెదుర్ల సేకరణ నిలిపివేసి వెదురు సేకరణ కూలీలకు అన్యాయం చేశారని వాపోయారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ఇప్పటికైనా స్పందించి ఆళ్లగడ్డ నియోజకవర్గం రుద్రవరం అటవీ రేంజి లో తిరిగి వెదురు సేకరణ పునరుద్దించాలని వేల కుటుంబాల ఆర్తనాధాలను ద ృష్టిలో పెట్టుకొని తమ కుటుంబాలలో వెలుగు నింపాలని కోరుకుంటున్నామని వెదుర్ల కాంట్రాక్టర్ పోలా రమేష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వెదురు సేకరణ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## డ్రోన్ ద్వారా పిచికారి చేస్తే తక్కువ ఖర్చు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 10 :** వాతావరణ పరిస్థితులు పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టడానికి అనుకూలంగా ఉన్నందున రైతులు వ్యవసాయ డ్రోన్ ద్వారా మందులు పిచికారీ చేసుకోవాలని వ్యవసాయ అధికారి పవన్ కుమార్ సూచించారు. సోమయాజులపల్లి గ్రామంలో ఖరీఫ్ 2025 పంట నమోదు పూర్తయిన రికార్డులను మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ సూపర్ చెక్ నిర్వహించారు. రోడ్ల సాయంతో పిచికారి చేస్తే పంట మొత్తం ఒకే స్థాయిలో పిచికారి చేయవచ్చునని అన్నారు ఒక డ్రం రసాయనాలు పంటపై పిచికారి చేస్తే 300 నుండి 400 రూపాయలు చొప్పున చెల్లించాల్సి ఉంటుంది కావున రైతులు ద్వారా సస్యరక్షణ మందులు పిచికారి చేసుకొని సమయాన్ని నీటిని ఖర్చును ఆదా చేసుకోవాలని ఏవో కోరారు.

**ప్రధానమంత్రి ధన్ –ధాన్య యోజన ప్రారంభం** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి యోజన మరియు పప్పు ధాన్యాలతో స్వావలం మన మిషన్ ను ఈ శనివారం ప్రారంభించనున్నారని ఏవో తెలిపారు. ప్రధానమంత్రి ధాన్య క ృషి యోజన కింద దేశవ్యాప్తంగా వంద తక్కువ ఉత్పాదకత కలిగిన జిల్లాలు సమగ్ర వ్యవసాయ అభివ ృద్ధిని పొందుతాయని ఇది రైతుల ఆదాయాన్ని గణనీయంగా పెంచే లక్ష్యంతో ప్రతి పొలానికి నీటిపారుదల సౌకర్యాలు నిర్ధారించడం, పంట వైవిధ్యతను ప్రోత్సహించడం, క్రెడిట్ మరియు నిలువ మౌలిక సదుపాయాలను సులభంగా అందుబాటులోకి తీసుకొని రావడమే ఈ పథకం లక్ష్యమని ఏవో తెలిపారు. పప్పు ధాన్యాల స్వావాలంబాన మిషన్లో కంది మినిమమ్ మరియు మసూర్ వంటి ప్రధాన పప్పు ధాన్యాలు ఉత్పత్తిని పెంపొందించేందుకు పథకం ఉపయోగపడుతుందని ఏదో తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు రైతులు రమేష్ సుధాకర్ బాబు పలువురు పాల్గొన్నారు.

# గోపవరం ఫీల్డ్ అసిస్టెంట్ తొలగింపు.

**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం గోపవరం గ్రామంలో జాతీయ ఉపాధిహామి పథకం ఫీల్డ్ అసిస్టెంట్ సుబ్బరాయుడును విధుల నుంచి తొలగించినట్లు మండల ఏపీవో మల్లికార్జున తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. సుబ్బరాయుడు తన విధుల్లో అంగన్వాడి కార్యకర్త, వీఆర్ఎ, మహానంది దేవస్థానంలో పనిచేసే వ్యక్తుల పేర్లమీద పనులు చేసినట్లు మస్టర్లు వేశారన్నారు. ఈ విషయంపై జిల్లా డ్వామా పీడీ సుబ్బనారాయణకు అందిన ఫిర్యాదుల ఆధారంగా నంద్యాల క్లస్టర్ ఏపీడీ సాంబశివరావు విచారణ పట్టారన్నారు. విచారణలో అవినీతికి పాల్పడినట్లు నిర్ధారణ రావడంతో విధుల నుండి తొలగించామని తెలిపారు.

# డిపో మేనేజర్ ను సస్పెండ్ చేయాలి...

**కోసిగి, అక్టోబర్ – 10 (పల్లెవెలుగు):** మండల కేంద్రంలో ఎమ్మిగనూరు డిపో మేనేజర్ ను సస్పెండ్ చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దున్నపోతుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందరరేగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు యస్.ఈరేష్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు వయా పల్లెపాడు, చింతకుంట, కోసిగి విద్యార్థులకు బస్సులు లేక పోవడంతో అర్ధరాత్రి కాలినడకన తమ ఊరికి వెళుతున్నారని అన్నారు. డిపో అధికారికి విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు. బస్సు ఏర్పాటు చేయాలని జూలై నెల 26వ తేదీ ఎమ్మిగనూరు డిపో కార్యాలయంలో మేనేజర్ కి వినతిపత్రం ఇచ్చాము. రెండు రోజుల్లోనే బస్సు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కానీ రోజులు గడుస్తున్న పట్టించుకోవడంలేదని అన్నారు. పల్లెపాడు, చింతకుంట, మహిళ విద్యార్థులు పూర్తిగా విద్యకు దూరమయ్యారు కారణం డిపో మేనేజర్ రవాణా సౌకర్యం కల్పించకపోవడమేనని వారు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు, మునేప్ప, రామచంద్ర, ఈరన్న, శివయ్య, దేవయ్య, దేవేంద్ర, వీరేంద్ర, క ృష?మూర్తి, సూరి, మల్లేష్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# దర్జాగా దున్నేసి.. కంచె వేసి..!






## అధికారపార్టీ నాయకుల అండ దండలతో భూ"దందా"

## 40 ఎకరాల ప్రభుత్వభూమి కబ్జాకు యత్నం

## కబ్జా కోరల్లో గొల్లపల్లె గ్రామపాలం

## నిద్రావస్థలో రెవెన్యూ అధికారగణం

**ఒంటిమిట్ట అక్టోబర్ 10 పల్లెవెలుగు ప్రతినిధి:** ప్రభుత్వం మారినా.. పాలనా తీరులో పలు మార్పులు తీసుకొచ్చినా.. ఉన్నతస్థాయి అధికారులు కానారేన్స్ పెట్టి చీవాట్లు పెట్టినా.. మండలస్థాయి అధికారులలో ఎలాంటి మార్పు కనపడటం లేదు. ఎక్కడో ఓచోట ఏదో ఒక సందరరేలో అధికారపార్టీ నాయకుల ఎరలో చిక్కుకొని.. వారు ఆడిందే ఆట పాడిందే పాటగా అడుగుమడుగు లొత్తుతూ.. మామూళ్ల మత్తులో మునిగితేలుతూ.. రెవెన్యూ వ్యవస్థకే కళంకం తెచ్చిపెడుతున్నారు.. వీరి స్వార్థపాలన మూలంగా రెవెన్యూ వ్యవస్థకు గడ్డు రోజులు దాపరిస్తూనే వస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా వీరి నిస్పృహ నిస్సహాయత కారణంగా వందలాది ఎకరాల ప్రభుత్వభూమి భూబకాసురుల గుప్పెట్లోకి వెళ్లిపోయింది. కోట్లాది రూపాయలు ప్రభుత్వ ఖజానాకు గండిపడింది. ఈ తతంగం పలుమార్లు పత్రికల్లో కథనాలు కథనాలుగా ప్రచురించినా ప్రయోజనం శూన్యం. భూకబ్జా విషయమై ఉన్నతాధికారులు నివేదిక కోరితే.. మండలస్థాయి అధికారులు తమకు ఏమీ తెలియదన్నట్లు హుటాహుటిన స్పందించి కబ్జాకు గురైన స్థలంలో ఇది "ప్రభుత్వభూమి" అని ఒక బోర్డు పెట్టి.. ఎవరైనా ఆక్రమణ చేయాలని చూస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేసి ఉన్నతాధికారులకు ఒక నివేదిక పంపిస్తారు. తిరిగి ఆ స్థలం వైపు కన్నెత్తి కూడా చూడరు. అంతే సంగతులు చిత్తగించవలెను అన్న చందంగా అనుకున్నది అనుకున్నట్లుగా అక్రమార్కులు అధికారులకు అంతో ఇంతో ముట్టజెప్పి ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జా చేసిన సందరాలేు ఎన్నో.. స్థానిక రెవెన్యూ అధికారుల సహాయంతో దందాకోరులు తాము కబ్జా చేసిన ప్రభుత్వ భూమిని తమకు పిత్రార్జితం ద్వారా సంక్రమించినట్లు రెవెన్యూ రికార్డుల్లో పొందుపరచుకోవడం విశేషం. కడప జిల్లాలోని ఒంటిమిట్ట మండలంలో ఇలా వందలాది ఎకరాల ప్రభుత్వ భూమిని పిత్రార్జితం వారసత్వం పేరుతో రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయించి పట్టాదారు పాసుపుస్తకాలు పొంది దర్జాగా ప్రభుత్వభూమిని సాగు చేసుకుంటున్నారు. ఏడాది క్రితం మండల రెవెన్యూ కార్యాలయానికి కూతవేటు దూరంలో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి దొంగ డి.పారాలు పుట్టించి ఏకంగా ఇల్లు నిర్మించి అమ్మకాలు చేపట్టడం.. ఈ విషయం పత్రికల్లో వచ్చినా స్థానిక రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంలో కబ్జాకోరులు అధికారాన్ని అడ్డబెట్టుకొని రెవెన్యూ సిబ్బందికి చేయి తడిపి లక్షలాది రూపాయలు వెనకేసుకున్నారు. ఈ వార్త మండల వ్యాప్తంగా దావాలంగా వ్యాపించింది. నేటికీ ఆ స్థలం వైపు కన్నెత్తి చూసిన సంబంధిత అధికారి ఏ ఒక్కరూ లేకపోవడం చెప్పుకోదగ్గ అంశం. ఇలా ముందుగా కబ్జా చేయడం.. ఆపై పత్రికల్లో రావడం.. అది చూసి అధికారులు నామమాత్రంగా స్పందించడం.. తిరిగి అదే స్థలం కబ్జాకోరుల చేతుల్లోకి వెళ్లిపోవడం సరామాములైంది. ఒక ప్రణాళిక ప్రకారం ఈ తంతు నిత్యం మండలంలో ఏదో ఒక మూల జరుగుతోంది. ఈ వ్యవహారంలో అధికారులు అడుగులు మొత్తడంతో కబ్జాకోరుల ఆటకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. నేడు ఒంటిమిట్ట మండలంలోని గొల్లపల్లె గ్రామపాలంలోని 40 ఎకరాల ప్రభుత్వభూమిని కాజేసేందుకు కొందరు నాయకులు యత్నించిన విషయం వెలుగులోకి రావడం ఇందుకు తార్కాణం.

**దర్జాగా దున్నేసి...** ఒంటిమిట్ట మండలంలోని గొల్లపల్లి గ్రామ పొలం సర్వే నెంబర్ 78 లోని ప్రభుత్వ భూమిని రోజుల తరబడి దర్జాగా దున్నేసి.. దాదాపు 40 ఎకరాలు డోజరుతో చదును చేసి.. ఆపై ప్రభుత్వభూమి చుట్టూ సిమెంట్ పిల్లర్లు వేసి వాటికి ముళ్ళతంతి కూడా తీసి కొందరు నాయకులు ప్రభుత్వ భూమి కబ్జాకు యత్నించిన విధానం రెవెన్యూ అధికారుల చేతకానితనానికి పరాకాష్టగా నిలుస్తోంది. ఈ తతంగం అంతా రెవెన్యూ అధికారులకు తెలిసి జరిగిందా.. ఒకవేళ తెలిస్తే ఎందుకు ముందుగా చర్యలు తీసుకోలేదు.. ఎవరో గిట్టని వారు చెబితే అప్పుడు అధికారులు స్పందించిన తీరుపట్ల పలు సందేహాలు వెలువడుతున్నాయి. అక్రమార్కులు అధికారుల చేయి తడిపి కబ్జాకు యత్నించారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీని వెనుక అధికార పార్టీ నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నట్లు సమాచారం. గతంలో రెవెన్యూ అధికారులు సాగించిన లీలలు చూస్తే ఈ ప్రభుత్వభూమి కూడా అదే తరహాలో కబ్జాకు గురవుతుందని, ఇదే భూమిని పిత్రార్జితంగానో వారసత్వంగానో వారికి సంక్రమించినట్లు రెవెన్యూ రికార్డులలో సరిచేసుకొని కబ్జాకోరులు దర్జాగా దున్నేసుకుంటారని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మండలంలో ప్రభుత్వ ప్రభుత్వభూమి అన్యాక్రాంతం కాకుండా తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.

**ఆలశ్యంగా....** ఆలశ్యంగా మేల్కొన్న మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి తన సిబ్బందితో గొల్లపల్లి గ్రామానికి చేరుకొని గొల్లపల్లి గ్రామపొలం సర్వే నెంబర్ 78 లో భూబకాసురులు ప్రభుత్వభూమిని కబ్జా చేసి చుట్టూ వేసిన ముళ్లకంచెను తొలగించి హెచ్చరికలు జారీ చేయడం కొసమెరుపు.



## నరసాపురంలో మండల స్థాయి ఎస్ జి ఎఫ్ ఆటల పోటీలు.....



**రుద్రవరం.పల్లె వెలుగు :** మండలస్థాయి ఎస్ జి ఎఫ్ ఆటల పోటీలు 2025 -26 సంవత్సరం కు గాను నరసాపురం జెడ్పిహెచ్ ఉన్నత పాఠశాల లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారులు వీరరాఘవయ్య ,లక్ష్మి అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయుని రాజ్యలక్ష్మి, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సంగేపు నాగేశ్వరావు , జడ్పీహెచ్ఎస్ రుద్రవరం ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ ఆధ్వర్యంలో మండల ఎస్ జి ఎఫ్ కోఆర్డినేటర్ ధర్మరాజు, ఏపీ మోడల్ స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసులు, ఎర్రగుడిదిన్నె ఫిజికల్ డైరెక్టర్ దాసు, పరిశీలనలో అండర్ 17 మరియు అండర్ 14 పోటీలు బాల బాలికల విభాగాలుగా కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, చెస్, యోగ, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో నైపుణ్యం కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులను డివిజన్ స్థాయి పోటీలకు గాను ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 350 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



## ఫలించిన సిపిఐ సంతకాల సేకరణ నిధులు మంజూరు......




**రుద్రవరం. పల్లె వెలుగు :** రుద్రవరం నుండి శిరివెళ్ల కు మార్గమధ్యలో ఉన్న ఆర్ అండ్ బి రహదారి పూర్తిగా దెబ్బతిని గుంతల మయంగా మారి ప్రయాణానికి ప్రజలు ఎన్నో అవస్థలు ఇబ్బందులు పడుతున్న దుస్థితి తెలిసిందే. గత ఆగస్టు మాసంలో మండల సిపిఐ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శిరివెళ్ళ నుండి చిన్న కంబలూరు మెట్ట వరకు నూతన రహదారిని ఏర్పాటు చేయాలంటూ సంతకాల సేకరణను చేపట్టారు. ఇందుకుగాను నూతన రహదారిని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం స్పందించి ఒక కోటి 75 లక్షల నిధులను విడుదల చేయడం పై సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి భాస్కర్, మండల కార్యదర్శి బాల నరసింహులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని పెద్దకంబలూరు గ్రామంలో మండల కార్యదర్శి బాల నరసింహుడు ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా శిరివెళ్ళ నుండి చిన్న కంబలూరు మెట్ట వరకు రహదారి గుంతల మయంగా మారి ప్రయాణానికి ప్రజలు ఎన్నో అవస్థలు పడుతూ వచ్చారన్నారు. నూతన రోడ్డు నిర్మాణానికి ప్రజల చేత సంతకాల సేకరణ సిపిఐ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు చేపట్టడం జరిగిందన్నారు. దీనిపై ఆర్ అండ్ బి అధికారులు సరైన సమాధానం ఇవ్వకపోవడంతో లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆళ్లగడ్డ కోర్టులో పిటీషన్ దాఖలు చేయడం జరిగినదన్నారు. దీంతో కలెక్టర్ స్పందించి నూతన రోడ్డు వేసేందుకు ఒక కోటి 75 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగినదన్నారు. ప్రజల సంక్షేమం కోసం శిరివెళ్ల నుండి చిన్న కంబలూరు మెట్ట వరకు నూతన రహదారిని ఏర్పాటు చేసేందుకు సహకరించిన జిల్లా కలెక్టర్ కు , నియోజకవర్గ ఎమ్మెల్యే అఖిలప్రియ లకు సంతకాల సేకరణలో సహకరించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. నూతన రహదారి ఏర్పాటుకై త్వరలోనే టెండర్లను పిలిచి త్వరితగతిన పనులు చేపట్టాలని అధికారులను వారు కోరారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత.



**రుద్రవరం. పల్లె వెలుగు :** నేడు మండలంలోని అన్ని విద్యుత్ సబ్ స్టేషన్ ల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏయి రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ

రుద్రవరం మండల గ్రామ ప్రజలకు మరియు ఆల్ సబ్ స్టేషన్ ఆపరేటర్లకు తెలియజేయడం ఏమనగా 11-10-2025 వ తేదిన రెండవ శనివారం కనుక సబ్ స్టేషన్ మెయింటనెన్స్ కలదు కావున ఉదయం 09-00 గంటల నుండి సాయంత్రం 05-00 గంటల వరకు సప్లై ఉండదు. కావున ప్రజలు సహకరించవలసినదిగా కోరడమైనది. అలాగే త్రీ ఫేస్ సప్లై టైంని కూడా చేంజ్ చేయడం జరిగినది టైం 03-00 టు 09-00 :- 06-00 గంటలు మిగిలిన మూడు గంటల సప్లై షట్ డౌన్ పూర్తి అయిపోయిన తరువాత సప్లై ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. కావున వినియోగదారులు రైతులు గ్రామ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యం



**పాణ్యం,అక్టోబర్ 10, పల్లె వెలుగు:** మండలంలోని తొగర్చేడు గ్రామ శివారు కుందునది బ్రిడ్జి సమీపంలో సాయంకాలం గుర్తుతెలియని పురుషుని శవం లభించింది. విషయం తెలుసుకున్న పాణ్యం ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని శవాన్ని పరిశీలించారు.కొట్టుకు వచ్చిన పురుషుని వయస్సు 35 నుండి 45 సంవత్సరాల మధ్య ఉంటుందని అనుమానిస్తున్నారు. శవం పై నీలం రంగు ఆఫ్ టీ షర్ట్,తెల్లటి బనియన్, నలుపు రంగు ప్యాంట్, శరీరమంతా పాలిపోయి ఉన్నది అని శవాన్ని పోస్టుమార్టం కోసం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.చనిపోయిన వ్యక్తి గురించి ఎవరైనా గుర్తుపడితే 9121101096 ఈ నెంబర్ కు ఫోన్ చేయాలని ఎస్సై తెలిపారు.

## 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' సభకు తరలిరండి:

## పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పిలుపు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కల్లూరు మండల ప్రజలు ఈ నెల 16న నన్నూరు, రాఘమయూరిలో జరగనున్న 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి వచ్చి, విజయవంతం చేయాలని పాణ్యం శాసనసభ్యురాలు (ఎమ్మెల్యే) మరియు అసెంబ్లీ కమిటీ చైర్‌పర్సన్ గౌరు చరితారెడ్డి పిలుపునిచ్చారు. కల్లూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) కార్యాలయంలో నిర్వహించిన 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**ప్రధాని పర్యటనపై ఎమ్మెల్యే ప్రకటన:** ఈ సందరరేగా ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ, ఈ నెల 16వ తేదీన గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన సందరరేగా నన్నూరు, రాఘమయూరిలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. "కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంస్కరణలు, ముఖ్యంగా జీఎస్టీ ద్వారా సామాన్య ప్రజలకు మరియు వ్యాపార వర్గాలకు అందిస్తున్న ప్రయోజనాలను ఈ సభలో వివరించనున్నారు. అంతేకాకుండా, ప్రభుత్వం అందిస్తున్న పొదుపు (సేవింగ్స్) పథకాలపై కూడా ప్రజలకు పూర్తి అవగాహన కల్పించనున్నారు," అని ఆమె పేర్కొన్నారు. ప్రధాని మోదీ పాల్గొనే ఈ చారిత్రాత్మక సభకు నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై, ప్రధాని ప్రసంగాన్ని విని, కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలను తెలుసుకోవాలని శ్రీమతి గౌరు చరితారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు. శీర్షిక (%ఎముఎశ్రీఱఅవ%) కొరకు కొన్ని ఇతర ఆప్షన్లు: నన్నూరు బహిరంగ సభకు భారీగా తరలిరండి: ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి సూపర్ జీఎస్టీ సభను విజయవంతం చేయాలి: కల్లూరులో గౌరు చరితారెడ్డి పిలుపు ప్రధాని మోదీ సభకు ఆహ్వానం: కల్లూరులో గౌరు చరితారెడ్డి

## గ్రామాల్లో ఘనంగా పల్లె పండగ

మండలంలో ఉన్న గ్రామాల్లో ఘనంగా పల్లె పండుగ కార్యక్రమాలు ఎంపీడీవో మేరీ టిడిపి మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్ మాజీ కన్వీనర్ నారపు రెడ్డి లు కలసి పల్లె పండుగ కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం మండలంలోని గుమ్మడాపురం, సింగరాజుపల్లి, శివపురం, గ్రామాలతో పాటు మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఏ పీ ఓ విమలమ్మ ఆధ్వర్యంలో పల్లె పండుగ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మంజూరైన గోకులం షెడ్లకు భూమి పూజ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. మండలంలోని చిన్న గుమ్మడాపురం లో మౌలాలి, సింగరాజు పల్లి లో నక్క జయన్న, శివపురంలో అన్వర్ భాష, లక్ష్మీదేవి, కొత్తపల్లిలో శివకుమార్ లకు మంజూరైన గోకులం షెడ్లకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం

### రిబ్బన్ కట్ చేసి క్రీడా పోటీలు ప్రారంభం

### టీడీపీ ముస్లిం మైనారిటీ నేత బి.సి. ఫిదా హుస్సేన్



**శిరివెళ్ళ :- పల్లె వెలుగు** శిరివెళ్ళ మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖాధికారి నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి పట్టణ తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీ నేత బి.సి. ఫిదా హుస్సేన్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందరరేగా మాజీ జెడ్పీటీసీ యామ గురప్ప , ఎంఈఓ నాగార్జున రెడ్డి లతో కలిసి ఫిదా హుస్సేన్ రిబ్బన్ కట్ చేసి క్రీడా పోటీలకు శ్రీకారం చుట్టారు. అనంతరం విద్యార్థులతో కలిసి కబడ్డీ ఆడి పోటీదారుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందరరేగా బి.సి. ఫిదా హుస్సేన్ మాట్లాడుతూ... క్రీడలతోనే మానసిక ఉల్లాసం , శారీరక దృఢత్వం లభిస్తాయని పేర్కొన్నారు.విద్యార్థులు పాఠశాల పాఠాలతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరించడం ద్వారా మనసు బలపడుతుంది అని పేర్కొన్నారు.క్రీడలు మనలో క్రమశిక్షణ , సహనశీలత , జట్టు భావనలను పెంపొందిస్తాయన్నారు. ప్రతి విద్యార్థి జీవితంలో క్రీడలు తప్పనిసరిగా భాగం కావాలి అని విద్యార్థులను ప్రోత్సహించారు. వివిధ విభాగాలలో కబడ్డీ , వాలీబాల్ , చెస్ , ఖోఖో పోటీలు ఉత్సాహంగా జరిగాయి. విజేతలకు బహుమతులు పంపిణీ చేయనున్నట్లు ఎంఈఓ నాగార్జున రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ సుజల స్రవంతి సురక్షిత త్రాగునీరు

### మండల అధ్యక్షులు కాసిం వలి,,,,,



**నందవరం పల్లె వెలుగు అక్టోబర్ 10** ఎమ్మిగనూరు శాసనసభ్యులు డాక్టర్ బి వి . జయ నాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు నందవరం మండలం ఇబ్రహీంపురం గ్రామంలో ఎన్టీఆర్ సుజల స్రవంతి సురక్షిత తాగునీరు ఏర్పాటు చేశారు కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ కాశీం వలి , రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ చిన్న రాముడు , కో క్లస్టర్ సుధీర్ , నియోజకవర్గ ఐటీడీపీ తాలూకా అధ్యక్షుడు వీరేష్ మాజీ మార్కెట్ డైరెక్టర్ రామకృషా?రెడ్డి , తిప్పారెడ్డి , జనసేన ఎల్లప్ప , శంకరమ్మ , నరసింహుడు , తాయన్న , చంద్రశేఖర్ రెడ్డి , గాలెప్ప ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# రాయలసీమ చరిత్రలో నిలిచిపోయేలా ప్రధాని మోదీ సభ: కూటమి ప్రభుత్వం ఏర్పాట్లు





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు పర్యటనకు ముస్తాబైన సభా ప్రాంగణంబీ జీఎస్టీ సరళీక ృతంపై ప్రధాని కీలక ప్రకటన?కర్నూలు, ఈనెల 16వ తేదీభారత ప్రధాని నరేంద్ర మోదీ కర్నూలు జిల్లా పర్యటన సందరరేగా, సభా ప్రాంగణాన్ని ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం అత్యంత వైభవంగా, సుందరంగా తీర్చిదిద్దుతోంది. రాయలసీమ చరిత్రలోనే ఇంతటి భారీ బహిరంగ సభ గతంలో ఎప్పుడూ జరగలేదని కూటమి నేతలు పేర్కొంటున్నారు.

**త్రిమూర్తుల రాక:** ఈ సభకు భారత ప్రధాని నరేంద్ర మోదీతో పాటు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హాజరవనున్నారు. రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సభకు భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చే అవకాశం ఉంది. సభా ప్రాంగణం అంతా మహారాజుల సభను తలపించేలా అలంకరణలు, ఏర్పాట్లు జరుగుతున్నాయి.మధ్యతరగతికి మేలు: జీఎస్టీ సరళీక ృతంపై ప్రకటన అంచనా ప్రధాని నరేంద్ర మోదీ జీఎస్టీ (వస్తువులు, సేవల పన్ను)ని మరింత సరళీక ృతం చేస్తున్న సందరరేగా ఈ సభలో కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు చేకూర్చే విధంగా, సుమారు 35 రకాల నిత్యావసర వస్తువులపై జీరో శాతం జీఎస్టీని తీసుకురావచ్చనే అంచనాలు ఉన్నాయి. దీనిపై సభ నిర్వాహకులు మాట్లాడుతూ, "జీఎస్టీ సరళీక ృతం ద్వారా నిత్యావసర వస్తువుల ధరలు గణనీయంగా తగ్గుతాయి. ఉదాహరణకు, గతంలో రూ. 175 ఉన్న సన్‌ఫ్లవర్ ఆయిల్ ధర, జీఎస్టీ సంస్కరణల కారణంగా ఇప్పటికే రూ. 132కు తగ్గింది. అదే విధంగా జీరో శాతం జీఎస్టీ అమలులోకి వస్తే, మధ్యతరగతి ప్రజలపై భారం మరింత తగ్గుతుంది," అని వివరించారు. కర్నూలుకు ప్రధాని అందించిన నిధులు, అభివృద్ధిగత 12 సంవత్సరాలలో ప్రధాని నరేంద్ర మోదీ చొరవతో కర్నూలు జిల్లాకు అనేక నిధులు, అభివ ృద్ధి కార్యక్రమాలు మంజూరయ్యాయని కూటమి నేతలు గుర్తు చేశారు. ఎయిర్‌పోర్ట్ అభివ ృద్ధి: ఓర్వకల్లు పినాపురం గ్రామంలో గల ఎయిర్‌పోర్ట్ అభివ ృద్ధికి, డి.ఆర్.డి.ఏ. (%ణ=ణూ%) ఏసీల నిర్మాణానికి, నంబర్ వన్ గ్రీన్ సోలార్ కేంద్రాల ఏర్పాటుకు నిధులు మంజూరయ్యాయి. రైల్వే అభివృద్ధి: కర్నూలు జిల్లాలో సుందరమైన రైల్వే స్టేషన్ నిర్మాణం, అలాగే దూపాడు నుంచి నంద్యాల రైల్వే లైన్ కోసం ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగింది. పారిశ్రామిక అభివృద్ధి: రాయలసీమలోనే అతిపెద్ద కార్ల పరిశ్రమ అయిన కియా పరిశ్రమ ఏర్పాటులో ప్రధాని పాత్ర చారిత్రాత్మకమైనది.

**కూటమి ప్రభుత్వ విజయం:** రాయలసీమకు ఈ విధంగా అనేక నిధులు మంజూరు చేయడంలో ప్రధాని నరేంద్ర మోదీ చొరవ, ఆయనకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారికి మధ్య ఉన్న సత్సంబంధాలు కీలకమని, ఇది కూటమి ప్రభుత్వం విజయంగా అభివరి?ంచవచ్చని నేతలు స్పష్టం చేశారు.కావున, చారిత్రాత్మకమైన ఈ సభకు జిల్లా ప్రజలు, కార్యకర్తలు అందరూ తరలి వచ్చి విజయవంతం చేయాలని కూటమి ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తోంది. ఈ కార్యక్రమంలో చామకూరు వీరప్ప, రవితేజ, నాగేంద్రుడు, మధుసూదన్, మల్లికార్జున బిజెపి నాయకులు పాల్గొన్నారు

# విద్యుత్ సరఫరా లో అంతరాయం

### ఆదోని విద్యుత్ శాఖ అధికారి పురుషోత్తం.

**ఆదోని పల్లె వెలుగు అక్టోబర్ 10** 11/10/2025 అనగా రేపు 2వ శనివారం న 132/33 సబ్-స్టేషన్లు, విద్యుత్ లైన్లు మరియు ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణ కార్యకలాపాలు షెడ్యూల్ చేయబడ్డాయి. అందువల్ల, ఆదోని పట్టణం మరియు చుట్టుపక్కల గ్రామాలలో ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదు.కావున ఆదోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల వినియోగదారులందరూ సహకరించాలని కోరుతున్నారు. ఏదైనా అసౌకర్యం కలిగితే చాలా చింతిస్తున్నాము.

# గ్రామాల్లో ఘనంగా పల్లె పండగ



**కొత్తపల్లి,10,అక్టోబర్, పల్లె వెలుగు,** కొత్తపల్లి మండలంలో ఉన్న గ్రామాల్లో ఘనంగా పల్లె పండుగ కార్యక్రమాలు ఎంపీడీవో మేరీ టిడిపి మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్ మాజీ కన్వీనర్ నారపు రెడ్డి లు కలసి పల్లె పండుగ కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం మండలంలోని గుమ్మడాపురం, సింగరాజుపల్లి, శివపురం, గ్రామాలతో పాటు మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఏ పీ ఓ విమలమ్మ ఆధ్వర్యంలో పల్లె పండుగ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మంజూరైన గోకులం షెడ్లకు భూమి పూజ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. మండలంలోని చిన్న గుమ్మడాపురం లో మౌలాలి, సింగరాజు పల్లి లో నక్క జయన్న, శివపురంలో అన్వర్ భాష, లక్ష్మీదేవి, కొత్తపల్లిలో శివకుమార్ లకు మంజూరైన గోకులం షెడ్లకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. గోకులం షెడ్ల ద్వారా గ్రామాల్లో ఉన్న పశువులకు గోవులకు రక్షణగా ఉండేందుకు గోకులం షెడ్లు ఉపయోగపడతాయి అన్నారు. మండలంలో గోకులం షెడ్లు మంజూరైన ప్రతి లబ్ధిదారుడు గోకులం షెడ్ నిర్మాణాలు చేపట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్ మాజీ మండల కన్వీనర్ జడ్డు వెంకటరెడ్డి మాజీ సర్పంచ్ బుచ్చిరెడ్డి టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీరాములు కో క్లస్టర్ అమర్నాథ్ యాదవ్ టిడిపి నాయకులు రామిరెడ్డి నాగేశ్వర గౌడ్ పలు శాఖల అధికారులు పలువురు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**ఆదోని పల్లె వెలుగు అక్టోబర్ 10** ఆదోని పట్టణం లోని బి వి ఆర్ కాలనీకి చెందిన లస్కర్ తిరుపాల్ రోడ్డు ప్రమాదంలో మ ృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు మేరకు అతను తన భార్య సుమలత, కుమారుడు విక్రాంత్ తేజతో కలిసి కోటికల్ సమీపంలోని నందన వనం పార్కుకు వెళ్లారు. తిరిగి ఆదోని పట్టణానికి వస్తుండగా వెనక నుండి వచ్చిన లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో తిరుపాల్ అక్కడికక్కడే మ ృతి చెందాడు కుమారుడు విక్రాంత్ తేజకు తీవ్ర గాయాలు అయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## పచ్చళ్ళు తయారీ కేంద్రాన్ని పరిశీలించిన..

## పరిశ్రమల అధికారి శివ ప్రసాద్




**జూపాడుబంగ్లా అక్టోబర్: 10:** మండల కేంద్రంలోని జంగాలపేట కమ్యూనిటీ హాల్ సెంటర్ లో నెలరోజుల నుంచి జరుగుతున్న పచ్చళ్ళు తయారీ పికిల్స్ తయారీ సెంటర్ ను పరిశ్రమల అధికారిశివప్రసాద్ సందర్శించడం జరిగింది. శివ ప్రసాద్ చేతులమీదుగా పచ్చళ్ళ తయారీ మెటీరియల్ బుక్స్ ఇవ్వడం నెల రోజులు పాటు శిక్షణ కాలంలో నేర్చుకున్న వాటిని ఒక బుక్కు రూపంలో ముద్రించి ఇవ్వడం జరిగిందన్నారు. ఉద్యమ రిజిస్ట్రేషన్ చేయడం పీఎంఈజీపి పథకాన్ని గురించి తెలియజేశారు.చిన్న వ్యాపారంలో చేస్తూ ఎదగాలని మీకు లోన్స్ రూపంలో మీకు తోడుపాటు అందిస్తామని తెలిపారు. పచ్చళ్ళ తయారీలో మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఇంచార్జ్ గోపాల్, శిక్షణ పొందే మహిళలు పాల్గొన్నారు.

# బీసీలకు ఇచ్చిన హామీ పై కట్టుబడి ఉన్న కాంగ్రెస్

### - బీసీ ద్రోహులుగా మిగిలిపోయిన బీజేపీ,బీఆర్ఎస్

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి



**భూపాలపల్లి అక్టోబర్ 10 పల్లె వెలుగు ప్రతినిధి:** న్యాయస్థానాల నుండి ఎలాంటి స్పందన ఉన్నా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ఇచ్చిన హామీపై కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శుక్రవారం శాయంపేట మండలంలోని కొప్పుల జోగంపల్లి పెద్ద కొడెపాక గోవిందపూర్ హుస్సేన్ పల్లి,పత్తిపాక గ్రామాలలో ముఖ్య కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. ఈ క్రమంలో కేంద్రం ఓటు చోరికి పాల్పడుతుందని ప్రజల సంతకాలను సేకరించారు. ఈ సందరరేగా ఆయా గ్రామాలలో బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ శాస్త్రీయంగా కులగణన చేసి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, శాసనసభలో బిల్లు పాస్ చేయించి గవర్నర్, రాష్ట్రపతికి పంపిస్తే బిజెపి అడ్డుకుందని ఆరోపించారు. అలాగే 2019 స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల రిజర్వేషన్లను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం 50 శాతం మించకుండా కుదించిందని అన్నారు. ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ కులగనన చేసి రిజర్వేషన్లు పెంచాల్సి ఉండగా ఎందుకు పెంచలేదో బీసీలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బిజెపి, బీఆర్ఎస్ లు బీసీల వ్యతిరేక పార్టీలుగా మిగిలిపోయాయని అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ఓటు చోరీ చేస్తుందని, ఓటు చోరి ఆపాలంటూ రాహుల్ గాంధీ చేస్తున్న ఓటు చోరీ పోరాటానికిమద్దతుగా ప్రజల వద్ద సంతకాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి మారేపల్లి రవీందర్ చిందం రవి, చిట్టి రెడ్డి రాజిరెడ్డి డిటి రెడ్డి సామల మధుసూదన్ నిమ్మల రమేష్ వైనాల కుమారస్వామి హైదర్ కుమారస్వామి వెంకట్ రాజిరెడ్డి ఏరుకొండ శంకర్ కొమ్ముల సదానందం పైడి బిక్షపతి భద్రయ్య నరేష్ రెడ్డి నాయకులుతదితరులు పాల్గొన్నారు.

# జాప్యం లేకుండా సీఎంపీఎఫ్ సేవలు

**భూపాలపల్లి అక్టోబర్ 10 పల్లె వెలుగు ప్రతినిధి**: జాప్యం లేకుండా సీఎంపిఎఫ్ సేవలను ఉద్యోగులకు త్వరగా అందించేందుకు క ృషి చేస్తున్నామని సీఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ హరిపచౌరి అన్నారు. భూపాలపల్లి జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కానారేన్స్ హాల్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎంపిఎఫ్ మరియు పెన్షన్ కి సంబండిచిన లావాదేవిలు అన్నీ సి కార్స్ పోర్టల్ ద్వారా మాత్రమే జరుగుతున్నట్లు తెలిపారు.అలాగే కొత్తగా సీఎంపిఎఫ్ మరియు పెన్షన్ కి సంబండిచిన క్లైమ్స్ ని త్వరగతిన పూర్తి చేయడానికి పిఆర్సి అనే పద్ధతిని తీసుకురావడం జరిగినదని తెలిపారు.బొగ్గు మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు జీరో పెండింగ్ గాసీ ఎంపిఎఫ్ మరియు పెన్షన్ కి సంబండిచిన క్లైమ్లను సెటిల్ చేస్తున్నామని తెలిపారు.మధ్యవర్తులు ప్రమయం లేకుండా సీఎం పిఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చు అని తెలిపారు. కార్మికులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ఈ సందర%శీ%గా భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పిఆర్సి ద్వారా సీఎంపిఎఫ్ పేన్షన్ కి సంబండిచిన సమస్యలు లేకుండా చూసేందుకు ప్రయత్నిస్తు చర్యలు తీసుకుంటున్న సీఎంపిఎఫ్ అధికారులకు ధన్యవాదలు తెలిపారు.ఈ సమావేశంలో సిఎంపిఎఫ్ కమిషనర్ గోవర్ధన్,ఏజిఎం సివిల్ వి.రవికుమార్,పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి,రీజినల్ ఆఫీసు సిబ్బంది,ఇతర పర్సనల్ అధికారులు,అన్నీ గనుల సంక్షేమ అధికారులు,క్లరీకల్ సిబ్బంది పాల్గొన్నారు.




# క్రీడలతో శారీరక -మానసిక వికాసం సాధ్యం

### టిడిపి సీనియర్ నేత:

### మాజీ జెడ్పిటిసి యామ గుర్రప్ప : రాయల్





**శిరివెళ్ళ :- పల్లె వెలుగు** శిరివెళ్ళ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. మండల విద్యాశాఖాధికారి నాగార్జున రెడ్డి సమన్వయంతో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ సీనియర్ నేత , మాజీ జడ్పీటీసీ యామ గురప్ప హాజరయ్యారు.మైనారిటీ నాయకుడు బి.సి. ఫిదా హుస్సేన్ , ఎంఈఓ నాగార్జున రెడ్డి లతో కలిసి యామ గురప్ప రిబ్బన్ కట్ చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కబడ్డీ ఆడుతూ వారిలో ఉత్సాహం నింపారు.ఈ సందరరేగా యామ గురప్ప మాట్లాడుతూ... క్రీడలు విద్యార్థుల జీవితంలో ఎంతో కీలకమైనవి , అవి మానసిక ఉల్లాసాన్ని కలిగించడమే కాకుండా శారీరక ద ృఢత్వాన్ని కూడా ఇస్తాయన్నారు.గెలుపు %--% ఓటములను సమానంగా స్వీకరించే ధైర్యం క్రీడల ద్వారా నే వస్తుంది అని అన్నారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలోనూ ప్రతిభ చాటాలని సూచిస్తూ , క్రమశిక్షణ , జట్టు భావన , సహనశీలత వంటి విలువలు క్రీడల ద్వారానే నేర్చుకోవచ్చన్నారు.కబడ్డీ , చెస్, ఖోఖో వంటి విభాగాలలో పోటీలు ఉత్సాహంగా కొనసాగగా , విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు ఎంఈఓ నాగార్జున రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు.

# నూతన సిఐ చిరంజీవి ను కలిసిన బిజెపి నాయకులు దేశాయ్ గురురాజ్



**నందవరం పల్లె వెలుగు అక్టోబర్ 10** నూతనంగా ఎమ్మిగనూరు గ్రామీణ సర్కిల్ ఇన్స్ పెక్టర్ గా భాధ్యతలు తీసుకున్న చిరంజీవి ని మర్యాదపూర్వకంగా కలసిన బిజెపి దేశాయ్ గురురాజ్ చిరంజీవి తో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మరియు సామాన్యప్రజలకు న్యాయం జరిగే విధంగా చూడాలని వారు తెలిపారు గ్రామీణ ప్రాంతాల్లో చర్చిల దగ్గర మసీదుల దగ్గర గుడి దగ్గర గుంపులుగా గుంపులుగా ఉండే తాగి రోడ్లపైనే ఉంటున్న వారి పైన ప్రత్యేక నిఘా పెట్టండి స్త్రీల పైన అసభ్యంగా ప్రవర్తించే వారిపై రౌడీ సీటు ఓపెన్ చేయండి ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు రామన్న గౌడు, మండల బిజెపి నాయకులు కె శివ, దానియల్ సోషల్ మీడియా కన్వినర్ దండు వీరేష్ పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 10** మాజీ ముఖ్యమంత్రివర్యులు వై యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక ఆధ్వర్యంలో పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ , రాష్ట్ర పార్టీ పార్లమెంట్ సెక్రటరీ ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి , కెఆర్ మురహరి రెడ్డి , ఎమ్మినూరు మండల అధ్యక్షులు బిఆర్ బసి రెడ్డి పార్టీ నాయకులతో కలసి"మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ సీపీ కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం పోస్టర్" ను ఆవిష్కరించారు. బుట్టా రేణుక మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రయివేటీకరణను విరమించుకునేంత వరకు పేద ప్రజల తరఫున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని,మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 ప్రభుత్వ వైద్య కళాశాలలను తీసుకొస్తే వాటిని ప్రైవేటీకరణ చేసేందుకు కూటమి సర్కార్ కుట్రలు చేస్తోందన్నారు. పీపీపీ విధానం పేరిట దాదాపు రూ. లక్ష కోట్లు విలువ చేసే ప్రభుత్వ వైద్య

# ముమ్మరంగా భద్రతా తనిఖీలు: అక్టోబర్ 16న ప్రధాని పర్యటన నేపథ్యంలో కర్నూలులో హైఅలర్ట్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** తేదీన ప్రధానమంత్రి కర్నూలు పర్యటనకు రానున్న నేపథ్యంలో, జిల్లాలో భద్రతను పటిష్టం చేశారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీయస్ ఆదేశాల మేరకు పోలీసులు శుక్రవారం నాడు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ప్రధానమంత్రి పర్యటన ద ృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారించేందుకు పోలీసులు హైఅలర్ట్‌గా ఉన్నారు. ఇందులో భాగంగా, కర్నూలు పట్టణ సరిహద్దుల్లో మరియు నగరంలోని అన్ని ప్రధాన మార్గాల్లో రాకపోకలు సాగించే వాహనాలను క్షుణ?ంగా తనిఖీ చేశారు. అనుమానాస్పదంగా కనిపించిన ప్రతి వాహనాన్ని ఆపి, పరిశీలించారు.ముఖ్యంగా, కర్నూలుకు వేరే ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులపై ప్రత్యేక ద ృష్టి సారించారు. రద్దీగా ఉండే కర్నూలు రైల్వేస్టేషన్‌లో కూడా పోలీసు అధికారులు మరియు భద్రతా సిబ్బంది ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అనుమానిత వ్యక్తులు లేదా వస్తువులను గుర్తించేందుకు ప్రయత్నించారు. ప్రధానమంత్రి పర్యటించే మార్గాల్లో మరియు ఆయా ప్రాంతాల చుట్టూ కర్నూలు పోలీసులు నిరంతర నిఘా ఏర్పాటు చేశారు. భద్రతా ఏర్పాట్లలో భాగంగా, అనుమానాస్పద కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ, ఎటువంటి అలసత్వం లేకుండా విధులను పర్యవేక్షిస్తున్నట్లు జిల్లా పోలీసు వర్గాలు తెలిపాయి. ఈ తనిఖీలు ప్రధానమంత్రి పర్యటన ముగిసేవరకు కొనసాగనున్నాయి.



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి తీరాల్సిందే..





- టిఆర్పీ జిల్లా నాయకుడు రవి పటేల్..
- భూపాలపల్లిలో ధర్నా, రాస్తారోకో..
- లీడర్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు..

**భూపాలపల్లి అక్టోబర్ 10 పల్లె వెలుగు ప్రతినిధి:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి తీరాల్సిందేనని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్పీ)జిల్లా నాయకుడు రవి పటేల్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్త బంద్ లో భాగంగా పార్టీ జిల్లా నాయకులు రవి పటేల్ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ధర్నా, రాస్తారోకో చేశారు. అంతకుముందు నాయకులు, కార్యకర్తలు కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్ వద్ద ప్రధాన రహదారిపై ధర్నా చేస్తున్న విషయాన్ని గమనించిన ఎస్సై సాంబమూర్తి ట్రాఫిక్ ఇబ్బందులను ద ృష్టిలో పెట్టుకుని తమ సిబ్బందితో వెళ్లి ధర్నా చేస్తున్న నాయకులను బలవంతంగా లాక్కెళ్లి, అదుపులోకి తీసుకుని వదిలేశారు. ధర్నా సందర్భంగా టిఆర్పీ జిల్లా నాయకుడు రవి పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలను అణిచివేయడానికి పెద్ద మొత్తంలో పోలీసులను మోహరించి ఉద్యమాన్ని అణిచివేసే విధంగా కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. ఏం జరిగినా తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు భయపడేది లేదన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇచ్చే వరకు పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేస్తామని చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి పార్టీలకు బీసీలపై చిత్తశుద్ధి లేదని, 42 శాతం రిజర్వేషన్లపై అన్ని పార్టీలు తమ ద్వంద వైఖరిని ప్రకటిస్తున్నాయన్నారు. 64శాతం ఉన్న బీసీలు తమ రిజర్వేషన్ల కోసం తెలంగాణ ఉద్యమ తరహాలో మరో ఉద్యమం చేయవలసిన ఆవశ్యకత ఏర్పడిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ 9లో ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురాకుండా దొంగ కారణాలు చెప్పి వెనకబడేస్తున్నారని విమర్శించారు. అన్ని పార్టీలకు స్థానిక సంస్థల ఎన్నికల మీద ఉన్న శ్రద్ధ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంలో లేదని, కావున ప్రజలంతా కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి నేతలను నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్పీ జిల్లా నాయకులు కరుణాకర్, చంద్రశేఖర్, సంతోష్, శ్రీను, వెంకన్న, సమ్మయ్య, నవీన్, అక్షయ్, సన్నీ, శంకర్రావు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రొఫెసర్ నవీన్ కుమార్ జన్మదినం సందర్భంగా స్టడీ మెటీరియల్ పంపిణీ



**భూపాలపల్లి అక్టోబర్ 10 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండలంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ పోషకులు, గోశాల నిర్మాణ, నిర్వహణ దాతలు జగిత్యాల వైద్య కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ జన్మదినం సందర్భంగా ఆల్ ఇన్ వన్, మోడల్ పేపర్లను పదవ తరగతి విద్యార్థినిలకు శుక్రవారం అందజేశారు. గణపురం మండల కేంద్రంలోని బీసీ బాలికల వసతి గ ృహంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, బాలికలవసతి గ ృహం మేట్రిన్ జి మాధవి చేతుల మీదుగా రూ.5 వేల విలువైన స్టడీ మెటీరియల్ ను అందజేశారు. గత 20 సంవత్సరాలుగా ఆలయ అభివ ృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు అందజేస్తున్న ప్రొఫెసర్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ జన్మదిన వేడుకలు విద్యార్థి నిల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# మంథని ఎమ్మెల్యే కల్లు తాగి మానిఫెస్టో రాయచ్చు....





- బీసీ డిక్లరేషన్ పేరుతో మోసం చేసిన రేవంత్ సర్కార్
- బీసీ మంత్రులై సీఎం..మంత్రి దుద్దిళ్ల కు వత్తాసు పలుకుడా
- రిజర్వేషన్ లేటైనా డిక్లరేషన్ అంశాలు అమలు చేయచ్చుగా
- రాబోయే రోజుల్లో బీసీలతోనే కాంగ్రెస్‌కు భూస్థాపితం తప్పదు
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**భూపాలపల్లి అక్టోబర్ 10 పల్లె వెలుగు ప్రతినిధి:** బీసీ డిక్లరేషన్ పేరుతో బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లతో పాటు మానిఫెస్టోను రాసిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ అనాడు కల్లు తాగి మానిఫెస్టో రాసి ఉండవచ్చుని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. శుక్రవారం మంథని పట్టణంలోని పూలే చౌక్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే పాదాలకు పూలు వేసి నివాళులు అర్పించి అనంతరం మీడియా తో ఆయన మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్‌లను 42శాతం ఇస్తామని ఎన్నికలకు ముందు బీసీ డిక్లరేషన్‌పేరుతో గొప్పగా కామారెడ్డిలో కరా?టక ముఖ్యమంత్రి సిద్ద రామయ్య తీసుకువచ్చి సభ నిర్వహించి అనేక విషయాలను ప్రకటించారన్నారు. ఒక్క బీసీ డిక్లరేషన్ 42శాతమే కాదు అనేక విషయాలను పొందుపర్చారని ఆ మానిఫెస్టోకు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ చైర్మన్ అయితే రేవంత్‌రెడ్డి నాయకుడని అన్నారు. అయితే ఇప్పటి వరకు మానిఫెస్టో అమలు కాకపోవడాన్ని చూస్తుంటే కల్లు తాగి మానిఫెస్టో రాసిండా అనే అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు. బీసీ డిక్లరేషన్‌లో 42శాతం రిజర్వేషన్‌లు ఆరు నెలల్లోనే పెంచుతామని చెప్పినట్లు ఆయన గుర్తు చేశారు., రిజర్వేషన్‌ల విషయంలో అనేక ఆంక్షలు ఉండవచ్చుని, రాజ్యాంగ బద్దంగా ఆలస్యం కావచ్చున్నారు. కానీ ఆరు నెలలలో ఎందుకు ప్రయత్నం చేయలేదని ఆయన ప్రశ్నించారు. బీసీ డిక్లరేషన్‌లో ప్రభుత్వ సివిల్ కాంట్రాక్టుల్లో 42శాతం రిజర్వేషన్‌లు, బీసీ చిరు వ్యాపారులకు వ్యాపారాలు చేసుకునేందుకు రూ.10లక్షల వడ్డీలేని రుణాలు ఇస్తామని చెప్పి 22నెలలైనా ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు, కేవలం ఇటు ప్రజలను అటు బీసీలను మోసం చేయడానికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌లు కుట్ర చేశారన్నారు. అంతేకాకుండా జనగామ జిల్లాకు సర్వాయి సర్ధార్ పాపన్న పేరు పెడుతామని చెప్పిండ్లని, కానీ పీసీసీ అధ్యక్షులుగా ఉన్న మహేష్‌కుమార్ గౌడ్ మాత్రం ఏకంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని గౌడ్ అనడం విడ్డూరంగా ఉందన్నారు. అంటే బీసీలు అయామకులు, తెలివితక్కువ వాళ్లని గ్రహించిన కాంగ్రెస్ 78ఏండ్ల తర్వాత కూడా భయపడకుండా రాజ్యం ఏలుతున్నారని అన్నారు. ఆనాడు సీఎం కేసీఆర్ హాయాంలో గౌడలకు మద్యం షాపుల్లో 15శాతం రిజర్వేషన్‌లు ఇచ్చారని, ప్రస్తుతం 25శాతం ఇస్తామని గొప్పలు చెప్పిండ్లే కానీ ఎక్కడా అమలు చేయలేదనే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. అంతేకాకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ హాయాంలో మంథని ఎమ్మెల్యేగా ప్రతిపక్షంలో ఉన్న దుద్దిళ్ల శ్రీధర్ తనను సాధించాలని బీసీలను ఉసి గొల్పాలనే ఆలోచనతో మున్నూరు కాపు కార్పోరేషన్ కోరుకుంటున్నారని అన్నాడే తప్ప కావాలని చెప్పలేదన్నారు. అయినా బీసీ నాయకులు మాసారు గొప్పోడంటూ పాలాభిషేకాలు, సన్మానాలు చేశారన్నారు. కులగణన గొప్పగా చేశామని బీహార్‌లో చెప్పుకుంటూ అక్కడి ప్రజలను మోసం చేస్తున్నారని, కరా?టక, అస్సాం, తెలంగాణాలో మోసం చేస్తే మహారాష్ట్ర, హరియాణాలో ముఖం చెల్లని కాంగ్రెస్ ప్రస్తుతం బీహార్‌ను మోసం చేయాలని చూస్తుందన్నారు. ఆనాడు అర్డినెన్స్ తీసినం సరిపోతదని చెప్పి మళ్లీ గవర్నర్ దగ్గర ఉందన్నారని, మళ్లీ అది సరిపోతలేదని అసెంబ్లీలో బిల్లుపెట్టి ఇది పక్కగా ఉందని మంథని ఎమ్మెల్యే మాట్లాడినట్లు ఆయన గుర్తు చేశారు. అసెంబ్లీల్లో ఒక్కో మంత్రి ఒక్కో విదంగా మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. ఆరు నెలల్లో బీసీ డిక్లరేషన్ 42శాతం రిజర్వేషన్‌లు ఇస్తామని 22నెలలైనా అతీగతీ లేదని ఆయన విమర్శించారు. ఇంత పెద్ద బీసీ సమాజాన్ని చులకనగా చూస్తున్నారంటే అందుకు దుద్దిళ్ల శ్రీధర్ కారణమన్నారు. మూడు ఓట్లు ఉన్న కుటుంబం ఈ సమాజాన్ని మాయచేసి వాడుకుంటుందని, ఎదిగిన వాళ్లను అణిచివేస్తూ అధికారం చేజిక్కించుకున్నారని అన్నారు. అయితే బీసీ సామాజికవర్గానికి చెందిన వారు మంత్రులుగా ఉండి కూడా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌లకు వత్తాసు పలుకడం ఏంటని ఆయన ప్రశ్నించారు. బీసీ డిక్లరేషన్‌పై ఎవరూ కోర్టుకు వెళ్లవద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పితే రేవంత్‌రెడ్డితో ఉండే వ్యక్తి కోర్టుకు పోయాడని, ఈ విషయంపై మంత్రి పొన్నం ఎందుకు మాట్లాడటం లేదన్నారు. చట్టాలు, మానిఫెస్టోలు తయారు చేస్తూ గొప్పోళ్లుగా కీర్తించబడుతుంటే మంత్రులై ఉండి కోర్టుకు పోయి అబాసుపాలు అవుతారా అని అన్నారు. రిజర్వేషన్‌లో ఆలస్యం అయినా మిగిలిన అంశాలను అమలు చేయచ్చు కదా అనిప్రశ్నించారు. ప్రభుత్వ కాంట్రాక్ట్‌లో రిజర్వేషన్, బ్రాండి షాపులో 25శాతం కు ఇబ్బంది ఏంటన్నారు. తమ మంత్రులను సైతం మోసం చేసే చరిత్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌లదే అని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన డిక్లరేషన్ అంతా మోసమేనని, దుద్దిళ్ల సొంత డిక్లరేషన్ చేసుకున్నాడని ఆయన విమర్శించారు. ఆనాడు పూలేను, అంబేద్కర్‌ను ఈ సమాజానికి అర్థం కాకుండా చేసింది కాంగ్రెస్ పార్టీనేనని, అప్పటి నుంచి ఇప్పటి వరకు బీసీలను మోసం చేస్తూనే ఉందన్నారు. రాబోయే రోజుల్లో బీసీలతో కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం కాకతప్పదని ఆయన హెచ్చరించారు.



# సమాచార హక్కు చట్టం ద్వారా పౌరులు కోరిన సమాచారాన్ని నిర్దేశిత వ్యవధిలో అందించాలి జిల్లా కలెక్టర్




**భూపాలపల్లి అక్టోబర్ 10 పల్లె వెలుగు:** సమాచార హక్కు చట్టం ద్వారా పౌరులు కోరిన సమాచారాన్ని నిర్దేశిత వ్యవధిలోగా అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన "సమాచార హక్కు చట్టం %--% 2005" వారోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పనితీరులో పారదర్శకత,జవాబుదారీతనం పెంపొందించడంలో సమాచార హక్కు చట్టం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పౌరులు కోరిన సమాచారాన్ని సకాలంలో అందించడం ప్రతి అధికారి బాధ్యతగా భావించాలని సూచించారు. అలాగే స్వఛ్ఛందంగా ఇవ్వాల్సిన సమాచారాన్ని పౌరులకు సులభంగా అందుబాటులో ఉంచే విధంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. అంతకుముందు ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బందితో సమాచార హక్కు చట్టాన్ని గౌరవిస్తూ పౌరులు కోరిన సమాచారాన్ని సకాలంలో అందిస్తానని, స్వఛ్ఛందంగా ఇవ్వవలసిన సమాచారాన్ని పౌరులకు అందుబాటులో ఉండేలా వ్యవహరిస్తారని,పనితీరులో పారదర్శకతను,జవాబుదారీతనాన్ని పాటిస్తూ పని చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఎస్డిసి రమేష్, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నైపుణ్యం ఉన్న విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి అక్టోబర్ 10 పల్లె వెలుగు ప్రతినిధి:** విద్యార్థులు చేసే పనిలో పర్ఫెక్ట్‌గా ఉండాలని, నైపుణ్యం ఉన్నవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు విస్తారంగా ఉంటాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఆధునాతన సాంకేతిక కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ల్యాబ్‌లను, పరికరాలను పరిశీలించి వాటి పని విధానాన్ని వివరంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆధునాతన పరికరాలు ఏర్పాటు చేసినందున వాటిని సమర్థంగా ఉపయోగించి నైపుణ్యం సాధించాలని విద్యార్థులకు సూచించారు. తరగతి గదులను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. క్రమం తప్పక కళాశాలకు హాజరు కావాలని, ఎంపిక చేసుకున్న కోర్సుల్లో చక్కటి నైపుణ్యం సాధించాలని సూచించారు. ప్రిన్సిపల్ జూమ్లా నాయక్ కలెక్టర్‌కు ఏటీసీలో ఒక సంవత్సరం, రెండు సంవత్సరాల వ్యవధిలో 6 కోర్సులు అందుబాటులో ఉన్నాయని, మొత్తం 244 మంది విద్యార్థులు నమోదు చేసుకునే అవకాశం ఉండగా ఇప్పటివరకు 172 మంది విద్యార్థులు నమోదు అయ్యారని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూమ్లా నాయక్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రతిష్టాపన చేయనున్న దేవత మూర్తుల విగ్రహాలను ఆలయం వద్దకు చేర్చిన ఆలయ కమిటీ



**భూపాలపల్లి అక్టోబర్ 10 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన కాకతీయుల కాలం నాటి శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా రామాలయంలో కార్తీక మాసంలో నిర్వహించనున్న గణపతి శివలింగ నవగ్రహ అష్ట బలిపీఠ ప్రతిష్టాపన మహోత్సవం లో భాగంగా శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టాపన చేయనున్న దేవత మూర్తుల విగ్రహాలను ఆలయంలోకి చేర్చడం జరిగింది. అదేవిధంగా ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ కార్తీక మాసంలో నిర్వహించను న్న ప్రతిష్టాపన మహోత్సవానికి సంబంధించిన దేవతా మూర్తుల విగ్రహాలను ఆలయ వద్దకు చేర్చడం జరిగింది ఆలయంలో ప్రతిష్టాపన చేయనున్న శివలింగాన్ని ఎంతో ప్రసిద్ధిగాంచిన కాశి క్షేత్రం నందు నర్మద నదిలోతయారైన శివలింగాన్ని ఆలయం వద్దకు చేర్చడం జరిగింది. అదేవిధంగా ప్రతిష్టాపన కార్యక్రమం ఎంతో వైభవోపేతంగా నిర్వహించబోనున్నట్లు తెలిపారు. ప్రతిష్టాపనలో భాగంగా గ్రామంలోని ప్రజలందరూ కూడా వారి ఆడబిడ్డలను పిలుచుకొని వారికి చేరాసారతో ఒక పండగలాగా జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారి శంకర్ మూల శ్రీనివాస్ గౌడ్ బటిక స్వామి మాదాసు అర్జున్ పాండవుల భద్రయ్య దైవాల భద్రయ్య బూర రాజగోపాల్ ఉయ్యాల బిక్షపతి రామస్వామి గోరంట్ల రాజయ్య మోటపోతుల రాజన్న గౌడ్ తదితర భక్తులు పాల్గొన్నారు.



# వరంగల్ జిల్లాలో రాస్తారోకో

**-బీసీ రిజర్వేషన్లపై రెడ్డి జాగృతి పిటిషన్లు అధర్మం**
**-బీసీ రిజర్వేషన్లు ధర్మం**
**-కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుంది**
**-బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్**




మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి అక్టోబర్ 10 ఓరుగల్లు జిల్లా ఒక్కసారి భగ్గుమన్నది. స్థానిక సంస్థల కోటాలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ నేత ృత్వంలో భారీ సంఖ్యలో బీసీ లోకమంతా రోడ్లపైకి వచ్చి హన్మకొండలోని యూనివర్సిటీ క్రాస్ వద్ద రాస్తారోకో, ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం జీవో 9కి వ్యతిరేకంగా సుప్రీంకోర్టు, హైకోర్టులను ఆశ్రయించిన రెడ్డి జాగ ృతి సంఘం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరీ రవిక ృష? గౌడ్ తో కలిసి బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ సమాజాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ. స్వాతంత్రం సిద్ధించినప్పటి నుంచి ఇప్పటివరకు బీసీ రిజర్వేషన్లు పెంచిన ప్రతిసారి అగ్రవరా?లకు చెందిన వారు కింది నుంచి పై కోర్టుల వరకు వేదికగా చేసుకుని రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారని, కోర్టులు కూడా బీసీలకు న్యాయం చేయడం లేదని ఆయన ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని రాష్ట్ర గవర్నర్ ఆమోదించి ఉంటే రాష్ట్ర హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై స్టే వచ్చే అవకాశం ఉండేది కాదన్నారు. హైకోర్టులో జరిగిన వాదన సందర్భంగా అసెంబ్లీలో చేసిన చట్టానికి రాష్ట్ర గవర్నర్ ఆమోదం ఉందా అని రాష్ట్ర హైకోర్టు పదే పదే ప్రశ్నించిందని, ఒకవేళ రాష్ట్ర గవర్నర్ ఆమోదం కనుక ఉండి ఉంటే బీసీ రిజర్వేషన్లకు రాష్ట్ర హైకోర్టులో స్టే వచ్చేది కాదన్నారు. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ పద్ధతి దక్కడానికి మొదటి నుండి బీసీ సమాజమంతా తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నప్పటికీ, బీసీ ప్రధానిగా ఉన్న నరేంద్ర మోడీ ఎందుకు బాధ్యత తీసుకోలేదన్నారు. బీసీ రిజర్వేషన్లపై బిజెపి గల్లీలో మాట..ఢిల్లీలో మాట వినిపిస్తూ ద్వంద్వ వైఖరిని అవలంబిస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్లను పెంచుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని బిజెపి నాయకులు పదేపదే బీసీ సమాజాన్ని తప్పుదోవ పట్టించారని, బిజెపి నేతలు రాష్ట్ర గవర్నర్ ను కలిసి ఉంటే..గవర్నర్ సానుకూలంగా నిర?యం తీసుకునే వారన్నారు. బిజెపి పార్టీ బీసీల వ్యతిరేక వైఖరిని అవలంబిస్తూనే..బీసీ రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీయడం సిగ్గుచేటన్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో అన్ని రాజకీయ పార్టీలు డ్రామాలాడుతున్నాయని మండిపడ్డారు. ఒక పార్టీపై ఇంకొక పార్టీ నిందలు వేసుకుంటూ బీసీలను బలి పశువులను చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టే అగ్రవరా?లు చేసిన కుట్రలన్నారు. జీవో 9పై హైకోర్టు స్టే విధించినందుకు ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీలంతా రోడ్లపైకి వచ్చి భారీ ఎత్తున రాస్తారోకో, ధర్నా కార్యక్రమాలు చేపట్టారన్నారన్నారు. రెడ్డి కులస్తులంతా బీసీ వ్యతిరేకులేనని, బీసీ సమాజమంతా రెడ్డి కులస్తులను బహిష్కరించాలని పిలుపునిచ్చారు, బీసీ రిజర్వేషన్లపై రెడ్డి జాగ ృతి పిటిషన్లు ఆధర్మమని, బీసీ రిజర్వేషన్లు ధర్మమన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వెంటనే రాష్ట్రపతి, గవర్నర్ ల వద్ద పెండింగ్ లో ఉన్న బిల్లులు అమలు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. లేనియెడల భారతీయ జనతా పార్టీని తెలంగాణలో నామరూపాలు లేకుండా చేస్తామని హెచ్చరించారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కేంద్ర నాయకత్వాన్ని ఒప్పించి ఢిల్లీలో పోరాటం చేసి బీసీ రిజర్వేషన్లను సాధించేవరకు తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించవద్దని కోరారు. అలాగే రిజర్వేషన్లపై హైకోర్టులో స్టే వచ్చిన వెంటనే బారసానేతలు హరీష్ రావు, కేటీఆర్ సంబరాలు చేసుకోవడం దొరతనానికి నిదర్శనమన్నారు. వల్లే ఈరోజు బారాస నామరూపాలు లేకుండా పోయిందని గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ వైఖరిని ప్రకటించాలని మహేందర్ గౌడ్ డిమాండ్ చేశారు.

## సమాచార హక్కు చట్టం అంటేనే ప్రజలకు ఒక వజ్రాయుధం అలాంటి చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి - మొగుళ్లపల్లి తహసిల్దార్ సునీత




మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి అక్టోబర్ 10 మొగుళ్ళలపల్లి తహసిల్దార్ కార్యాలయంలో అధికారికంగా ఆర్టిఐ 20 సంవత్సరాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన తాసిల్దార్ సునీత అనంతరం మాట్లాడుతూ ప్రజలు కట్టే పన్నుల ద్వారా ప్రభుత్వ నిధి ఏర్పడుతుందని అట్టినిదిని దుర్వినియోగం కాకుండా పౌరులు ప్రజలు తెలుసుకునే విధంగా 2005లో ఆర్టిఐ ద్వారా ప్రజలు తెలుసుకునే విధంగా అక్టోబర్ 12 వ తారీఖు నాడు బిల్లు ఆమోదించబడి ప్రజలకు అందించడం జరిగిందని ఇప్పటికీ 20 సంవత్సరాలు అయినప్పటికీ 20 సంవత్సరాల వార్షికోత్సవం సందర్భంగా అధికారులు ఎవరైనా సరే ఆర్టిఐ ద్వారా ఎటువంటి సమాచారానైనా 30 రోజుల వ్యవధిలో ఆర్టిఐ వేసిన అభ్యర్థికి ఫ్లాపి డిస్క్ జిరాక్సులు మొదలగు వాటికి ఎంత ఖర్చు అవుతాయో తెలియజేయాలి. అవి కట్టిన వెంటనే సమాచారాన్ని ఇవ్వాలని లేని పక్షంలో 30 రోజులు దాటిన తరువాత మెమో ఇవ్వడానికి అవకాశం లేదు కాబట్టి సొంత ఖర్చులతో మనమే సమాచారాన్ని ఇవ్వాలని సూచించారు 2005 కు ముందు సమాచారాన్నిఅడిగితే అప్పటి సమాచారం ఉండదు కాబట్టి అలాంటి సమాచారానికి మనకు సంబంధం ఉండదు దయచేసి సమాచారం వేసే వ్యక్తులు కూడా ఇది ఆలోచించాలని కోరుతూ అంతేకాకుండా సమాచారం ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలి పాలన పారదర్శకంగా ఉండాలి అని ఈ సందర్భంగా తెలిపారు అంతేకాకుండా ఆర్టిఐ ద్వారా కొన్ని సంఘాలు ఉన్నాయి అలాంటి సంఘాలు ప్రజలను ఉత్తేజపరుస్తూ అవగాహన కల్పిస్తూ సమాచార హక్కు చట్టంను ఉపయోగించుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా అన్నారు. అనంతరం ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్టిఐ ప్రచార సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నిమ్మల భద్రయ్య మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రజలకు వజ్రాయుధం లాంటిదని అన్నారు అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ప్రజలు కట్టే పనుల ద్వారా నడుస్తుందని కాబట్టి ఆర్టిఏ ద్వారా సమాచారాన్ని అడిగి తెలుసుకునే విధంగా 2005లో హక్కులను కల్పించిందని ఈ హక్కును అందరు సద్వినియోగం చేసుకోవాలని పాలన పారదర్శకంగా మనం వేసే అటువంటి సమాచారం ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు

# నరేంద్ర మోడీ పర్యటన వ్యతిరేకించండి




**ఈనెల 14,15 తేదీలలో నిర్వహించే నిరసనలను విజయవంతం చేయండి**
**జీఎస్టీ పై చేస్తున్నవన్ని అసత్య ప్రచారాలే**
**జిఎస్టి పేరుతో దేశవ్యాప్తంగా లక్షల కోట్లు దోచుకున్నారు**
**రాయలసీమ సస్యశ్యామలంకై సిద్దేశ్వర అలుగును తక్షణమే నిర్మించాలి**
**ప్రముఖ శైవ క్షేత్రం శ్రీశైలానికి రైల్వే ప్రాజెక్టులను ప్రకటించాలి**
**కనీసం బేతంచర్ల లో అన్ని ఎక్స్ప్రెస్ రైళ్లు ఆపలేని నరేంద్ర మోడీ ఏం మొహం పెట్టుకుని నంద్యాల జిల్లాకు వస్తున్నారు...?**



బేతంచెర్ల అక్టోబర్ 10 నంద్యాల జిల్లా లో నరేంద్ర మోడీ పర్యటనను వ్యతిరేకిస్తూ ఈనెల 14, 15 తేదీలలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు కోరారు బేతంచర్ల పట్టణంలోని సిపిఐ కార్యాలయం నందు మండల కార్యదర్శి భార్గవ్ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ సుమారుగా బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి జీఎస్టీ పేరుతో సామాన్యుడి నడ్డి విరిచి లక్షల కోట్లు వసూలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు ఒకవైపు జీఎస్టీ భారం తగ్గించి ప్రతి ఇంటికి 15 వేల రూపాయలు మేలు చేశామని అసత్య ప్రచారాన్ని నిర్వహించడానికి వస్తున్న నరేంద్ర మోడీ పర్యటన వ్యతిరేకించాలని ప్రజలను కోరారు జీఎస్టీ తెచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ప్రతి నెల ప్రతి ఇంటిపై 15000 వసూలు చేసిన దానికి ఏం సమాధానం చెబుతారని సూటిగా ప్రశ్నించారు, రాష్ట్ర విభజన సందర్భంగా పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన హామీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రాయలసీమ, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వకుండా అమరావతి శంకుస్థాపనకు రెండుసార్లు వచ్చిన నరేంద్ర మోడీ ఈ రాష్ట్రానికి ఏం చేశారని ప్రశ్నించారు, రాయలసీమ సస్యశ్యామలం కోసం తక్షణమే సిద్దేశ్వరం అలుగు ప్రాజెక్టును నిర్మించాలని, కడప స్టీల్ ప్లాంట్ ను పూర్తి చేయాలని, డోన్ లో జాతీయ మైనింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని, రాయలసీమలో ఉన్న ఖనిజ సంపద అనుగుణంగా నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, రాయలసీమ రైతాంగాన్ని ఆత్మహత్యల నుండి కాపాడాలని డిమాండ్ చేశారు దేశంలో నరేంద్ర మోడీ పరిపాలన కేవలం కార్పొరేట్లకు అనుకూలమైన చట్టాలు చేయడం తప్ప దేశంలో ఉన్న సామాన్య మధ్య తరగతి పేద బడుగు బలహీన వర్గాల ప్రజల జీవితాలను మార్పు చేసే దిశగా జరగలేదన్నారు దేశంలో నిరుద్యోగం పెరిగిపోయి దేశ యువత రోడ్లపై తిరుగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు, సిపిఐ బేతంచెర్ల మండల కార్యదర్శి భార్గవ్ మాట్లాడుతూ జిల్లాలో ప్రముఖ పారిశ్రామిక ప్రాంతంగా పేరుగాంచిన బేతంచెర్ల పట్టణంలో కరోనా కంటే ముందు ఆగిన అన్ని ఎక్స్ప్రెస్ రైళ్ళను ఇప్పుడు ఆపలేని నరేంద్ర మోడీ ఏం మొహం పెట్టుకుని నంద్యాల జిల్లాకు వస్తున్నారని అన్నారు జిల్లా వ్యాప్తంగా నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా నిర్వహించే నిరసన కార్యక్రమాల్లో ప్రజలందరూ పాల్గొని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి తాలూకా తిరుమలేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు పుల్లయ్య, సిపిఐ నాయకులు బాలు, ప్రదీప్, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు

## పురపాలక బొల్లవరం 1 వార్డు ప్రాథమిక పాఠశాల వద్ద నీరు నిల్వ ఉండడంతో ఇబ్బంది పడుతున్న విద్యార్థులు





ప్రొద్దుటూరు అక్టోబర్ 10 ప్రొద్దుటూరు పురపాలక బొల్లవరం 1 వ వార్డ్ ప్రాథమిక పాఠశాల ప్రధాన ద్వారం(మెయిన్ గేట్ )వద్ద, అలాగే పాఠశాల ఆవరణంలో పాఠశాల ముఖద్వారం దగ్గర వర్షపు నీరు నిల్వ ఉండడంతో స్కూలుకు వెళ్లే విద్యార్థులు వాటిలోనే నడుచుకుంటూ వెళ్తూ ఇబ్బందులు పడుతున్నారు ఆ నీటిలో నడుచుకుంటూ వెళ్లడం వలన కాళ్లకు అంటు వ్యాధులు వంటివి వస్తున్నాయి అలాగే ఆ నీటిలో దోమలు ఉండడం వలన పిల్లలకు అవి కుడితే విషపూరిత జ్వరాలు వస్తాయి అని పిల్లల తల్లిదండ్రులు వాపోతున్నారు. అక్కడ రోడ్లు సరిగా లేకపోవడం వలన పిల్లలు బురదలో జారి కింద పడితే ఇబ్బందులు తలెత్తుతాయని కూడా తల్లిదండ్రులు బాధపడుతున్నారు అలాకాకుండా స్కూలుకు వెళ్లే విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా నీరు, బురద నిల్వ లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను తల్లిదండ్రులు వేడుకుంటున్నారు

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి - జిల్లా మలేరియా సహాయ అధికారి



పాములపాడు అక్టోబర్ 10 – పాములపాడు మండలంలోని, రుద్రవరం గ్రామాన్ని నంద్యాల జిల్లా మలేరియా సహాయ అధికారి-కే.సత్యనారాయణ, వైద్య సిబ్బందితో కలిసి కలుషితమున్న వీధులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా మలేరియా కె.సత్యనారాయణ గ్రామంలో దోమలు వ్యాప్తి చెందకుండా, చెత్త చెదారాన్ని పరిశుభ్రం చేయాలని, మురికి నీళ్ల నిలువ ఉండకుండా చూడాలని, ఆ ప్రదేశాలలో బ్రిచింగ్ పౌడర్, వేస్ట్ ఆయిల్ చల్లాలని, నీళ్ల ట్యాంకులను, బావులను క్లోరినైజేషన్ చేయాలని పంచాయతి కార్యదర్శి-జిలాని భాష, సర్పంచ్ వి.రామస్వామి లకు సూచనలు చేయడం జరిగింది. ఆయన గ్రామంలోని అంగన్వాడి సెంటర్ ని కూడా పరిశీలించడం జరిగింది. అనంతరం వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించి సామాన్యంగా మనకు వచ్చే జ్వరాలలో వైరస్ వలన, బ్యాక్టీరియా వలన, పరాన్న జీవుల వలన, వివిధ రకాల దోమల వలన వస్తాయని, వీటి గురించి మనము ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మలేరియా వ్యాధి ఇనొక్ట్ అయినా ఆడ అనాఫలిస్ దోమకాటు ద్వారా వ్యాపిస్తుందన్నారు. మలేరియా అంటే చలి, వణుకు, ఒళ్ళు నొప్పులతో కూడిన విపరీతమైన జ్వరము రోజు మార్చి రోజు వస్తుందన్నారు. వైద్య సిబ్బంది గ్రామంలో మలేరియా వంటి వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తగా అప్రవంతంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఎం.మద్దయ్య, వైద్య సిబ్బంది రాము నాయక్, పుల్లయ్య, ఎంఎల్ హెచ్పి-మమత, సచివాలయ ఏఎన్ఎం-క ృష?వేణి, ఆశ వర్కర్లు-ముద్రగడ.లక్ష్మీదేవి, ఏ.సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీ బైరెడ్డి శబరిని విమర్శించే స్థాయి మీకు లేదు.

**కలుషితమైన నీరు త్రాగుతున్నామని ఫిర్యాదు చేస్తే ఎంపీ శబరిమ్మ వచ్చారు.**
**ప్రజల సంక్షేమం కోసం పరితపించే మనసు బైరెడ్డి శబరిమ్మ ది.**
**కలుషితమైన నీరు తాగి ప్రజలు అనారోగ్య పాలైతే జెడ్పిటిసి సభ్యురాలు పుల్యాల దివ్య కాంట్రాక్టర్కు వత్తాసు పలకడం ఏమిటి..?**
**ఎంపీ శబరిమను విమర్శించే స్థాయి పుల్యాల దివ్య కు లేదు. సిరిగిరి సుజాత లక్ష్మాపురం సర్పంచ్.**



ఎంపీ బైరెడ్డి శబరి లక్ష్మాపురం సమ్మర్ స్టోరేజ్ పర్యటనపై పగిడ్యాల మండల జడ్పిటిసి సభ్యురాలు దివ్య చేసిన విమర్శలపై లక్ష్మాపురం గ్రామ సర్పంచ్ సిరిగిరి సుజాత ప్రజలతో కలిసి శుక్రవారం పత్రికా ప్రకటనలో ఆమె చేసిన విమర్శలను తప్పుపడుతూ ఘాటుగా స్పందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుజాత మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ద్వారా నీళ్లు దుర్వాసనతో కలుషితమై , పాచినీరు ప్రజలకు సరఫర చేయడం జరుగుతుందన్న విషయాన్ని పలుమార్లు జనరల్ బడి సమావేశంలో ప్రశ్నించడం మరియు అధికారుల ద ృష్టికి తీసుకెళ్లడం జరిగింది అన్నారు. ఇదే క్రమంలో గత రెండు రోజుల క్రితం ఎంపీ బైరెడ్డి శబరమ్మా గారి ద ృష్టికి ప్రజలు తీసుకెళ్లారు. త్రాగడానికి మంచినీళ్లు రావడంలేదని పాచి దుర్వాసనతో కూడిన కల్పితమైన నీరు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేయడంతో ఎంపీ మేడం స్పందించి ప్రజల సంక్షేమం కోసం, ప్రజల శ్రేయస్సును ద ృష్టిలో ఉంచుకొని లక్ష్మాపురంలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను సందర్శించి పరిశీలించడం జరిగింది అన్నారు. ఈ సందర్భనలో ఎంపీ మేడం గారు అధికారులను ఈ విషయంపై ఆరా తీయగా ప్రజల ఆరోగ్యాలు పట్టవా అంటూ అధికారులను మరియు సంబంధిత కాంట్రాక్టర్ నిలదీశారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అధికారులు వెంటనే కంప చెట్లను , ఫిల్టర్ బెడ్ల పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని ఎంపీ మేడం ఆదేశించారన్నారు. ఇదే విషయంలో జడ్పిటిసి సభ్యురాలుగా ఎన్నికైన మీరు ప్రజలు సురక్షితం కానీ నీరు త్రాగుతున్నారని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అన్న విషయాన్ని, మీ ద ృష్టికి తెచ్చిన మీరు స్పందించిన తీరు ఏమైనా ఉందా అంటూ వారు ప్రశ్నిస్తూ ఇది మీ విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు.

ప్రజలకు మంచినీరు అందించాలి అని, అలా నిర్లక్ష్యం చేస్తే ప్రజలు అనారోగ్యాల పాలైతే ఎవరు బాధ్యులు అంటూ ఓ ప్రజాప్రతినిధిగా బాధ్యతగా ప్రశ్నిస్తే అవి జీరి?ంచుకోలేని మీరు స్థాయి మరిచి మాట్లాడడం సబబు కాదని ఆమె హితవు పలికారు. కలుషితమైన నీరు ప్రజలకు అందుతుందని ప్రజల ఆవేదన అర్థం చేసుకొని ఎంపీ బైరెడ్డి శబరిమ ప్రజల కొరకు ఆలోచిస్తే మీరేమో కాంట్రాక్టర్ కు వత్తాసు పలుకుతూ ఒక ప్రజా ప్రతినిధిగా ప్రజల ఆరోగ్యాన్ని విస్మరించడం ఇదే ప్రజల పట్ల మీకు వున్నా విజ్ఞత ఇదేనా అంటూ ఆమె ప్రశ్నించారు. స్థాయి మరిచి, ప్రజల సంక్షేమాన్ని మరిచి మాట్లాడడం సరి కాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి శ్రీశైల పర్యటనను విజయవంతం చేయండి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

**నంద్యాల, అక్టోబర్ 10:**– భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈనెల 16న శ్రీశైల పుణ్యక్షేత్రానికి విచ్చేయనున్న నేపథ్యంలో, ఆయన పర్యటనను ప్రతిష్ఠాత్మకంగా, ఎటువంటి లోపాలు లేకుండా విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కానారేన్స్ హాల్లో ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి, అప్పగించిన బాధ్యతలను సమయానికి పూర్తి చేయాలని సూచించారు. ప్రధానమంత్రి పర్యటనకు సంబంధించి సున్నిపెంటలో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ పనులను అత్యవసరంగా పూర్తి చేయాలన్నారు. హెలిప్యాడ్ నుండి ప్రధానమంత్రి పర్యటించే ప్రదేశాల దాకా రహదారుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, లైటింగ్, పార్కింగ్ వంటి అన్ని అంశాల్లో చిత్తశుద్ధితో పనిచేయాలని పేర్కొన్నారు. పర్యటన సమయంలో గ్రీన్ రూమ్‌లో ప్రధానమంత్రి కార్యాలయంలో లభించే సదుపాయాలు సమానంగా ఉండేలా పంచాయతీరాజ్ ఇంజినీర్లు ఏర్పాట్లు చేయాలని ఆమె ఆదేశించారు. అత్యవసర వైద్య సేవలకు నిపుణులైన వైద్యుల బృందాలను నియమించి, అంబులెన్స్‌లు, అవసరమైన వైద్య పరికరాలు సిద్ధంగా ఉంచాలని జీజీహెచ్ సూపరింటెండెంట్, డీసీహెచ్ఎస్ అధికారులను ఆమె ఆదేశించారు. భ్రమరాంబ గెస్ట్ హౌస్ మరియు దేవస్థాన పరిధిలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే పర్యటన ప్రాంతం అంతటా పారిశుద్ధ్య చర్యలు ముమ్మరంగా చేపట్టి, శుభ్రతతో సుందరంగా తీర్చిదిద్దాలని శానిటేషన్ అధికారులను సూచించారు. పార్కింగ్ స్థలాలు, బారికేడింగ్, తాగునీటి సరఫరా, భద్రతా ఏర్పాట్లు, రవాణా సౌకర్యాల సమన్వయం వంటి అంశాలు అత్యంత ప్రాధాన్యతతో తీసుకొని పూర్తి చేయాలన్నారు. ప్రతి శాఖ నోడల్ అధికారిని నియమించి, రోజువారీ పురోగతి నివేదిక సమర్పించాలన్నారు. పర్యటన సమయంలో ఏ చిన్న లోపం చోటు చేసుకోకుండా, అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి పర్యవేక్షణ చేయాలన్నారు. ఇది జిల్లాకు గౌరవకరమైన, ప్రతిష్ఠాత్మకమైన పర్యటన అని... శ్రీశైల దేవస్థాన పవిత్రతకు తగిన విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలి” అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్, ఆర్డీఓ విశ్వనాధ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ప్రకృతి సాగు కూరగాయల దుకాణాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం: చీఫ్ బ్యూరో అక్టోబర్ 10,** పక ృతి సాగుతో పండించిన కూరగాయలను అందించడం ద్వారా ప్రజలకు రుచికరమైన ఆహారాన్ని అందించడంతోపాటు, పరోక్షంగా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుదలకు అధికారులు క ృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు శుక్రవారం భీమవరం కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వ్యవసాయ, డి ఆర్ డి ఏ, కె వి కె అధికారులతో సమావేశమై పక ృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలు వినియోగములోనికి తీసుకురావడంపై సమీక్షించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఒకప్పుడు సాంప్రదాయ వ్యవసాయం ద్వారా పండించిన రుచికరమైన, మేలైన కూరగాయలను వినియోగించేవారమని, ప్రస్తుత పరిస్థితులలో అధిక పురుగుమందులు, ఎరువులు వాడిన రుచిలేని కూరగాయలను మాత్రమే వినియోగించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. దీని ద్వారా చిన్న వయసులోనే కిడ్నీలు, క్యాన్సర్ తదితర వ్యాధులకు గురి అవుతున్నారని శాస్త్రీయంగా ప్రకటించడం జరిగిందన్నారు. దీనిని ద ృష్టిలో ఉంచుకొని వ్యవసాయ, కెవికె, డిఆర్డిఏ అధికారులు జిల్లా ప్రజలకు ఆరోగ్యవంతమైన, రుచికరంగా ఉండే ప్రక ృతి సాగు ద్వారా పండించిన కూరగాయలను ప్రజలకు అందించడానికి తమ వంతు క ృషి చేయాలని ఆదేశించారు. పక ృతి సాగు రైతులకు మంచి ధర లభించడంతోపాటు ప్రజలకు ఆరోగ్యవంతమైన కూరగాయలను అందించవచ్చు అని, అలాగే రైతులకు వినియోగదారులకు మధ్య వ్యాపారులు లేని కారణంగా తక్కువ ధరకు కూరగాయలు కూడా లభిస్తాయని తెలిపారు. ప్రక ృతి సాగు కూరగాయలను అందించేందుకు తొలి దశలో విస్సాకోడేరు వంతెన డౌన్ లో కుటీరలను డి ఆర్ డి ఏ ద్వారా ఏర్పాటు చేయడం జరుగుచున్నదని, డ్వాక్రా మహిళల ద్వారా కూరగాయల అమ్మకాలను త్వరలో చేపట్టనున్నట్లు వెల్లడించారు. ప్రక ృతి వ్యవసాయం ఉత్పత్తులను రైతుల నుండి సేకరించి డ్వాక్రా మహిళలకు అందించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే తణుకు, తాడేపల్లిగూడెం ప్రాంతాలతో పాటు ఉండి నియోజకవర్గంలో ప్రక ృతి సాగు కూరగాయల దుకాణాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డిఆర్డిఏ అధికారిని ఆదేశించారు. రేపు అక్టోబర్ 11వ తేదీన భారత ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభించనున్న “ప్రధానమంత్రి ధన ధాన్య క్రిషి యోజన” పథకం కార్యక్రమం ఏర్పాట్లపై సమీక్షించారు. రేపు ఈ కార్యక్రమాన్ని ఉండి క ృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గుర్రపు డెక్కతో వర్మి కంపోస్ట్ తయారీపై సమీక్షించారు. జిల్లాలో ఎస్ హెచ్ జి మహిళలు ద్వారా మూడు గుర్రపు డెక్క ద్వారా వర్మి కంపోస్ట్ తయారీ కేంద్రాలను ప్రారంభించి కంపోస్ట్ అమ్మకాలు



చేపట్టడం జరిగిందని, నరసాపురం ప్రాంతంలో మరో మూడు కేంద్రాలను ఏర్పాటు చేసి కంపోస్ట్ తయారీ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రతి మండలంలో ఎస్ హెచ్ జి మహిళల ద్వారా మూడు గుర్రపుడెక్క కంపోస్ట్ తయారీ కేంద్రాలను ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జడ్.వెంకటేశ్వరరావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, కె వి కె సైంటిస్టులు ఏ.శ్రీనివాస్, డేబోరా, పక ృతి వ్యవసాయం నూకరాజు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపు పై చివరి వ్యక్తి వరకు అవగాహన కల్పించాలి



### జిఎస్టి స్లాబ్ రెట్లు తగ్గింపుతో వినియోగదారునికి మరింత ఊతం లభించినట్లు అయింది.. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**బీమవరం చీఫ్ బ్యూరో అక్టోబర్ 10** సూపర్ జిఎస్టి – సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో సోనో విజన్, స్టార్ విజన్, రిలయన్స్ డిజిటల్, వై నాట్ ఎలక్ట్రికల్ ప్రైవేట్ లిమిటెడ్, ఇన్నోవేషన్ షాపింగ్, బజాజ్ ఎలక్ట్రానిక్స్, సత్య ఎలక్ట్రానిక్స్ తదితరు కంపెనీలు ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల ప్రదర్శనను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రారంభించి, జీఎస్టీ రేట్ల తగ్గింపును పరిశీలించారు. ఎలక్ట్రానిక్స్ గూడ్స్ పై జిఎస్టి తగ్గింపునకు ముందు ప్రస్తుతం ఉన్న ధరలు గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సేల్స్ ఏ విధముగా ఉన్నాయి, గతంలో కన్నా పెరిగినవా, లేవా అని షాపు నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఎలక్ట్రానిక్ ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ స్లాబ్ ను 28 శాతం నుండి 18 శాతానికి మదింపు చేయడంతో పలు ఎలక్ట్రానిక్ వస్తువులు ధరలు తగ్గాయని, ప్రధానంగా ఎయిర్ కండిషనర్లు, డిష్ వాష్ లు, 40 ఇంచెస్ సైజ్ పైబడిన ఎల్.ఈ.డి టీవీలు రేట్లు సుమారు 5 వేల రూపాయలకు పైబడి తగ్గాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టి 2.0 సంస్కరణలపై చివరి వ్యక్తి వరకు అవగాహన కల్పించాలన్నారు. సామాన్యులలో కొనుగోలు సామర్థ్యం పెంచాలనే లక్ష్యంతో, సామాన్య ప్రజలకి దరలు అందుబాటులో ఉంచేందుకు జీఎస్టీ 2.0ను అమల్లోకి తీసుకువచ్చిందని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ, ప్రతీ రోజు గ ృహ అవసరాలకు సంబంధించిన వస్తువులను కొనుగోలు చేస్తూనే ఉంటారన్నారు. టూత్ పేస్ట్ నుంచి బెంజ్ కారు వరకు ప్రతి ఒక్క దాని పైన జీఎస్టీ ఉంటుందన్నారు. కొన్ని పథకాలు అర్హులకు మాత్రమే లబ్ది చేకూరుతుందని, కానీ ఈ జీఎస్టీ 2.0 ద్వారా ప్రతీ ఒక్కరికి లబ్ది చేకూరుతుందన్నారు. సుమారు గత 15 రోజుల నుండి గ్రామాల్లో జీఎస్టీ 2.0 పై పలు వస్తువులపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారా కొనుగోలు చేసే సమయంలో ప్రశ్నించేతత్వం వస్తుందన్నారు. జనజాగ ృతి మేళాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడంలో ఉత్సాహంగా పాల్గొన్న వారికి ధన్యవాదాలు తెలిపారు. కొనుగోలు చేసిన సామాగ్రిపై పాత ధర ఉంటుందని, దానిపై మీకు డిస్కౌంట్ ఇస్తే అది డిస్కౌంట్ ఇచ్చినట్లు ఉంటోందని, కానీ ప్రభుత్వం అందిస్తున్న జీఎస్టి రేట్ తగ్గించడం వల్ల వచ్చిన డిస్కౌంట్ లాగా ఉండదన్నారు. అందుకు ప్రతీ ఉత్పత్తి పై నూతన జీఎస్టీ తరువాత ధరలను స్టిక్కరింగ్ చేయాలన్నారు. ప్రజలకి లబ్ది చేకూరేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని వారికి అర్థమైయేలా వివరించాలన్నారు. జిఎస్టీ 2.0 ద్వారా వచ్చే లాభాన్ని చివరి వ్యక్తి వరకూ తీసుకొని వెళ్లినట్లయితే మనం విజయం సాధించినట్లేనని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, వాణిజ్య పన్నుల శాఖ డెప్యూటీ కమిషనర్ కె.పి.శైలజ, జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ కేదారేశ్వరరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, సోనో విజన్, స్టార్ విజన్, రిలయన్స్ డిజిటల్, వై నాట్ ఎలక్ట్రికల్ ప్రైవేట్ లిమిటెడ్, ఇన్నోవేషన్ షాపింగ్, బజాజ్ ఎలక్ట్రానిక్స్, సత్య ఎలక్ట్రానిక్స్ తదితరు కంపెనీల నిర్వాహకులు ఎం.రాఘవేంద్రబాబు, దాసరి బాల శ్రీధర్, రాంబాబు, జి.వెంకట సత్యనారాయణ, కే ప్రభాకర్ రావు, యు.హరి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో సదరన్ క్యాంపు లను ఏర్పాటు : జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి,



**భీమవరం:చీఫ్ బ్యూరో అక్టోబర్ 10,** జిల్లాలో పక్కాగా సదరన్ క్యాంపులను నిర్వహించి, దివ్యాంగ పెన్షన్ లబ్ధిదారుల అప్పీల్స్ మేరకు దివ్యాంగత్వం శాతాన్ని తిరిగి లెక్కింపు కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం భీమవరం కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి దివ్యాంగుల పింఛన్లు పునః పరిశీలనపై డిఎంహెచ్వో, డి సి హెచ్ ఎస్, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్, డి ఆర్ డి ఏ పీడి లతో సమీక్షించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో దివ్యాంగుల పెన్షన్ పునః పరిశీలన నిమిత్తం అప్పీల్ చేసుకున్న 1,360 మందికి తిరిగి దివ్యాంగత్వ శాతం పరీక్షలను వైద్యులు పక్కాగా నిర్వహించి నివేదికలను సమర్పించాలన్నారు. దీని నిమిత్తం జిల్లాలోని తాడేపల్లిగూడెం, తణుకు, పాలకొల్లు, నర్సాపురం, భీమవరం ప్రాంతాలలో సదరన్ క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దివ్యాంగులు పెన్షన్లు పొందటంలో ఏ విధమైన ఆందోళన చెందవలసిన అవసరం లేదని, పునః పరిశీలన తర్వాత నివేదికలు ఆధారంగా పెన్షన్ కొనసాగింపులో ఏ విధమైన సందేహం ఉండదని వెల్లడించారు. ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జి.గీతా బాయి, డి సి హెచ్ ఎస్ పి.సూర్యనారాయణ, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కీర్తి శ్రవణ్, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం ఎస్ ఎస్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

## కర్నూలు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు గల మానసిక ఆరోగ్య వార్డు ను సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి

కర్నూలు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందరరేగా కర్నూలు లోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు గల మానసిక ఆరోగ్య వార్డు ను సందర్శించారు. అక్కడ ఉన్న మానసిక వికలాంగులకు ఆపిల్ పండ్లను పంచిపెట్టారు. తదనంతరం అక్కడ ఉన్న మానసిక వికలాంగులను చూసుకునే తల్లితండ్రులకు, ఇతర పరిచారకులకు మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తుల ఆరోగ్య సంరక్షణ హక్కు, ఆస్తి హక్కు మొదలైనవాటితో సహా మానసిక రోగుల హక్కులు మరియు మానసిక రోగులను రక్షించడం మరియు వైద్య చికిత్స అందించడం వంటి విధుల గురించి తెలియజేసారు. అంతేకాక మానసిక వికలాంగులకు కూడా సమాజంలో మిగతా వారి లాగానే జీవించే హక్కు కలదని పేర్కొన్నారు. మానసిక వికలాంగుల హక్కులకు భంగం కలిగితే వారిపై కఠిన చర్యలు కలవని తెలిపారు. మానసిక ఆరోగ్యం బాగా లేని వారికి వైద్య చికిత్సలు నిర్వహిస్తే ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు. మానసిక వికలాంగుల కు ఏవిధమైన న్యాయ సహాయం కావాలన్న కర్నూలు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ను సంప్రదిస్తే ఉచిత న్యాయ సహాయంను అందిస్తామన్నారు లేదా 15100 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి అయినా న్యాయ సహాయం పొందవచ్చునని తెలిపారు. (మానసిక అనా రోగ్యం మరియు మేధో వైకల్యం ఉన్న వ్యక్తులకు న్యాయ సేవలు) పథకం, 2024 గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మానసిక ఆరోగ్య వార్డ్ హెడ్ అఫ్ డిపార్ట్మెంట్ డాక్టర్ నాగేశ్వరావు, సైకియాట్రిస్ట్ డాక్టర్ చైతన్యకుమార్, డాక్టర్ యతిరాజు, లీగల్ సర్వీసెస్ యూనిట్ నెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు సంభందిత వైద్య అధికారులు, మానసిక వికలాంగుల తల్లితండ్రులు, ఇతర పరిచారకులు పాల్గొన్నారు.

## పార్క్ నిర్వహణకు కు వేలంలో రూ. 1,25 000



**బనగానపల్లె అక్టోబర్ 10** కోయిలకుంట్ల గ్రామపంచాయతీ కి సంబందించిన కుందూ నది ఒడ్డున ఉన్న పార్క్ నిర్వహణ హక్కు కోసం శుక్రవారం నిర్వహించిన వేలం పాటలో షేక్ షాహెబ్ బాషా అను వ్యక్తి 1,25000 పాటపడి వేలం లో దక్కించుకున్నట్లు ఇంచార్జి ఏం పి డి వో ప్రకాష్ నాయుడు తెలిపారు.వాణిజ్య కార్యక్రమం ల కొరకు మరియు పార్క్ ను పచ్చదనం, పరిశుభ్రతను పెంచి ప్రజలకు అవసరమైన నాణ్యమైన సేవలను అందించడానికి వేలం నిర్వహించామని. ఈ వేలం ద్వారా కోయిలకుంట్ల గ్రామపంచాయతీ కి 1,25,000 వేల అదనపు ఆదాయం సమకూరింది. అక్కడికి వచ్చే సందర్శకులకు అవసరమైన భద్రత కొరకు %జజ% కెమెరాలను జరుగుతుందన్నారు. కావున కోయిలకుంట్ల మండలం లోని ప్రజలు డాక్టర్ రామిరెడ్డి గ్రామపంచాయతీ పార్క్ ను సందర్శించి ఆహ్లాదకరమైన వాతావరణం అనుభూతిని పొందుతారని ఆశిస్తున్నాము

## పాడి రైతులు పశు పోషణ పై అవగాహన కలిగి ఉండాలి-పశువైద్యాధికారి-:




**పాములపాడు అక్టోబర్ 10** పాడి రైతులు పసుపు పోషణ పై అవగాహన కలిగి ఉండాలని పశువైద్య అధికారి భాస్కర్ అన్నారు శుక్రవారం రాష్ట్రీయ గోకుల మిషన్ పథకంలో భాగంగా పాములపాడు మండలంలోని, తుమ్మలూరు గ్రామంలో పాములపాడు పశువైద్యశాల డాక్టర్ పి.భాస్కర్ ఆధ్వర్యంలో ఉచిత గరకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడమైనది. 50 మంది రైతులకు చెందిన 9 ఆవులు, 47 గేదెలకు పరీక్షించడం జరిగింది,70 దూడలకు నట్టల నివారణ మందులు త్రాపడం జరిగింది, మరియు37 సాధారణ కేసులకు చికిత్స అందించడమైనది.పెయ్యదూడలు మాత్రం పొందేందుకు సెక్స్ సార్టెడ్ సెమెన్,కోళ్లకు ప్రతి గురువారం కొక్కెర తెగులు, వ్యాధి నిరోధక టీకాలు , జూనోటిక్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించడం జరిగింది. పశువులలో వచ్చే నట్టల నివారణ, వ్యాక్సినేషన్ ప్రాముఖ్యత ,మినీ గోకులాలు, ఉపాధి హామీ పథకం ద్వారా పశు గ్రాస పెంపకం, కేసిసి లోన్స్ పై అవగాహన కల్పించడం జరిగింది.అనంతరం వెటర్నరీ డాక్టర్ రవి శంకర్, డాక్టర్ సాయిలీల, డాక్టర్ అశోక్ లు పశువులను పరీక్షించి, చికిత్స చేసి మందులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ ప్రసాదరావు, వెటర్నరీ అసిస్టెంట్ శ్వేత, ఏహెచ్ఏ లు కవిత ,తిరుమలేష్, ప్రసన్న ,చాందిని,శ్వేత, పూజిత, గోపాల మిత్ర లు మున్వర్ భాష, భాస్కర్, వెంకటే శ్వర్లు, ఎంపీటీసీ మరియు నాయకులు వెంకటేశ్వర రెడ్డి, సత్తిరెడ్డి, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## ఎంఎల్ఏ ఆదేశాల మేరకు స్మార్ట్ కార్డులు పంపిణీ. : కొండమడుగుల

సిరివెళ్ల మండల పరిధిలోని విరారెడ్డి పల్లె గ్రామంలో స్థానిక ఎంఎల్ఏ భూమ అఖిల ప్రియ గారి ఆదేశాల మేరకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసినట్లు శిరివెళ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సొసైటీ చైర్మన్ కొండమడుగుల శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.ఈ సందరరేగా కొండమడుగుల మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన ఈ స్మార్ట్ రేషన్ కార్డులను వీరారెడ్డిపల్లి గ్రామంలో లబ్ధిదారులకు 60 శాతానికి పైగా పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానం విస్తరించరిండంలో నూతన ఒరవడికి నాంది పలికిందని ఈ స్మార్ట్ కార్డుల వల్ల నిత్యవసర సరుకుల పంపిణీ వేగవంతంగా జరుగుతుందన్నారు. ఈ స్మార్ట్ రేషన్ కార్డుల వల్ల పౌరసరఫరాల శాఖ అందిస్తున్న నిత్యవసర సరుకులు సకాలంలో అందించబోతున్నట్లు సొసైటీ చైర్మన్ కొండమడుగుల శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ వెలేరే అసిస్టెంట్ హుసేని, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశానికే ఆదర్శవంతమైన పాలకుడు చంద్రబాబు

## 15 సంవత్సరాల ముఖ్యమంత్రిత్వంతో తెలుగువారి చరిత్రలో అరుదైన ఘనత..... నేటి చంద్రబాబు ఆలోచనలే రేపటి దేశం ఆలోచనలు..... కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు......



రావులపాలెం చీఫ్ బ్యూరో అక్టోబర్ 10 దేశానికే ఆదర్శవంతమైన పాలకుడు చంద్రబాబు నాయుడని కొనియాడారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కీర్తించారు. శుక్రవారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా 15 సంవత్సరాల పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా వాడపాలెం కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. తెలుగువారి చరిత్రలో అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన ఏకైక తెలుగు రాజకీయ నాయకుడు చంద్రబాబని కొనియాడారు. దక్షిణాది రాష్ట్రాల్లో ముగ్గురు నాయకులకు మాత్రమే పదిహేను సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఘనత ఉంటే అందులో ఒకరు చంద్రబాబునాయుడని కీర్తించారు. ముప్పై సంవత్సరాల క్రితం ఆయన చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంస్కరణలు సత్ఫలితాలను ఇచ్చాయన్నారు. ప్రజల వద్దకు పాలన, జన్మభూమి, విద్యుత్ సంస్కరణలు, ఇంజనీరింగ్ కాలేజీలు, దీపం పథకం, ఇంటింటికీ మరుగుదొడ్ల నిర్మాణం, గ్రామగ్రామాన సిమెంటు రోడ్లు, ఎల్ఈడీ లైట్లు ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఇజ్రాయిల్ టెక్నాలజీని తీసుకువచ్చి డ్రిప్ ఇరిగేషన్ కు రాష్ట్రంలో అంకురార్పణ చేయడం ద్వారా మెట్ట ప్రాంతాలను సైతం సస్యశ్యామలం చేశారన్నారు. పట్టిసీమతో కృష్ణా?,గోదావరి నదులను అనుసంధానం చేసిన ఘనత ఆయనదేనన్నారు. సంస్కరణలకు ఆద్యుడు చంద్రబాబు నాయుడన్నారు. దేశానికే మార్గదర్శనం చేసిన విజనరీ లీడర్ అని కొనియాడారు. నాటి ప్రధాని వాజ్పేయి నేటి ప్రధాని మోడీ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని విధాల ఆయన అభివృద్ధి చేశారని, చేస్తున్నారని తెలిపారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేస్తూ అంతర్జాతీయ స్థాయిలో కీర్తి సాధించిన ఘనత ఒక్క చంద్రబాబుకే దక్కుతుందన్నారు. నేడు చంద్రబాబు ఆలోచనలు రేపటి దేశం ఆలోచనలుగా మారి ఎన్నో మార్లు రాజకీయాల్లో రోల్ మోడల్ గా ఆయనను నిలబెట్టాయన్నారు. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధి సాధ్యమైనదంటే అది చంద్రబాబు ఘనతేనని ఎమ్మెల్యే బండారు అన్నారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు, సాగునీటి వినియోగదారుల సంఘాలు, స్కూల్ కమిటీలు, వనసంరక్షణ సమితులు ఏర్పాటుచేసి అభివృద్ధికి మార్గం చూపారన్నారు. 94లో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఆయన 2020 విజన్ గురించి చెప్పేవారని, ఆ విజన్ నిజమై నేడు హైదరాబాద్ను చూస్తే విదేశాల్లో ఉన్నట్లు ఉంటుందన్నారు. విభజన తర్వాత నేడు అమరావతి అభివృద్ధి కోసం పాటుపడుతున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, తెలుగు ప్రజల అభ్యుదయం కోసం నిరంతరం పాటుపడడమే చంద్రబాబునాయుడి యొక్క దీక్షా దక్షతకు నిదర్శనమని కొనియాడారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ తెలుగు ప్రజల సేవలో మరింత ముందుకు వెళ్లాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# భ్రమరాంభ గెస్ట్ హౌస్‌ను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్



శ్రీశైలం/నంద్యాల, పల్లె వెలుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 10:- భారత ప్రధానమంత్రి ఈనెల 16న శ్రీశైలం పుణ్యక్షేత్రానికి పర్యటనకు రానున్న నేపథ్యంలో, జాయింట్ కలెక్టర్ శ్రీ సి. విష? చరణ్ ఆదివారం భ్రమరాంభ గెస్ట్ హౌస్‌ను సందర్శించి అక్కడి ఏర్పాట్లు, వసతులను సమీక్షించారు. పర్యటన సందర్భంగా ఆయన గెస్ట్ హౌస్‌లో ఉన్న వసతి సదుపాయాలు, గదుల శుభ్రత, ఆహార వసతులు, మరియు నిర్వాహణ విధానాలను పరిశీలించి సంబంధిత అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. గెస్ట్ హౌస్ ప్రాంగణంలోని పారిశుద్ధ్యం, భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది డ్యూటీలు వంటి అంశాలను పరిశీలించి తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ విష? చరణ్ మాట్లాడుతూ, "ప్రధానమంత్రి గారి శ్రీశైలం పర్యటన సందర్భంగా గెస్ట్ హౌస్‌లో వసతులను మెరుగుపరచడం అత్యంత ప్రాధాన్యంగా పరిగణిస్తున్నామన్నారు. సౌకర్యవంతమైన వసతి, పరిశుభ్రమైన వాతావరణం, మరియు సమర్థవంతమైన సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గెస్ట్ హౌస్‌లో ఉన్న సదుపాయాలను ఆధునికంగా తీర్చిదిద్దే దిశగా మరమ్మతులు, అభివృద్ధి పనులు వెంటనే పూర్తిచేయాలని సూచించారు. విశిష్ట అతిథులకు సౌకర్యవంతంగా ఉండేలా విద్యుత్, నీటి సరఫరా, భద్రతా పర్యవేక్షణ వ్యవస్థలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఆత్మకూరు ఆర్డీవో నాగజ్యోతి, దేవస్థాన అధికారులు జేసీ వెంట ఉన్నారు.

# ఇంటిగుట్టు ఈశ్వరుడు ఎరికేనా?

## ప్రభుత్వ సొమ్ము తిన్నది ఎవరు?
## - ప్రజలు లేని సభలు.. దేనికి కోసం నామమాత్రంగా ఆడిట్ సభలు ముగింపు - సమయం లేనందున ఆడిట్ కు ఆటంకాలు ఎన్నో- తిన్నది, లేనిది ఎవరో తెలియాలంటే మండల సమావేశం జరగాలి

ఆదోని ప్రతినిధి, అక్టోబర్ 10,: ఇంటిగుట్టు ఈశ్వరుడికే ఎరుక ఉపాధి హామీ పథకంలో ఆడిట్ వ్యవహారం కూడా అదే విధంగా ఉందని ప్రజలు భావిస్తున్నారు. సోషల్ ఆడిట్ అనేది ప్రభుత్వ పథకం అమలు చేసిన పనితీరును అదేవిధంగా వాటి ఖర్చు వివరాలు అన్నీ కూడా పొందుపరిచే విధంగా ఉంటాయి. దీని ద్వారా లబ్ధిదారులకు ప్రయోజనం కలిగిందా లేదా అన్న విషయాలను క్షుణ?ంగా పరిశీలించే అంశం. ఈ పథకం అమల్లో ఏవైనా అవకతవకలు, అవినీతి జరిగాయా? దొంగ మాస్టర్ లో బోగస్ బిల్లులు ఉన్నాయా అనే అంశాలను ఆడిట్ అధికారులు ప్రజల వద్దకు వెళ్లి పరిశీలిస్తారు. అదేవిధంగా కూలీలకు పని కల్పించడంలో సరైన విధానాలను పాటించారా లేదా పాటించింటే ఏ విధంగా పాటించారో వాటి వివరాలు, కూలీలకు చేసిన పనికి వేతనాలు అందాయా లేదా, ఉపాధి పనిలో చేపట్టిన పనులకు నాణ్యత ఉందా లేదా అని అధికారులు ప్రజల నుండి వివరాలు సేకరిస్తారు. ఈ సామాజిక తనిఖీ ప్రధాన లక్ష్యం జాతీయ ఉపాధి హామీ పథకంలో అవినీతి జరిగిందా జరిగితే వాటి పూర్తి వివరాలు కూడా ఆడిట్కు వచ్చిన అధికారులు క్షుణ?ంగా వారి నివేదికలో పొందుపరిచి మండల స్థాయిలో జరిగే సామాజిక తనిఖీలలో వాటి వివరాలు అధికారులకు తెలియజేస్తారు. దాదాపుగా గ్రామంలో 2 నుంచి 3 రోజులు గ్రామ పంచాయతీల్లో ఉంటూ ఇంటింటికి వెళ్లి ప్రజల వివరాలను తెలుసుకొని అన్ని పూర్తయిన తర్వాతే గ్రామ సభలు ఏర్పాటు చేస్తారు. ఇందులో భాగంగానే శుక్రవారం ఆదోని మండల పరిధిలోని ఆరెకల్ గ్రామంలో అదేవిధంగా పాండవగల్ మరియు కొన్ని గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు. గ్రామసభలలో ప్రజలు లేక బోసిపోయాయని చెప్పవచ్చు. పూర్తిస్థాయిలో ప్రజలకు అధికారులు ఆడిట్ పై అవగాహన కల్పించిన తర్వాతే సభలు ఏర్పాటు చేసి అక్రమాలు ఏమైనా జరిగి ఉంటే వాటి వివరాలు గ్రామ ప్రజలకు తెలిపాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది. అదేవిధంగా మండల స్థాయి సామాజిక తనిఖీ సమావేశం తొందరలో ఉన్నందున పూర్తిస్థాయిలో గ్రామాలలో ఆడిట్ కు కొన్ని ఆటంకాలు జరిగాయని ప్రజలు విమర్శలు చేస్తున్నారు. ఈ ఉపాధి హామీ పథకంలో గత ఏడాది నుండి చేసిన పనులకు గాను ఆయా గ్రామాలలో పూర్తి అభివృద్ధి పనులు అదేవిధంగా ఉపాధి పనులు వివరాలు, పించన్ల వివరాలు అధికారులు అందులో పొందుపరిచారని తెలుస్తుంది. కానీ ముఖ్యంగా జాతీయ ఉపాధి పథకంలో అవినీతికి పాల్పడి ఉంటే వారి వివరాలను అధికారులు వారి రికార్డులో పొందుపరిచి సంబంధిత అధికారులకు అందజేస్తున్నట్లు సమాచారం. మండల స్థాయి సమావేశం అనంతరం ప్రభుత్వ




సొమ్ము తిన్నది ఎవరు?తినలేనిది ఎవరో? ఆరోజు రిమార్క్ లో పూర్తి వివరాలు అధికారులు వెల్లడిస్తారు. కానీ మండలంలో చాలా గ్రామాలలో ఉపాధి కూలీల చెమట చుక్కలతో రక్తపు ముద్దలు తిన్నవారి వివరాలు కూడా అధికారులు గోప్యంగా పై అధికారులకు తెలియజేస్తున్నట్లు తెలుస్తుంది. ముగింపు లో చెప్పాలంటే ఉపాధి పథకంలో జరిగిన పనులు ఖర్చులు మరియు వేతనాలు చెల్లింపులకు ప్రజలు భాగ్యస్వామ్యం చేసి ఒక పారదర్శక ప్రక్రియ చేపడతారని చెప్పవచ్చు. మరి ఏ గ్రామంలో ఎవరు ప్రభుత్వ సొమ్మును కాజేశారు? వారి వివరాలు తెలియాలంటే మండల స్థాయి సమావేశం వరకు వేచి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కొన్ని గ్రామాలలో ఆడిట్ అధికారులను నోట్ల కట్టల ఆశ చూపి తమ గ్రామంలో అన్ని 100% ఉన్నాయని రికార్డులను రాయాలని ఆడిట్ అధికారులపై ఒత్తిడి తెచ్చినట్లు విశ్వాసనీయ సమాచారం.

# ఫీల్డ్ అసిస్టెంట్ తొలగింపు

మహానంది అక్టోబర్ 10 మహానంది మండలం గోపవరం గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ సుబ్బారాయుడిని తొలగించినట్లు ఏపీవో మల్లికార్జున పేర్కొన్నారు.ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల్లో అవకతవకలకు పాల్పడినట్లు ఏపీడి విచారణలో బహిర్గతం కావడంతో ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు ఫీల్డ్ అసిస్టెంట్ ను విధుల నుంచి తొలగించినట్లు తెలిపారు

# వేర్వేరు కేసులలో ఇద్దరిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచిన పోలీసులు.



కేసముద్రం, అక్టోబర్ 10 : కేసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన రెండు వేర్వేరు కేసులలో నిందితులను శుక్రవారం అరెస్టు చేసిన పోలీసులు కోర్టులో హాజరుపరిచి అనంతరం జైలులో అప్పగించారు. కేసముద్రం మండల కేంద్రంలోని గిర్నితండాలో అదనపు కట్నం వేధింపులు భరించలేక శీతల పానీయంలో ఎలుకల మందు త్రాగి ఆత్మహత్యకు పాల్పడిన తేజావత్ లైలా చికిత్స పొందుతూ మరణించిన కేసులో లైలా భర్త బానోత్ వినోద్ ను మహబూబాబాద్ డిఎస్పి తిరుపతి రావు అరెస్ట్ చేశారు. కోరుకొండపల్లి గ్రామంలో కాలి బాట గురించి ఇద్దరు వ్యక్తులను కొట్టి గాయపరిచిన దాసరి కొమురమల్లు(40) పైన కేసు నమోదు చేసి శుక్రవారం కేసముద్ర%శీ% ఎస్ఐ క్రాంతి కిరణ్ అరెస్ట్ చేసి జిల్లా మేజిస్ట్రేట్ ఉత్తర్వుల మేరకు ఇద్దరిని జైలుకు పంపించారు.

# బిసిల రిజర్వేషన్ పై రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసన




కేసముద్రం, అక్టోబర్ 10 రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ లు కల్పిస్తామని హామీ ఇచ్చి తీరా కోర్టు స్టే విధించేలా వ్యవహరించిన ప్రభుత్వ తీరుపై శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ఎంసిపిఐయు - ఏఐసిటియుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంసీపీఐయు మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆరాటంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తో న్యాయం జరుగుతుందని, ఆ దిశగా రిజర్వేషన్లు కేటాయింపులు చేసినామని జీవో నెంబర్ తొమ్మిదిని తీసుకొచ్చినామని, సామాజికంగా రాజకీయంగా బీసీలు ముందు బాగానే ఉంటారని అనుకుంటూనే కాలయాపన చేసుకుంటూ హైకోర్టు స్టే రావడానికి కారణభూతమైనదన్నారు. 42 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేరిస్తేనే రక్షణగా ఉంటుందని ఎంసిపిఐయు నుండి పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగిందని, ఇవేమీ పట్టని ప్రభుత్వం ఒంటెద్దు పోకడ, అగ్ర కులాల కుట్ర ఫలితం తోడై బీసీలకు అన్యాయం జరుగుతుందని, ఇది సహించరానిదని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలయ్యేంతవరకు పోరాటాలు చేపడతామని తెలిపారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా నిర?యాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రమణబోయిన సురేష్, మాచర్ల వెంకన్న, నేరడ వీరస్వామి, గుగులోతు రాజు, ఐలయ్య, సమ్మయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లి రైతు వేదికలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహణ.



కేసముద్రం, అక్టోబర్ 10 :గర్భిణీలు, బాలింతలు, పిల్లలు మంచి పౌష్టిక ఆహారం ప్రతిరోజు తీసుకోవాలని కేసముద్రం ఎంపీడీవో క్రాంతి అన్నారు. శుక్రవారం ఉప్పరపల్లి రైతు వేదికలో నిర్వహించిన నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమానికి ముఖ్య అతిథి ఎంపీడీవో క్రాంతి హాజరయ్యారు. ఎంపీడీఓ క్రాంతి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలన్నారు. సూపర్ వైజర్ దుర్గా వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి వివరిస్తూ బిడ్డ పుట్టిన రెండు సంవత్సరాల వరకు 1000 రోజులు. ప్రతిరోజు ఆకుకూరలు, పండ్లు, కూరగాయలు తీసుకోవడం వలన ఆరోగ్యం బాగుంటుందన్నారు. ఏఎన్ఎం వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించగా, పంచాయతీ కార్యదర్శి రంజిత్ మాట్లాడుతూ ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని, మూడు నుంచి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి సెంటర్ కు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రాణి, పంచాయతీ కార్యదర్శి రంజిత్, నాగార్జున అంగన్వాడి టీచర్లు, ఆశాలు, తల్లులు, బాలికలు, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# పేర్ని నానికి అధికారం పోయినా అహంకారం తగ్గలేదు: మంత్రి కొల్లు రవీంద్ర

**సీఐతో పేర్ని నాని దురుసు ప్రవర్తన**

**పోలీస్ స్టేషన్‌లోకి చొరబడి బెదిరించారంటూ కొల్లు రవీంద్ర ఆగ్రహం**

**పేర్ని నాని ప్రజాప్రతినిధా లేక వీధి రౌడీనా అని ప్రశ్న**

**అరాచక శక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**

**పోలీసుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే చర్యలు సహించబోమని స్పష్టం**

"మాజీ ఎమ్మెల్యే పేర్ని నాని ఒక ప్రజాప్రతినిధా లేక వీధి రౌడీనా?" అంటూ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మచిలీపట్నం ఆర్‌పేట పోలీస్ స్టేషన్‌లోకి పేర్ని నాని అక్రమంగా ప్రవేశించి, పోలీసులను బెదిరించి, అవమానించారని మంత్రి మండిపడ్డారు. వ్యవస్థల పట్ల ఏమాత్రం గౌరవం లేకుండా, కనీస విచక్షణ మరిచి ఆయన ప్రవర్తించిన తీరు సిగ్గుచేటని విమర్శించారు. పోలీస్ స్టేషన్‌లోకి చొరబడి, విధి నిర్వహణలో ఉన్న సిబ్బందిని ఏకవచనంతో సంభోదిస్తూ వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయాలని చూడటం దారుణమని కొల్లు రవీంద్ర అన్నారు. పేర్ని నాని చర్యలు ఒక వీధి రౌడీని తలపిస్తున్నాయని, ఇది దుర్మార్గమైన చర్య అని అభిప్రాయపడ్డారు. అధికారం పోయినా పేర్ని నానిలో అహంకారం మాత్రం తగ్గలేదని ఎద్దేవా చేశారు. "గల్లీ రౌడీల్లా ప్రవర్తిస్తూ పోలీసులను బెదిరిస్తే చట్టం చేతులు కట్టుకుని కూర్చోదు" అని మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రంగా హెచ్చరించారు. ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఇలాంటి అరాచక శక్తులకు చోటు లేదని స్పష్టం చేశారు. పేర్ని నాని లాంటి వారిని కేవలం రాజకీయాల నుంచే కాకుండా సమాజం నుంచి కూడా బహిష్కరించాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యవాదులు, ప్రజలు ఇలాంటి చర్యలను చూస్తూ ఊరుకోరని గుర్తుచేశారు. చట్టానికి ఎవరూ అతీతులు కారని, ఈ ఘటనపై పేర్ని నాని కచ్చితంగా చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని మంత్రి తేల్చిచెప్పారు. వైసీపీ నాయకుల తీరు ప్రజాస్వామ్య వ్యవస్థలపై దాడి చేయడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో చట్టాన్ని, పోలీసుల గౌరవాన్ని కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని పునరుద్ఘాటించారు.




# రేపు కోయంబత్తూరుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్.. ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు


బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రేపు కోయంబత్తూరు పర్యటనకు వెళ్లనున్నారు. దేశవ్యాప్తంగా వివిధ ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు పాల్గొనే ప్రతిష్ఠాత్మకమైన 10వ ఎఫ్ఎంఏఈ-నేషనల్ స్టూడెంట్ మోటార్ స్పోర్ట్స్ కాంపిటీషన్-2025 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ కార్యక్రమం కోయంబత్తూరులోని కుమారగురు ఇన్‌స్టిట్యూషన్స్‌లో జరగనుంది. ఈ విషయాన్ని బీఆర్ఎస్ తన అధికారిక సామాజిక మాధ్యమం 'ఎక్స్' ద్వారా వెల్లడించింది. దేశవ్యాప్తంగా ఇంజనీరింగ్ విద్యార్థులు తమ సాంకేతిక ప్రతిభను ప్రదర్శించే ఈ జాతీయ పోటీలకు కేటీఆర్ హాజరవుతుండడం గర్వకారణమని పేర్కొంది. యువతలో ఆవిష్కరణా దృక్పథం, సాంకేతిక ప్రోత్సాహం, మోటార్‌స్పోర్ట్స్ రంగంలో కొత్త ప్రతిభను వెలికితీసే వేదికగా ఈ కార్యక్రమం నిలుస్తుందని తెలిపింది.

# వేములవాడ రాజన్న ఆలయంలో బూజుపట్టిన లడ్డూ.. స్పందించిన మంత్రి కొండా సురేఖ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో నాణ్యత లేని లడ్డూలు విక్రయిస్తున్నారంటూ భక్తులు ఆందోళన వ్యక్తం చేశారు. లడ్డూలకు బూజు పట్టాయని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. లడ్డూలు ఉంచిన ట్రేల నుంచి దుర్వాసన వస్తున్నట్లు భక్తులు తెలిపారు. ఎంతో పవిత్రంగా భావించే లడ్డూ ప్రసాదాన్ని ఇలా విక్రయించడమేంటని భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

# గంటకో రైతు ఎందుకు రాలిపోతున్నాడు?

మన దేశంలో 2023లో 1,71,418 మందికి పైగా ఆత్మహత్యలకు పాల్పడ్డారు. వీరిలో వ్యవసాయ రంగానికి చెందిన రైతులు, రైతు కూలీలు కూడా ఉన్నారు. దేశానికి అన్నం పెట్టే చేతులే ఆకలితో, అప్పుల బారిన పడి ప్రాణాలు కోల్పోవడం మన సమాజానికి ఒక మాయని మచ్చ. దేశవ్యాప్తంగా ఆత్మహత్యలకు పాల్పడిన వారిలో 66.2శాతం మంది వార్షిక ఆదాయం ఒక లక్ష రూపాయల కంటే తక్కువే. 2023లో దేశవ్యాప్తంగా గంటకు ఒక రైతు తన ప్రాణం తీసుకున్నాడని జాతీయ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) తాజా గణాంకాలు చెబుతున్నాయి. వ్యవసాయ రంగంలో పెరుగుతున్న ఆర్థిక ఇబ్బందులు, అప్పులు, పంటలు దెబ్బతినడం వంటి కారణాలు మరోసారి ఈ వాస్తవాన్ని మన కళ్లముందు నిలబెట్టాయి. ఆత్మహత్యలకు పాల్పడిన 1,71,418 మందిలో 10,786 మంది వ్యవసాయ రంగానికి చెందినవారు. మొత్తం ఆత్మహత్యల్లో ఇవి 6.3 శాతం. ఈ గణాంకాలను లోతుగా పరిశీలిస్తే ఆత్మహత్యలు చేసుకున్న వారిలో 43శాతం మంది రైతులు (4,690) కాగా, 56శాతం మంది వ్యవసాయ కూలీలు (6,096) ఉన్నారు. ఆత్మహత్యలకు పాల్పడిన రైతుల్లో 4,553 మంది పురుషులు కాగా, 137 మంది మహిళలు ఉన్నారు. కూలీలలో మాత్రం 5,485 మంది పురుషులు ఉంటే, 611 మంది మహిళలు ఆత్మహత్య చేసుకున్నారు. దేశంలోనే అత్యధికంగా మహారాష్ట్రలో 38.5శాతం మంది ఉండగా, కరా?టకలో 22.5శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 8.6శాతం, మధ్యప్రదేశ్‌లో 7.2శాతం, తమిళనాడులో 5.9శాతం ఉన్నారు. "రైతు ఆత్మహత్యలు దేశమంతా వ్యాపించిన గ్రామీణ సంక్షోభాన్ని పరిష్కరించడంలో భారత ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రతిబింబిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం రైతులు, పేదల కంటే ఎక్కువగా పెట్టుబడిదారుల పక్షానే నిలుస్తోంది. ఫలితంగా గ్రామీణ భారతదేశంలో తీవ్రమైన పేదరికం, కష్టాలు పెరిగాయి. గతంలో భారత ప్రభుత్వ విధానాలు%--% సానుభూతి, వివిధ వర్గాల మధ్య సమతౌల్యం ఆధారంగా ఉండేవి. గత దశాబ్ద కాలంగా కీలకమైన వ్యవసాయాన్ని కాపాడుకునే విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉంది. ప్రతి రైతు ఆత్మహత్య పాలనాపరమైన వైఫల్యం, విధానాల లోటుకు సాక్ష్యంగా నిలుస్తోంది" అంటారు జర్నలిస్టు డా. కోట నీలిమ. ఈమె గతంలో రైతుల ఆత్మహత్యలపై అధ్యయనం చేసి, 'విడోస్ ఆఫ్ విదర్' పుస్తకాన్ని రాశారు. ఉత్పత్తి ఖర్చుపై లాభం వచ్చేలా కనీస మద్దతు ధరను అన్ని పంటలకు వర్తింపజేయాలి. మధ్యవర్తుల దోపిడీని తగ్గించేందుకు డైరెక్ట్ మార్కెటింగ్, ఈ%--%నామ్ వేదికలను బలోపేతం చేయాలి. గిడ్డంగులు ఏర్పాటు చేయడం ద్వారా పంటలు నిల్వ చేసుకునే అవకాశం కల్పించాలి. అనకాపల్లి సమీపంలో 'వికాసవనం' మన్యంలో పండిన అరటి, క్యారెట్, పనసను సోలార్ డ్రయర్ల ద్వారా విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేసి విక్రయిస్తున్నారు. తద్వారా ఆ ప్రాంతంలో దిగుబడి పెరిగినా పంట వ ృథా కాకుండా మార్కెట్ చేస్తూ రైతులకు భరోసాగా మారారు. వర్షాధార ప్రాంతాల్లో చెరువుల పునరుద్ధరణ, చెక్‌డ్యామ్‌లు, రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ కార్యక్రమాలు వేగవంతం చేయాలి.



'భూసారం, నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచే ప్రక ృతి వ్యవసాయం మల్టీ%--%క్రాపింగ్ వంటి పద్ధతులను ప్రోత్సహించాలి. దీనివల్ల రసాయన ఎరువులపై పెట్టుబడులు తగ్గించుకోవచ్చు' అంటారు పార్వతీపురం మన్యం జిల్లాలోని కొండబారిడి గ్రామస్థులు. ఈ ఊరిలో ఒక్క కెమికల్ ఎరువుల షాపు కూడా కనిపించదు! పూర్తిగా ప్రక ృతి సేద్యంతో ఇక్కడ పంటలు పండిస్తారు. చిన్న రైతులకు తక్కువ వడ్డీతో రుణాలు, పంట ఇన్సూరెన్స్‌లో పారదర్శకత ఉండాలి. ప్రైవేట్ మనీ లెండర్లపై ఆధారపడకుండా కోఆపరేటివ్ సొసైటీలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థల ద్వారా రుణాలు ఇవ్వాలి. అలాగే రైతులు పంట నష్టపోతే తక్షణ పరిహారం, ఆరోగ్య బీమా, వ ృద్ధాప్య పింఛన్, పిల్లల విద్యకు మద్దతు ఇవ్వాలి. గ్రామస్థాయిలో కౌన్సెలింగ్ కేంద్రాలు, రైతు భరోసా వేదికలు వంటివి ఏర్పాటు చేయాలి. దేశానికి అన్నం పెడుతున్న రైతు, అదే పొలంలో తన ప్రాణం వదిలిపెట్టడం సమాజాన్ని కలవరపెట్టే విషయం.

# ప్రతికూల పవనాల్లో భారత్ అమెరికా మైత్రి



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పొగడ్తల విషయంలో చాలా పొదుపరి. ఒక వ్యక్తిని ఒకసారి మాత్రమే కాకుండా రెండుసార్లు, అందునా నాలుగు రోజుల వ్యవధిలో ఘనంగా ప్రశంసించడం అసాధారణమైన విషయమే. ఈ అరుదైన వైఖరిని ఆయన ఇటీవల చూపారు. మోదీ మెచ్చుకోలుకు అర్హుడైన పెద్ద మనిషి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ జె. ట్రంప్. 'ఇజ్రాయెల్, హమాస్ మధ్య యుద్ధాన్ని ముగింపునకు తీసుకురావడానికి' ట్రంప్ ఇరవైసూత్రాల 'శాంతి ప్రణాళిక'ను ప్రతిపాదించిన సందరరేగా ఆయనను మోదీ ఒకటికి రెండుమార్లు మెచ్చుకున్నారు, అభినందించారు. ట్రంప్ ప్రతిపాదించిన 'శాంతి ప్రణాళిక' గురించి సెప్టెంబర్ 30, 2025న మోదీ ఒక ప్రకటనలో ఇలా పేర్కొన్నారు: 'గాజా ఘర్షణను సమాప్తి చేసేందుకు దోహదం చేసే సమగ్ర ప్రణాళిక అది. పాలస్తీనియన్, ఇజ్రాయెలీ ప్రజలకే కాకుండా సమస్త పశ్చిమాసియా ప్రాంతానికి సుదీర్ఘ, సుస్థిర శాంతి, భద్రత, అభివ ృద్ధిని సమకూర్చే ఆచరణీయ మార్గమది'. మోదీ మరో అసాధారణ చర్య కూడా తీసుకున్నారు. తన ప్రకటనను ఎనిమిది భాషల%--% అరబిక్, చైనీస్, ఇంగ్లీష్, ఫ్రెంచ్, రష్యన్, స్పానిష్‌తో పాటు హిబ్రూ, హిందీ%--% లో జారీ చేశారు. అక్టోబర్ 4న మోదీ ఇలా ప్రకటించారు: 'గాజాలో శాంతి స్థాపనకు ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలు నిర?యాత్మక పురోగతి సాధించాయి. హర్షామోదాలతో ఆయన నాయకత్వాన్ని స్వాగతిస్తున్నాం'. నేనీ వ్యాసాన్ని రాస్తున్న సమయంలో ట్రంప్ శాంతి ప్రణాళిక మొదటి దశను అమలుపరిచేందుకు హమాస్, ఇజ్రాయెల్ అంగీకరించాయి. హమాస్ తన చెరలో ఉన్న ఇజ్రాయెలీ బందీలను విడుదల చేస్తుంది, ఇజ్రాయెల్ కాల్పుల విరమణ పాటిస్తుంది. అయితే ఇవి ఎప్పటి నుంచి అమలవుతాయన్న విషయం తెలియదు, బహుశా, త్వరలోనే కావచ్చు. ఎట్టకేలకు శాంతి వీచికలు వీస్తున్నందుకు గాజాలోనూ, ఇజ్రాయెల్లోను ప్రజలు వీధుల్లోకి వచ్చి పండుగ చేసుకొంటున్నారు. హమాస్ ఇప్పటికీ ఆ శాంతి ప్రణాళికలోని అనేక అంశాలను అంగీకరించలేదు. ముఖ్యంగా గాజాపై తన నియంత్రణ అధికారాలను ఒక బాహ్య అధికార సంస్థకు అప్పగించేందుకు హమాస్ సుముఖత చూపడం లేదు. జనవరి 20, 2025న అమెరికా అధ్యక్ష పదవీ బాధ్యతలు చేపట్టినినాటి నుంచీ ట్రంప్ మహాశయుడు భారత్‌ను అగౌరవపరుస్తున్నారు, అవమానిస్తున్నారు. భారత్ ప్రయోజనాలను దెబ్బతీసే, భారతీయుల శ్రేయస్సుకు హానికలిగించే నిర?యాలే తీసుకుంటున్నారు. అయినప్పటికీ ట్రంప్‌ను ఘనంగా పొగిడేందుకు, ఆయనను ప్రసన్నుడిని చేసుకునేందుకు ప్రధాని మోదీ ఎందుకు అంతగా ఆరాటపడుతున్నారు? ట్రంప్ మొదటి పర్యాయం అధ్యక్షుడుగా ఉన్న కాలం (2017%--%21)లో భారత్ (ఇంకా కొన్ని ఇతర దేశాల)పై భారీ సుంకాలు విధించారు. ఉక్కుపై 25 శాతం, అల్యూమినియంపై 10 శాతం సుంకాలు విధించారు. భారత్‌కు జీఎస్‌పీ ప్రయోజనాలను రద్దు చేశారు. భారతీయులు వినియోగించుకుంటున్న వివిధ రకాల వీసాలు, ముఖ్యంగా హెచ్%--%1బిని నిలిపివేశారు. అయినప్పటికీ సెప్టెంబర్ 22, 2019న టెక్సాస్‌లోని హ్యూస్టన్‌లో ట్రంప్‌కు మద్దతుగా 'అబ్కీ బార్, ట్రంప్ సర్కార్' అనే ఒక అప్రతిష్టాకర ప్రకటనను మోదీ చేశారు. ఈ ఏడాది జనవరిలో రెండో పర్యాయం అధ్యక్ష పదవీ బాధ్యతలు చేపట్టిన ట్రంప్ దరిమిలా గత తొమ్మిది నెలల్లో భారత్ (బ్రెజిల్ పైన కూడా)పై పెద్ద ఎత్తున సుంకాలు విధించారు. తద్వారా అమెరికాకు భారత్ నుంచి ఉక్కు, అల్యూమినియం, జౌళి ఉత్పత్తులు, ముత్యాలు, బంగారు ఆభరణాలు, సముద్ర ఆహారోత్పత్తులు, ఔషధాలు, పాదరక్షలు, ఫర్నీచర్, కార్లు, ఆట వస్తువులు మొదలైన వాటి ఎగుమతులను దాదాపుగా నిలిపివేశారు. రష్యా నుంచి పెట్రోలియం ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా ఉక్రెయిన్‌కు వ్యతిరేకంగా యుద్ధాన్ని కొనసాగించేందుకు రష్యాకు భారత్ నిధులు సమకూరుస్తోందని ట్రంప్ ఆరోపించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నదనే ఆక్షేపణతో భారత్‌పై మరో 25 శాతం అదనపు సుంకాలు విధించారు. ఆయన సన్నిహితుడు సెనేటర్ లిండ్సే గ్రాహమ్ అయితే భారత్‌ను తీవ్ర కష్టనష్టాలకు గురి చేస్తామని హెచ్చరించారు. 'రష్యా నుంచి చమురు కొనుగోలును కొనసాగిస్తే మీ ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేస్తా'మని కూడా ఆయన తీవ్రంగా అన్నారు. భారత్‌ను 'టారిఫ్ కింగ్' అని ట్రంప్ దుయ్యబట్టారు. ఆయన వాణిజ్య సలహాదారు పీటర్ నవార్రో అయితే మరింత ఘోరంగా మాట్లాడారు. భారత్%--%రష్యా సంబంధాలను తీవ్రంగా విమర్శిస్తూ ఆ రెండు దేశాలూ 'మ ృత ఆర్థిక వ్యవస్థలు' అని ట్రంప్ వెటకారం చేశారు. హెచ్ 1%--%బి వీసాలకు దరఖాస్తు చేసేవారు లక్ష డాలర్ల ఫీజు చెల్లించాలని ఉత్తర్వు జారీ చేసారు. విద్యార్థి, కుటుంబ సభ్యుల వీసాల నియమ నిబంధనలను మరింత కఠినతరం చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరి%--%మే నెలల మధ్య 1000 మందికి పైగా భారతీయులను 'చట్టవిరుద్ధ వలసకారులు' అనే ఆరోపణతో అరెస్ట్ చేసి వారి చేతులకు సంకెళ్లు, కాళ్లకు గొలుసులు కట్టి సైనిక విమానంలో భారత్‌కు తరలించారు. పహల్గాం ఉగ్రదాడి వెనుక పాకిస్థాన్ ప్రమేయమున్నదని తెలిసి కూడా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆ దేశానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. అమెరికా మద్దతుతో పాకిస్థాన్ ఐఎమ్ఎఫ్ నుంచి 100 కోట్ల డాలర్లు, ఏడీబీ నుంచి 80 కోట్ల డాలర్లు, ప్రపంచ బ్యాంక్ నుంచి 400 కోట్ల డాలర్ల ఆర్థిక సహాయాన్ని పొందింది. పాక్‌కు ఈ ఆర్థిక వితరణను భారత్ వ్యతిరేకించినప్పటికీ అమెరికా పట్టించుకోలేదు. పహల్గాం తరువాత భారత్%--%పాకిస్థాన్‌ల మధ్య యుద్ధం ముగిసేందుకు తాను మధ్యవర్తిత్వం చేశానని ట్రంప్ ప్రకటించారు. ఇందులో ఆవగింజంత సత్యం కూడా లేదని భారత్ ఎంతగా ఖండించినప్పటికీ ట్రంప్ ఆ వాదనను పదే పదే పునరుద్ఘాటిస్తున్నారు. మున్నెన్నడూ లేని రీతిలో అమెరికా అధ్యక్షుడు తన అధికార నివాసం శ్వేతసౌధంలో పాకిస్థాన్ సైనిక దళాల ప్రధానాధికారికి గత జూన్ 18న విందు ఇచ్చారు. ఇది భారత్‌ను అవమానించడం కాదా? ఒక ప్రజాస్వామ్య ప్రభుత్వాధినేత ఒక సైనికాధికారికి ఆతిథ్యమివ్వడమేమిటి? సెప్టెంబర్ 25న పాకిస్థాన్ ప్రధానమంత్రి, సైనిక దళాల ప్రధానాధికారితో కలిసి విలేఖర్ల సమావేశంలో పాల్గొన్నారు. ఆ సందరరేగా పాక్ 'మహానాయకులు' ఇరువురూ అమెరికాకు అత్యాధునిక పరిశ్రమలకు అవసరమైన రేర్ ఎర్త్ మినరల్స్‌ను సరఫరా చేసేందుకు పాకిస్థాన్ సుముఖంగా ఉందని ప్రకటించారు. అంతేకాకుండా అరేబియా సముద్ర తీరస్థ ప్రాంతంలో ఒక ఓడ రేవును నిర్మించేందుకు అమెరికాను ఆహ్వానించారు. సెప్టెంబర్ 11 ఉగ్రవాద దాడులు, ఒసామా బిన్ లాడెన్, అబ్బోటాబాద్, పాకిస్థాన్ ఉగ్రవాదులకు ఒక సురక్షిత స్థావరమై పోయిందని బుష్, ఒబామా ప్రభుత్వాలు పదే పదే చేసిన ప్రకటనలను ట్రంప్ అమెరికా పూర్తిగా విస్మరించింది. ఒకేసారి రెండు గుర్రాల (అమెరికా, చైనా)పై స్వారీ చేసే విద్యలో పాకిస్థాన్ ఆరితేరిపోయింది. జనవరి 2025 నుంచి భారత్‌కు అమెరికా మిత్ర దేశమని చెప్పేందుకు వీలు కల్పించే ఒక్క నిర?యాన్ని కూడా ట్రంప్ ప్రభుత్వం తీసుకోలేదు. భారత్%--%అమెరికా సంబంధాలు సజావుగా లేవు. అవి దిగజారుతున్నాయి. అంతర్జాతీయ పరిస్థితులు భారత్‌కు వ్యతిరేకంగా ఉన్నాయి. ఈ క్లిష్ట పరిస్థితిని అధిగమించేందుకు మరింత పట్టుదలతో బ ృహత్తర క ృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. పరిస్థితి ఇదయితే ట్రంప్‌ను ప్రశంసించేందుకు ఇజ్రాయెల్ మద్దతుతో ప్రతిపాదించిన గాజా శాంతి ప్రణాళికను భారత ప్రధానమంత్రి ఎందుకు ఒక అవకాశంగా తీసుకున్నారు అనేది ఒక ఆసక్తికరమైన ప్రశ్న. ఆ శాంతి ప్రణాళిక పాలస్తీనియన్లకు న్యాయం చేసేదేమీ కాదు. అందులోని 19వ అంశాన్ని చూడండి: గాజా పునర్ నిర్మాణ కార్యక్రమం కొనసాగుతూ, నిర్దేశించిన విధంగా పాలస్తీనా అథారిటీ తనను తాను సంస్కరించుకోవడం జరిగినప్పుడు పాలస్తీనా స్వయం నిర?యాధికార హక్కుకు, స్వతంత్ర దేశ ప్రతిపత్తికి అంతిమంగా అనుకూల పరిస్థితులు నెలకొంటాయి'. ఇదేమన్నా పాలస్తీనియన్లకు ఆనందోత్సాహాలు కలిగిస్తుందా? నేను అభిప్రాయపడుతున్నది ఏమిటంటే యుద్ధం అంతిమంగా నిలిచిపోవచ్చు, త్వరలోనే బందీలు విడుదల కావచ్చు, నిస్సహాయులుగా మిగిలిపోయిన గాజా వాసులకు మానవతాపూరిత సహాయం అందవచ్చు... ఇంతమాత్రాన సమస్య తీరిపోతుందా? డోనాల్డ్ ట్రంప్, టోనీ బ్లెయిర్ (బ్రిటన్ మాజీ ప్రధాని) తదితర ప్రముఖులతో ఏర్పాటయ్యే 'బోర్డ్ ఆఫ్ పీస్' అనే సంస్థ పర్యవేక్షణలో గాజా దాదాపుగా ఒక వలసపాలనా ప్రాంతంగా పరిణమిస్తుంది. తమ మాత ృభూమి స్వతంత్ర దేశంగా ఆవిర్భవించాలన్న పాలస్తీనియన్ల స్వప్నం సంపూర?ంగా భగ్నమవుతుంది. మళ్లీ అటువంటి స్వప్నానికి ఆస్కారం లేని పరిస్థితులు నెలకొంటాయి. భారత ఆర్థిక వ్యవస్థ పురోగతి గురించి, ప్రపంచ వ్యవహారాలలో భారత్ పోషిస్తున్న పాత్ర గురించి మోదీ చాలా చాలా గొప్పగా మాట్లాడడం కద్దు. ఆ ఘనమైన మాటలు ఎలా ఉన్నా ప్రపంచంలో భారత్‌కు కొద్ది మంది మిత్రులు మాత్రమే ఉన్నారని, భారత ఆర్థిక వ్యవస్థ గడ్డు పరిస్థితులను అధిగమించలేని పరిస్థితిలో ఉందన్న కఠోర వాస్తవాలను ప్రధాని మోదీ గుర్తించారు. చుట్టుముడుతున్న ప్రతికూల పరిస్థితులను అర్థం చేసుకుంటున్నారు. హేతుబద్ధమైన విదేశాంగ విధానం, మంచి వాణిజ్య, పెట్టుబడుల విధానాలకు చిత్తశుద్ధిలేని పొగడ్తలు ఎంత మాత్రం ప్రత్యామ్నాయాలు కావు, కాబోవు.

## 14 ఏళ్ల బాలుడికి.. 28 ఏళ్ల వ్యక్తి గుండె

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బ్రెయిన్ డెడ్‌కు గురైన 28 ఏళ్ల యువకుడి గుండె.. తిరుపతికి చెందిన 14 ఏళ్ల బాలుడికి పునర్జన్మనిచ్చింది. గుంటూరుకు చెందిన పి.విజయక ృష? (28) రోడ్డు ప్రమాదానికి గురికావడంతో కుటుంబసభ్యులు ఆయనను గుంటూరులోని కిమ్స్ ఆస్పత్రికి తరలించారు. బ్రెయిన్ డెడ్‌కు గురైనట్లు నిర్ధారించిన వైద్యులు ఆ విషయాన్ని కుటుంబసభ్యులకు వివరించి అవయవదానంపై అవగాహన కల్పించారు. కుటుంబ సభ్యులు అంగీకరించారు. తిరుపతి జిల్లా సత్యవేడు ప్రాంతానికి చెందిన బాలుడు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ శ్రీపద్మావతి హ ృదయాలయ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. గుండె మార్పిడి శస్త్రచికిత్స నిమిత్తం జీవన్‌దాన్ పోర్టల్‌లో ఈ బాలుడి పేరు నమోదు చేశారు. ఈ క్రమంలో గుంటూరులో ఓ వ్యక్తి బ్రెయిన్ డెడ్‌కు గురై అవయవదానానికి సిద్ధంగా ఉన్నారనే విషయం తెలుసుకున్న శ్రీపద్మావతి చిన్నపిల్లల హ ృదయాలయ డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథరెడ్డి వారితో సంప్రదించి.. తన బ ృందంతో గుంటూరు చేరుకున్నారు. కిమ్స్ ఆస్పత్రి నిర్వాహకుల సూచనమేరకు ప్రభుత్వం ప్రత్యేక అంబులెన్సులు, ప్రత్యేక విమానం ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో విజయక ృష? నుంచి గుండె సేకరించి గ్రీన్‌చానల్ ద్వారా ప్రత్యేక విమానంలో శుక్రవారం మధ్యాహ్నం విజయవాడ నుంచి తిరుపతికి తరలించారు. దాదాపు 6 గంటలు శ్రమించిన వైద్యులు గుండెమార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు.

# నెట్‌వర్క్ ఆస్పత్రుల సమ్మె పాక్షికం




ఏపీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ శుక్రవారం చేపట్టిన నెట్‌వర్క్ ఆస్పత్రుల వైద్య సేవల బంద్ పాక్షికంగా జరిగింది. ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ తమకు రూ.2700 కోట్ల బకాయిలు పెట్టిందని, బిల్లులు చెల్లించే వరకూ సేవలు కొనసాగించలేమంటూ శుక్రవారం నుంచి సమ్మెకు పిలుపునిచ్చింది. అయితే సమ్మె ప్రభావం పెద్దగా కనిపించలేదు. నెట్‌వర్క్ ఆస్పత్రుల నుంచి శస్త్ర చికిత్సల కోసం ప్రతిరోజూ అనుమతులు కోరుతూ ట్రస్ట్‌కు దాదాపు 6 వేల నుంచి 6500 వరకు ప్రి-ఆథరైజేషన్లు వస్తాయి. వీటికి ట్రస్ట్ అనుమతులిస్తుంది. శుక్రవారం కూడా 6 వేల ప్రి-ఆథరైజేషన్లు ఆసుపత్రుల నుంచి వచ్చాయి.

# ప్లీజ్ సేవ్ గర్ల్ చైల్డ్




అంతర్జాతీయ బాలికా సంరక్షణ దినోత్సవం (ఈ నెల 11న) సందరరేగా తూర్పుగోదావరి జిల్లా రంగంపేటకు చెందిన దేవిన సోహిత, ధన్యత (దేవిన సిస్టర్స్) శుక్రవారం 'ప్లీజ్ సేవ్ గర్ల్ చైల్డ్'.. మాపై అక ృత్యాలకు అంతం లేదా? అన్న నినాదాలతో సైకత శిల్పం రూపొందించారు. భయంతో ముడుచుకుపోయిన బాలికను అబార్షన్లు, అత్యాచారాలు, లింగవివక్ష, బాల్య వివాహాలు చుట్టుముట్టినట్టు రూపొందించిన ఈ సైకత శిల్పం చూపరులను ఆలోచింపజేస్తోంది.

# పంచాయతీ ప్రక్షాళన

### 4 గ్రేడ్లుగా 13,351 గ్రామ పంచాయతీల విభజన.. అధిక జనాభా ఉన్న 359 రూర్బన్ పంచాయతీలు

### మిగిలినవి గ్రేడ్-1, 2, 3గా గుర్తింపు

### మరో సంస్కరణకు మంత్రివర్గం ఆమోదం

కూటమి సర్కారు వచ్చిన తర్వాత పంచాయతీరాజ్ శాఖ ప్రక్షాళనలో వేగం పుంజుకుంది. ఉద్యోగుల పదోన్నతుల సమస్య పరిష్కారానికి ఆ శాఖ చేసిన మొదటి ప్రతిపాదనకు ఈ ఏడాది ఏప్రిల్‌లో రాజముద్ర పడగా, తాజాగా రెండో విడత సంస్కరణలకు శుక్రవారం క్యాబినెట్ ఆమోదం తెలిపింది. క్లస్టర్ వ్యవస్థను రద్దు చేసి 13,351 గ్రామ పంచాయతీలను స్వతంత్ర గ్రామ పంచాయతీలుగా మార్చే ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. గతంలో పంచాయతీలను 7,244 క్లస్టర్లుగా గుర్తించారు. ఇకనుంచి ప్రతి పంచాయతీ స్వతంత్ర పంచాయతీగా కొనసాగనుంది. ఇప్పటికే పంచాయతీల పునర్విభజన కోసం నియమించిన కమిటీ 13,351 పంచాయతీలను నాలుగు గ్రేడ్‌లుగా విభజించింది. రూర్బన్, గ్రేడ్-1, గ్రేడ్-2, గ్రేడ్-3 పంచాయతీలుగా గుర్తిస్తారు. అధిక జనాభా, ఆదాయం కలిగిన 359 గ్రామ పంచాయతీలను రూర్బన్ పంచాయతీలుగా గుర్తించి, వాటికి అధికారులుగా గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు కల్పించి నియమిస్తారు. ఇకనుంచి పంచాయతీ కార్యదర్శులను పంచాయతీ అభివ ృద్ధి అధికారులు(పీడీఓ)గా పిలవనున్నారు. రూర్బన్ పంచాయతీలకు డిప్యూటీ ఎంపీడీఓ క్యాడర్ అధికారులను నియమిస్తారు. ఆ 359 పంచాయతీల్లో ఉన్న 1097 మంది జూనియర్ అసిస్టెంట్/జూనియర్ అసిస్టెంట్ కమ్ బిల్లు కలెక్టర్లలో సీనియారిటీ బట్టి 359 మందికి పదోన్నతులు కల్పిస్తారు. వారిని రూర్బన్ పంచాయతీల్లోనే సీనియర్ అసిస్టెంట్‌లుగా నియమించి పాలనను మరింత మెరుగుపరచనున్నారు. పంచాయతీల విభజనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

**మున్సిపాలిటీల తరహాల్లో విభాగాలు** పంచాయతీరాజ్ ప్రక్షాళనలో భాగంగా మంత్రిమండలి ఆమోదించిన మేరకు మున్సిపాలిటీ తరహాలో గ్రామ పంచాయతీల్లోనూ పలు విభాగాలు ఏర్పాటు చేస్తారు. మున్సిపాలిటీల్లో ఆయా విభాగాల ద్వారా సేవలందించినట్లే.. గ్రామ పంచాయతీల్లోనూ పలు విభాగాల ద్వారా విస్త ృతమైన సేవలు అందుబాటులోకి తెస్తారు. పారిశుధ్యం, తాగునీటి సరఫరా, గ్రామీణ ప్రణాళిక విభాగం, వీధిలైట్లు విభాగం, ఇంజనీరింగ్, రెవెన్యూ విభాగాలుగా విభజించనున్నారు. ఈ విభాగాల ద్వారా సేవలందించేందుకు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని నియమించుకోవచ్చు. వారికి గ్రామ పంచాయతీల సాధారణ నిధుల నుంచి జీతాలు చెల్లిస్తారు. అదనంగా ఉన్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లను ఇక గ్రామ పంచాయతీల్లో గ్రామీణ ప్లానింగ్ అసిస్టెంట్లుగా గుర్తించి వారి సేవలను వినియోగించుకుంటారు. వారి ఆధ్వర్యంలో గ్రామాల్లో భవనాలు, లేఅవుట్ రూల్స్ అమలు చేస్తారు. మినిస్టీరియల్, ఎగ్జిక్యూటివ్ సిబ్బందికి సమానంగా పదోన్నతుల చానల్‌ను కూడా రూపొందిస్తారు. పంచాయతీరాజ్‌లో ప్రత్యేకమైన ఐటీ విభాగాన్ని ఏర్పాటు చేసి అదనంగా ఉన్న డిజిటల్ అసిస్టెంట్లు, ఇతర అర్హత కలిగిన సిబ్బందిని ఉపయోగించి గ్రామ పంచాయతీల్లో డిజిటల్ విభాగాన్ని అభివ ృద్ధి చేస్తారు. గ్రామ పంచాయతీల్లో రికార్డులు డిజిటలైజ్ చేసి రియల్‌టైమ్‌లో గ్రామ పంచాయతీల ద్వారా సర్వీసులు అందించేందుకు యంత్రాంగాన్ని బలోపేతం చేయాలని నిర?యిస్తూ కేబినెట్‌లో ఆమోదం తెలిపారు. పంచాయతీరాజ్ ప్రక్షాళనలో భాగంగా ఇప్పటికే 2 రకాల సంస్కరణలకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వం మరో 10 రకాల సంస్కరణలకు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. పంచాయతీరాజ్ వ్యవస్థలో మార్పులు చేపట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు పలు సూచనలు చేశారు. అధికారులు రూపొందించిన సంస్కరణ ప్రక్రియను సానుకూలంగా స్వాగతించిన ముఖ్యమంత్రి.. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, అధికారులకు సూచించినట్లు సమచారం. కాగా, పంచాయతీరాజ్ ప్రక్షాళనలో మొదట ఉద్యోగుల పదోన్నతుల సమస్యలను ఒక కొలిక్కి తెచ్చిన తర్వాత మిగిలిన సంస్కరణలు తీసుకురావాలని ప్రభుత్వం భావించింది. అందుకే మొదట ఉద్యోగుల క్యాడర్ విషయంలో ఎలాంటి తారతమ్యాలు లేకుండా చేయాలని నిర?యించారు. పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రక్షాళనలో అతి ముఖ్యమైన సర్వీసు విషయాలపై ముందు ద ృష్టి సారించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com